ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, ఆగస్టు 25, 2009
తొమ్మిదవ సమావేశము, సంపుటము VI, నంబరు 4
విరోధినామ సంవత్సర బాద్రపద శు.5

**TUESDAY, THE 25TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VI, NO.4**

**3 BHADRA, 1931 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### మంగళవారం, ఆగస్టు 25, 2009

విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః

విషయము : i) వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

ii) ప్రధాన / అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు టేబుల్ మీద పెట్టడం గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. ప్రకటన ః

విషయం: ఆరోగ్యశ్రీ పై లఘుచర్చ గురించి.

5. ప్రత్యేక ప్రస్తావనలు ః

6. అర్జీల సమర్పణ ః

7. లఘుచర్చ ః

విషయం : నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలపై చర్చ (అనుబంధం) .

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు5వ తేది, మంగళవారము**

తొమ్మిదవ సమావేశపు పదహారవరోజు

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

## సభాకార్యక్రమము

### i) వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. CHAIRMAN: The Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding abnormal increase of prices of essential commodities in the State has been disallowed.

The second Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding need to discuss the large scale circulation of fake currency notes especially Rs.500/- and Rs.1,000/- notes in the State has been disallowed.

The third and last Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding spreading of viral fevers etc., in villages and agency areas due to recent rains has also been disallowed.

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) ః అధ్యక్షా, ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాం. కరువు సందర్భంగా ప్రత్యామ్నాయ పంటలు ఏమిటనే దాని మీద ప్రజలు వేచి చూస్తున్నారు. అలాంటి సందర్భంలో ముఖ్యమంత్రి గారు నిన్న రెవ్యూ చేస్తూ దొడ్డు బియ్యం తినాలని, రాగి సంకటి తినాలని అదే విధంగా వంకాయ తినాలనీ, ఇవ్వన్నీ తింటే ప్రజల ఆరోగ్యం బాగుంటుందంటూ,'ఆ విధంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. నేను అలాగా భోజనం చేస్తున్నాను. మీరు కూడా అలాగే చేయమని ప్రజలను కోరుతున్నాను. ఆహారంలో మార్పులు చేసుకోవాలి తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయ పంటల గురించి ఆలోచన చేయవద్దు' అని అన్నట్లు తెలిసింది.

మిస్టర్ చైర్మన్ ః వీరభద్రరావు గారూ, ఈ రోజు ధరల మీద చర్చ ఉంది కదా.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రి గారి తాలూకు స్టేట్మెంట్ కాబట్టి క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేసి ఇప్పుడు చర్చ పెడితే వారి అభిప్రాయం ఏమిటో తెలుసుకొని మేము కూడా పాటించడానికి అవకాశం ఉంటుంది. ఇది చాలా గొప్ప అభిప్రాయం.

MR.CHAIRMAN: No discussion Sir. I have already disallowed your adjournment motion. I am taking up the questions. ప్రశ్న నం. 3 లో ఈ అంశం గురించి ఉంది regarding Civil Supplies and price rise.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ఆ సబ్జెక్ట్ వేరు.

మిస్టర్ చైర్మన్ ః వీరభద్రరావు గారూ, మీరు అనుకొంటే ఎలా?

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రజలకు చాలా అద్భుతమైన సూచనను చేశారు. ముందు మేము దానిని అర్థం చేసుకుంటే కదా ప్రజలకు వివరించేది. కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు కూడా ముఖ్యమంత్రి గారితో మేము కూడా అలానే తింటున్నామని అన్నట్లు తెలిసింది. చాలా బాగుంటుందని ముఖ్యమంత్రి గారి అభిప్రాయంతో ఏకీభవించినట్లు తెలిసింది. ఆ ఆఫీసర్లు ఎవరో చెపితే మేము వాళ్ల దగ్గరకు వెళ్లి నేర్చుకుంటాం.

మిస్టర్ చైర్మన్ : ఈ రోజు ధరల మీద చర్చ ఉంది కాబట్టి ఆ సమయంలో మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, వెయ్యి రూపాయలు, ఐదు వందల రూపాయలు నకిలీ నోట్లు చలామణిలో ఉన్నాయని దీని మీద చర్చ కోసమని ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను.

మిస్టర్ చైర్మన్ : చాలా రోజుల నుండి ఈ సమస్య ఉంది కాబట్టి దాని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎందుకు?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఇప్పుడు కొత్తగా ఐదు వందలు, వెయ్యి రూపాయల దొంగ నోట్లు దాదాపు 2 వేల కోట్లు కొత్తగా చట్ట విరుద్ధంగా చలామణిలోకి వచ్చాయని సమాచారం ఉంది. ఏటీఎమ్ ద్వారా కూడా దొంగ నోట్లు వస్తున్నాయి. పార్‌లల్‌గా దొంగ కరెన్సీ నడుస్తోంటే ఏమి విలువ ఉంటుంది కాబట్టి దీని మీద చర్చకు అనుమతించి ఏమైనా పరిష్కార మార్గాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. నిజమైన కరెన్సీ ఎంత చెలామణిలో ఉందో, దొంగ కరెన్సీ ఎంత చలామణిలో ఉందో చెప్పాలి కదా. గ్ఛ్చట్ఛ ఠ్ఛటడఱఝథిజి ఛ్ఘెఛ్ఛిట్ఝ్ఛీ. రోశయ్య గారి బడ్జెట్‌కు కన్నం పెడితే ఎలా?

మిస్టర్ చైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, ఇది క్వశ్చన్ అవర్ ఇది.

**ii ప్రధాన/అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు టేబుల్‌మీద పెట్టడం గురించి**

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, రోజుకు 10 ప్రశ్నలు వస్తున్నాయి. ఆ ప్రశ్నలకు అనుబంధ ప్రశ్నలను వేయమని మీరు మాకు సమయం ఇస్తున్నారు కాని అనుబంధ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు టేబుల్ మీదకు రావడం లేదు. అనుబంధ ప్రశ్నను అడిగిన ఒక్క సభ్యునికి మాత్రమే టేబుల్ దగ్గర సమాధానం ఇస్తున్నారు. దీనివల్ల అనుబంధ ప్రశ్నలు వేయడానికి మాకు కొంత ఇబ్బంది కలుగుతోంది. అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు అందరి సభ్యుల టేబుల్ దగ్గరకు పంపిస్తే దీని వల్ల టైం కూడా ఆదా అవుతోందని నా అభిప్రాయం.

MR. CHAIRMAN: I think, it is on the table. Any Member can collect.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఉండటం లేదు. రూల్స్‌లో ఏమో 'టేబుల్ ఆఫ్ ది ... ' అని ఉంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, ఆ విధంగా పెట్టించండి. అందరికి ఉపయోగపడుతోంది.

మిస్టర్ చైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, మంత్రి గారు సమాధానం చెపుతారు కూర్చోండి.

(జాయింట్ సెక్రటరీ రోశయ్య గారి సీటు దగ్గరకు వెళ్లి బ్రీఫింగ్ చేస్తుంటే రోశయ్య గారూ, మీకెందుకు బ్రీఫింగ్. నాకు అర్థం కాదు.ఆఫీసర్లకు ఎప్పుడు బ్రీఫింగ్ ఇవ్వాలో తెలియదని చైర్మన్ అన్నారు.)

(నవ్వులు)

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖమంత్రి) : అధ్యక్షా, మామూలుగా ఉన్న ప్రొసీజర్ అది. At the request of the Member or at the request of the Minister కొన్ని సమయాలలో వాయిదా పడడం జరుగుతోంది. Anyway, the Chairman has got request for the main question.

మిస్టర్ చైర్మన్ : రోశయ్య గారూ, మెంబర్ రిక్వెస్ట్ మీద వాయిదా అంటే చాలా ఇబ్బంది. ఆఫీసర్లు వచ్చి ఇక్కడ ఉంటారు కాబట్టి చివరి నిమిషంలో వాయిదా అంటే బాగుండదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అది కాదు. వాయిదా వేయమని మంత్రులు కూడా అడిగిన సందర్భాలున్నాయి. ఏమైనా, కొన్ని వాయిదా పడుతున్నవి కాబట్టి ఆ లిస్ట్‌ను వాయిదా పడినవిగా చెప్పకుండా అలానే ఉంచుతున్నారు. ఏమైనా, చైర్మన్ గారిని మనందరి మాటగా రిక్వెస్ట్ చేద్దాం. ప్రధాన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు పెట్టడం జరుగుతోంది. అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు రావు. ఎందుకంటే, ప్రశ్నకు ఆన్సర్ చేసే సమయంలో తలేత్తే ప్రశ్నలు ఉప-ప్రశ్నలు. వాటికి సమాధానాలు టేబుల్ మీద ఉండవు కాని ప్రధాన ప్రశ్నలకు మాత్రం టేబుల్ మీద సమాధానం ఉంటుంది.

MR. CHAIRMAN : All the answers will be placed on the table as received. Supplementary not possible. O.K. Agreed.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, అనివార్య సందర్భాలలో ప్రశ్నలను వాయిదా వేయడం జరుగుతోందని చెపుతున్నారు.

MR. CHAIRMAN : Veerabhadhra Rao Garu, No, No, I have already discussed. Please take your seat. I will talk to you later.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానాలు

### హోర్డింగులపై పన్ను వసూలు

ప్రశ్న నం. 141 (2614)

సర్వశ్రీ గిడుగు రుద్ర రాజు (తూర్పుగోదావరి), కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి), పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లి);

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌తోసహా వివిధ మున్సిపాలిటీలలో అక్రమంగా అనేక ప్రకటనల హోర్డింగులను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అనుమతితో, అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన హోర్డింగుల సంఖ్య ఎంత;

ఇ) ఆ హోర్డింగులపై ఏదేని పన్నును లేదా కౌలు మొత్తాలను వసూలు చేశారా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి ; ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) :

అ) వివిధ మున్సిపాలిటీలు / కార్పోరేషన్లలో ఏర్పాటు చేసిన 15040 హోర్డింగులకుగాను 38 హోర్డింగులను మాత్రమే అక్రమంగా ఏర్పాటు చేయడమయింది. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంతంలో అక్రమ హోర్డింగులు ఏమీ లేవు.

ఆ) గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌లో 3012, ఇతర మున్సిపాలిటీలు/కార్పోరేషన్లలో 11990 హోర్డింగులను అనుమతితో ఏర్పాటు చేయడమయింది. ఇతర మున్సిపాలిటీలు/కార్పోరేషన్లలో 38 హోర్డింగులను మాత్రమే అనుమతి లేకుండా ఏర్పాటు చేయడమయింది.

ఇ) అనుమతితో ఏర్పాటు చేసిన హోర్డింగులపై ప్రకటన పన్ను/ఫీజును వసూలు చేయడమవుతున్నది.

ఈ) 2009-10 సంవత్సరానికి గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌గా రూ.758.00 లక్షల మొత్తాన్ని, ఇతర మున్సిపాలిటీలు /కార్పోరేషన్లలో రూ.630.41 లక్షల మొత్తాన్ని వసూలు చేయడమయింది. రాష్ట్రంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన 38 హోర్డింగుల తొలగింపు కోసం నోటీసులు జారీచేయడం ద్వారా చర్యను తీసుకోవడమయింది.

ఉ. 10.10

అధ్యక్షా, సమాధానం పంపిన తరువాత అందిన సమాచారం మేరకు నోటీసులు జారీ చేసిన 38 హోర్డింగులను పూర్తిగా తొలగించినట్లు అధికారులనుండి సమాచారం అందింది. దీనిని కూడా గౌరవసభ్యులకు తమద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు, విశాఖ, విజయవాడ లాంటి మేజర్ మునిసిపల్ కార్పొరేషన్లలో పెద్ద పెద్ద హోర్డింగులు పెట్టడం వల్ల యాక్సిడెంట్లు ఎక్కువగా జరిగే అవకాశముంటున్నది. ముఖ్యంగా అడ్వటైజ్‌మెంట్స్‌లో డిస్‌ప్లే చేసే కంటెంట్‌ను నియంత్రించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలేమైనా

తీసుకుంటున్నదా? ఎందుకంటే వాళ్ల ప్రొడక్ట్‌ను మరింత అట్రాక్టివ్‌గా చూపించడం కోసం చాలా చోట్ల రకరకాల ప్రకటనలు ఇస్తున్నారు. ఇటువంటి వాటిపై చర్యలు తీసుకునే అవకాశమున్నదా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యంగా సైజుకు సంబంధించి చాలా అన్ ఈవెన్‌గా ఉంటున్నాయి. ఉదాహరణకు ఖైరతాబాదులో ఫ్లైఓవర్ దగ్గర చాలా మీటర్ల పొడవు కలిగి కనిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే చాలామంది చనిపోయే ప్రమాదం ఉంది కాబట్టి సైజుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వమేదైనా చర్యలు తీసుకుంటున్నదా? అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా హోర్డింగులపై వసూలు చేసే సొమ్ము విషయంలో మనకున్న టార్గెట్ ఎంత, ఇప్పటివరకూ ఎంత వసూలు చేశారనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. మా జిల్లాకు సంబంధించి టార్గెట్‌ల ప్రకారం ఎక్కడా వసూలు కాలేదు. దీనికి స్టాఫ్‌ను పెంచే కార్యక్రమమేదైనా ఉన్నదా? టౌన్ ప్లానింగ్‌లో దీనికి ప్రత్యేకమయిన ఏర్పాట్లు చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతి మునిసిపాలిటిలలో ఒక డిస్‌ప్లే యూనిట్‌ను పెట్టి, ఏఏ ప్రదేశాలలో అఫీషియల్‌గా పర్మిషన్ ఇచ్చారో చెబితే బాగుంటుంది. దానివలన ప్రజలకు ఏవి అఫీషియల్‌గా ఉన్నాయో, ఏవి అన్‌అఫీషియల్‌గా ఉన్నాయో తెలుస్తుంది. వీటికి సమాధానం చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి : అధ్యక్షా, నా దగ్గర ఉన్న సమాచారం మేరకు గత పది సంవత్సరాలుగా హోర్డింగ్ సబ్జెక్ట్‌లో కొంత కుంభకోణం జరుగుతున్నది. హోర్డింగు విషయాలలో సంబంధిత ప్రమాణాలను పాటించడంలేదు. వీటిలో భవనం పటిష్టత, గాలివాటం పరీక్షలు, హోర్డింగ్ డిజైన్, నేల పరీక్షలు, మెటీరియల్ నాణ్యత, వైశాల్యాన్ని బట్టి పరీక్షలు, హోర్డింగ్ డైమన్షన్లు, సపోర్టింగ్ ఫ్రేమ్ వర్క్ పత్రాలు, వాటన్నింటితోపాటు నోఅబ్జెక్షన్ సర్టిఫికేట్ అఫ్ ఏరియా మొదలైన ప్రమాణాలు ఉండాలి. ఏదైనా ఒక ప్రైవేటు భవనంపై హోర్డింగ్స్ పెట్టేటప్పుడు, చుట్టుప్రక్కలవాళ్లు ఇచ్చిన ఎన్.ఓ.సీ ఉండాలి, ఎలక్ట్రిక్ శాఖ క్లియరెన్స్ ఉండాలి. ఇవన్నీ కాగితాలమీద ఉంటున్నాయిగానీ, ప్రాక్టికల్‌గా ఉండడం లేదు. అసలు ఫైల్‌లో కొంత భాగం గల్లంతయిందేమోననే సమాచారమున్నది. వీటి ద్వారా ప్రభుత్వానికి వంద కోట్ల రూపాయలు నష్టం ఉంటోంది. విజయవాడ, గుంటూరు, తిరుపతి, విశాఖపట్టణం, హైదరాబాదు తదితర ప్రాంతాలలో నలభైకోట్లవరకే వస్తోంది, మిగతా అరవైకోట్లు పక్కదారిలో పోతున్నాయి. 13 యాడ్ ఏజెన్సీలు డిక్టేటర్‌షిప్ చేస్తున్నాయి. They are hand-in-glove with some Officials. I am not blaming all the officials. ఇది జరుగుతోంది. దీని మీద సమగ్ర దర్యాప్తుచెసి, స్పెషల్ డ్రైవ్ వేసి అశ్లీలత ఉన్న హోర్డింగులను నియంత్రణ చేసి, ప్రమాదాల నివారణతోపాటు రెవెన్యూని వసూలు చేసే కార్యక్రమంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపడుతున్నదో వివరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రాజభవన్ లాంటి ప్రాంతాలను బెంగుళూరు తరహాలో హోర్డింగ్‌ఫ్రీ జోన్‌గా ఏర్పాటు చేసే ఆలోచనలేమైనా ఉన్నాయా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, హోర్డింగ్‌లకు అనుమతి ఇవ్వడంపై rationality కనబడడం లేదు. రాష్ట్రం మొత్తం మీద హైదరాబాదునుండి ఈస్ట్ గోదావరి వరకు తీసుకుంటే అనుమతి ఇచ్చేందుకు వారు పారామీటర్లు మీట్ అవుతుంటే ఇస్తున్నారా లేదా? ఒకవేళ హోర్డింగులను తీసివెయ్యాలంటే అందుకు సంబంధించిన మునిసిపల్ కమీషనర్ గానీ మరొకరికి గానీ తలంపు కలిగిన వెంటనే తీసివేస్తున్నారు. ఇవ్వాలంటే ఇస్తున్నారు. ఈ విషయంలో రేషనాలిటీ ఉండడం లేదు. హోర్డింగులకు అనుమతిచ్చే విషయంలో పారామీటర్లను పాటించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నా ను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, సభ్యులు ఈ హోర్డింగ్స్ సైజు విషయంలో అడిగారు. మిగతా మునిసిపాలిటీలకన్నా గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఉన్న హోర్డింగ్స్ సైజు మాగ్జిమమ్ ఉంటుంది. GHMC పరిధిలో 50 అడుగుల వెడల్పు 25 అడుగుల ఎత్తు మాగ్జిమమ్ ఉండాలి. అంతకంటే ఉండకూడదని ఫిక్స్ చెయ్యబడింది. ఇక నిబంధనల విషయానికి వస్తే, ఇటీవల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ అధ్యక్షతన ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇతర సీనియర్ అధికారులను కూడా అందులో నియమించడం జరిగింది. ఈ కమిటీ ఇప్పటికే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నది. త్వరలో మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజల నుండి వచ్చే గ్రీవాన్సెస్‌ను, మరియు మునిసిపల్ కౌన్సిల్ బాడీలనుండి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి గైడ్‌లైన్స్ ఇవ్వడం జరుగుతుంది. మునిసిపాలిటీలు వీటికి సంబంధించి రేటు ఫిక్స్ చెయ్యడం జరిగింది. వీటికి వేర్వేరు గ్రేడ్స్ ఉన్నాయి. ఒక్కొక్కదానికి ఒక్కొక్క రకమైన ధరను నిర్ణయించి, నిబంధనల ప్రకారమే హోర్డింగ్స్‌ను పెట్టాలనే ఆలోచన ఉన్నది. వీటి వివరాలు చాలా ఉన్నాయి. వాటిని గౌరవ సభ్యులకు పంపించే ఏర్పాటు చేస్తాను. GHMC కాకుండా మిగతా మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు 2008-09 కి సంబంధించి ప్రకటనల కొరకు వచ్చిన డిమాండ్ రూ.13.88కోట్లు. ఇందుకు గాను రూ. 12.81 కోట్లను వసూలు చేయడమైనది. దాదాపు 92% టాక్స్‌ను వసూలు చేశాయి. మిగిలిన వాటిని కూడా వసూలు చేయడం జరుగుతుంది. అలాగే GHMC పరిధిలో 2008-09 కి సంబంధించినంతవరకూ దాదాపు రూ. 12కోట్లకు పైగా డిమాండ్ అయితే ఇప్పటికి రూ.6 కోట్ల ముప్పై లక్షలు వసూలు చెయ్యవలసి ఉంది. వసూలు చెయ్యవలసిన దాంట్లో హోర్డింగ్స్ యొక్క మెటీరియల్‌లో కొంత తేడా రావడంతో వాళ్లకు నోటీసులను ఇవ్వడమైనది. మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలోనే వసూలు చేయించడమవుతుంది. GHMC సంబంధించి సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. GHMC పరిధిలోని ప్రాంతాలను ABCD అనే నాలుగు విభాగాలుగా ఏర్పాటు చేయడమైనది.

A క్యాటగిరీలో – Core area of the city old MCH ఏరియాలో 26 ప్రాంతాలను గుర్తించాము. అందులో రూ. 900 లు ఒక రకమైన దానికి రూ. 600లు మరొక దానికి ఫిక్స్ చేయడమైనది.B క్యాటగిరీలో GHMC లోని మరికొన్ని విభాగాలుగా గుర్తించి అందులో రూ. 750లు, రు. 400లు ఫిక్స్ చేయడం జరిగింది. C క్యాటగిరీలో GHMCతో కలిసిన వాటిలో కుకట్‌పల్లి, సేరిలింగంపల్లి మొదలైన 5 పెద్ద మునిసిపాలిటీలు ఉన్నాయి. వాటిలో రూ. 700 లు, రూ. 350 లు ఫిక్స్ చేయడం జరిగింది. D క్యాటగిరీలో కుత్బుల్లాపూర్, రామచంద్రాపురం, మల్కాజ్‌గిరి లాంటి 5 మునిసిపాలిటీలను చేరుస్తూ రూ. 600లు, రూ. 300 లుగా నిర్ణయించడమైనది. అయితే ఈ హోర్డింగ్స్ మీద ప్రభుత్వానికి కొన్ని అబ్జెక్షన్స్ రావడం జరిగింది.

ఉ. 10.20

మొత్తం మీద అడ్వర్టైజ్‌మెంట్ అనే దానిమీద ఇప్పటికే ప్రభుత్వానికి చాలా అబ్జక్షన్స్ రావడం జరిగింది. పెద్దలు సుధాకర్ రెడ్డి గారన్నట్లు కొన్ని మెట్రోపాలిటన్ సిటీస్‌లో చాలా చోట్ల హోర్డింగ్ ఫీజు వసూలు చేయడం జరుగుతోంది. ప్రస్తుతం మన ప్రభుత్వంలో అటువంటి ప్రయత్నం ఏమీ జరగలేదు. త్వరలోనే సిడిఎంఏ అధ్యక్షతన ఉన్నటువంటి కమిటీ తీసుకునే నిర్ణయాలన్నీ కూడా ప్రభుత్వానికి వచ్చాక వారి రికమెండేషన్స్ అన్నీ దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం ఆలోచన చేసి, సరైన నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః– అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో యూఎస్ఎం అనే ప్రయివేటు సంస్థతో అడ్వర్టైజ్‌మెంట్ టాక్స్ వసూలు చేయడానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏదైనా ఒప్పందం చేసుకుందా, చేసుకుంటే దాని సారాంశం ఏమిటి? అవసరానికి మించి 3,000 బోర్డులు అంటున్నారు.

మామూలుగా షాపు పెట్టుకుని, బోర్డు తగిలించిన వారికి కూడా నోటీసులు ఇచ్చారు, దానిని మీ పరిశీలనకు పంపిస్తున్నాను. పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది. వాళ్ళకు ఆథరైజేషన్ ఉందా లేదా అన్న అంశం కాకుండా, మామూలు బోర్డు పెట్టుకుందామనుకునేవారికి 11.5, 2.5 సైజు, మరొకటి 6.10, 2.72 సైజుల చిన్న చిన్న బోర్డులు తగిలించుకున్న షాపుల వారికి కూడా నోటీసులు ఇచ్చి, రూ.600, రూ.700 రూపాయల టాక్స్‌కి డిమాండు నోటీసులు యుఎస్‌ఎం సంస్థ ఇచ్చింది. యుఎస్‌ఎం సంస్థ Business systems private limited, authorized private contractorsకు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ వారు ఆథరైజేషన్ ఇచ్చారా, ఇస్తే దాని సారాంశం ఏమిటో వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లి) : అధ్యక్షా, వ్యాపారపరమైన హోర్డింగులు, సినిమాలకు సంబంధించిన హోర్డింగులతోపాటు రాజకీయపరమైన హోర్డింగులు కూడా ఎక్కువగా వస్తున్నాయి. పుట్టినరోజులు, పదవులు చేపట్టిన రోజని, రకరకాల హోర్డింగులు వచ్చి, న్యూ ఎంఎల్‌ఏ, ఓల్డ్ ఎంఎల్‌ఏ క్వార్టర్లలో కూడా ఈ సాంప్రదాయం ప్రవేశించింది. వీటి మీద కూడా ఏమైనా చర్యలు తీసుకున్నారా? అసలు హోర్డింగులంటే దేనిని హోర్డింగులనాలో తెలియపరచవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు (కరీంనగర్) : అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరంలో మెయిన్ రోడ్డుమీద చాలా హోర్డింగ్స్ కనపడుతున్నాయి. హోర్డింగ్‌కి సంబంధించిన పోల్ ప్రైవేట్ ప్రాపర్టీలో ఉంటోంది, మిగిలిన బోర్డు అంతా మెయిన్ రోడ్డుమీదకు వస్తోంది. అటువంటి ప్రాపర్టీకి సంబంధించి ప్రయివేటు ప్రాపర్టీ క్రింద ట్రీట్ చేస్తున్నారు కానీ, దానిని గవర్నమెంట్ ప్రాపర్టీలో ఉన్న హోర్డింగ్ క్రింద ట్రీట్ చేయడం లేదు. పోల్ వరకు మాత్రమే ప్రయివేటు ప్రాపర్టీలో ఉంటోంది, హోర్డింగ్ మాత్రం ప్రభుత్వ ప్రాపర్టీ క్రిందకు వస్తోంది. కనుక వీటిని ప్రత్యేకించి పరిగణనలోనికి తీసుకుని టాక్సులు వేయవల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు జిహెచ్‌ఎంసి పరిధిలో హోర్డింగ్స్ వేరు, షాపులు మరియు చిన్న చిన్న ఎస్టాబ్లిష్‌మెంట్లలో వేసుకునే బోర్డులు, లైటింగ్ పెట్టడం ఇటువంటివన్నీ వేరే రకమైన అడ్వర్టైజ్‌మెంట్ల ప్రాసెస్. హోర్డింగ్స్ మాత్రం జిహెచ్‌ఎంసి అధికారులే దీనిని డైరెక్టుగా చూడడం జరుగుతుంది. చిన్న చిన్న బోర్డుల విషయంలో టెండర్లు పిలవడం జరిగింది. టెండర్లు పిలిచినప్పుడు M/s. USM Business Systems Pvt Ltd., వారు ఆ బిడ్డింగ్ ప్రాసెస్‌లో పాల్గొనడం జరిగింది. 2008-09 సంవత్సరానికి రూ.10కోట్ల రెండు లక్షల రూపాయలు జిహెచ్‌ఎంసికి ఇచ్చే విధంగా, 2009-10 సంవత్సరానికి రూ.12కోట్ల 52 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చే విధంగా, 2010-11 సంవత్సరానికి రూ.15కోట్ల, 65 లక్షల, 63 వేల రూపాయలు ఇచ్చే విధంగా మొత్తం మీద మూడు సంవత్సరాల కాలంలో రూ.38 కోట్ల 20 లక్షల 13 వేల రూపాయలు జిహెచ్‌ఎంసికి వారు కట్టే విధంగా ఒక టెండరు బిడ్ చేయడం జరిగింది. ఈ టెండరు ప్రాసెస్‌లో ఉంది. ప్రొసీడింగ్స్ ఇచ్చాము కానీ, ఇంకా అగ్రిమెంట్ పూర్తి కాలేదు, ఇది లీగల్ స్క్రూటినీలో ఉంది. ఇవన్నీ పూర్తి అయిన తరువాత మాత్రమే అఫెక్టివ్‌లోకి రావడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. యూఎస్‌ఎం కంపెనీకి సంబంధించి ఏవైతే ఇచ్చామో, దీనికి జనరల్ హోర్డింగ్స్‌కి సంబంధం లేదు. ప్రయివేటుగా పోల్ ఉండి, బోర్డంతా పబ్లిక్ రోడ్డు మీదకు వస్తుందని గౌరవ సభ్యులు చెప్పిన విషయానికి సంబంధించి, ఆ బోర్డు హోర్డింగ్స్‌కి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్‌కి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉంది. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదు. యూఎస్‌ఎం కంపెనీకి పూర్తిగా ఆదేశాలు ఇవ్వకున్నా, వారికి బిడ్ ప్రాసెస్

పూర్తి అవగానే, ఈ సంవత్సరానికి కట్టవలసినటువంటి రూ.10కోట్ల రూపాయలు జిహెచ్ఎంసికి పే చెయ్యడం జరిగింది.

**<u>పేదలకు వ్యవసాయ యోగ్య భూమి కేటాయింపు</u>**

ప్రశ్న నెం. 142 (2821)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్ (అసెంబ్లి), పోచింరెడ్డి సుబ్బారెడ్డి ;

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూగరిష్ఠ పరిమితి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో సేద్యం చేయదగు భూమిని కేటాయించవలసిందిగా కోరుతూ, పేద ప్రజలు, దాఖలు చేసిన దరఖాస్తులు ఎన్ని;
ఆ) ప్రాంతం – వారీగా ఇప్పటి వరకు సేద్యం చేయదగు భూమిని కేటాయింపు పొందిన వ్యక్తులు ఎంత మంది ;
ఇ) మిగిలిన పేద ప్రజలకు ఎప్పటిలోగా భూమిని కేటాయించడమవుతుంది?

రెవిన్యూ, సహాయ పునరావాస, పట్టణ భూగరిష్ఠ పరిమితి శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)

అ) & ఆ) రాష్ట్రంలో ప్రారంభం నుండి 32,42,901 మంది లబ్ధిదారులకు 53,77,923 ఎకరాల 23 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది.
ఇ) మూడు నెలల నిర్ణీత కాలపరిమితి లోపల భూమిని కేటాయించడానికి సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించడమయింది.

ఉ. 10.30

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, నా ప్రశ్నలో కొంత vagueness ఉంది అని అనుకుంటున్నాను. ఎందుకంటే, since inception అని అడగటం జరిగింది. కాబట్టి 53,77,929 ఎకరాల్ని పంపకం చేశామన్నారు. దాన్ని ఎప్పటి నుండి ఎప్పటి వరకు చేశారు? ఏ జిల్లాలో ఎంత పంపకం చేశారు? ఇంకా ఎన్ని ఎకరాల మిగులు భూమి ఉంది, దాని కొరకు ఎన్ని దరఖాస్తులు మీ దగ్గర పెండింగులో ఉన్నాయి?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. భూమి కోసం కొంత మంది భూపోరాటాలు చేశారు. వారికేమైనా పట్టాలిచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, 1954 నుండి 1983 వరకు 14 లక్షల 30 వేల మంది లబ్ధిదారులకు 25,17,837.95 ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. అంటే సంవత్సరానికి సుమారుగా 49 వేల మంది లబ్ధిదారులకు 86 వేల ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. 1983 నుండి 1989 వరకు 4,04,701 ఎకరాల భూమి పంపిణీ చేయడమయింది. 1954 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లాల వారీగా బ్రేకప్ తయారుచేశాము.

2004 సం. నుండి ఈ తేదీ వరకు 7,63,586.31 ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. సభ్యులకు జిల్లాల వారీగా కావాలంటే, వారికి పంపిస్తాను....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పంపించినా పరవాలేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : డిటేల్స్ అన్నీ ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి జిల్లాల వారీ సమాచారంతో కూడిన బుక్‌లెట్ వారికి ఇవ్వడం జరుగుతుంది. తర్వాత, సభ్యులు ఇంకా ఏవైనా చెపితే, దానికి జవాబు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి): అధ్యక్షా, భూములకు సంబంధించిన విషయంలో గతంలో గౌ.ముఖ్యమంత్రిగారు స్వాతంత్ర్యం అనంతరం పేదలకు పంపిణీ చేసినటువంటి భూమిలో సమారు 20 నుండి 25 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం కావడం లేకపోతే ఏదో రకంగా పేదల నుండి దూరం కావడం అయింది, ఆ భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి మూడు నెలల్లో అందించాలి, అందించకపోతే, తగిన చర్యలు తీసుకుని, ఆ భూమిని స్వాధీనం చేసుకుని ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. నా అభిప్రాయంలో అసలు ఎంత భూమిని ప్రభుత్వం ఆ విధంగా స్వాధీనం చేసుకున్నది? అదే విధంగా ఖరీదు చేసిన భూస్వాములు ఎవరైనా ప్రభుత్వానికి స్వచ్ఛందంగా స్వాధీనం చేయడానికి ముందుకు వచ్చారా? స్వాధీనం చేయకపోతే, తీసుకున్న చర్యలేమిటి? అట్లా స్వాధీనం చేసుకున్న భూముల నుండి పేదలకు ఎంత భూమిని పంపిణీ చేశారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : పెద్దలు సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, భూ పోరాటలు చేశారని అంటున్నారు. అసలు పోరాటాలు ఎందుకు చేయాలో అర్థం కావడం లేదు. అసలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత గల అంశం భూపంపిణీ చేసే కార్యక్రమం. కాబట్టి దాని కోసం పోరాటాలు చేయవలసిన అవసరం లేదు. పోరాటం చేస్తామంటే చేసుకోమండి. వారు చేసినా, చేయకపోయినా, భూ పంపిణీ చేసే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధానమైన అజెండా. ...

(అధికార పక్ష సభ్యులు బల్లల చరిచారు)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : నేను అడిగింది భూపోరాటాలు ద్వారా ఆక్రమించుకున్న వారికి పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేస్తారా అని.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : భూపోరాటాలు ఇళ్ల స్థలాల గురించి చేశారా, లేకపోతే ఆక్రమించుకున్న భూములను స్వంతం చేయడానికి చేశారా?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : కొన్ని ప్రాంతాల్లో సాగు భూమి కోసం కూడా పోరాటం చేశారు. అది మీకు కూడా తెలుసు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : భూముల్ని అక్రమంగా ఆక్రమించుకునే దాన్ని ఏ ప్రభుత్వం కూడా అనుమతించదు. ఆ విధంగా చేసినట్లయితే ఇక రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉంటాయి? అటువంటిది

ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదు. అయితే అర్హులైన వారిని గుర్తించి, ఇళ్ల స్థలాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. దానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. ఇకపోతే, సీతారాములు గారు అడిగిన దానికి, ఎంత భూమి స్వాధీనం అయిందని అడిగారు. అయితే దానికి సంబంధించి పూర్తి సమాచారం ప్రస్తుతం నా వద్ద లేదు. అయితే 9 / 77 చట్టం ప్రకారం, సర్వే చేసిన దాని ప్రకారం, 5 లక్షల 37 వేల ఎకరాల భూమికి సంబంధించి వయలేషన్ జరిగింది. ఆ వయలేషన్ ఏ విధంగా జరిగింది అంటే, పట్టా పొందిన ఒక చిన్న రైతు దగ్గర నుండి ఇంకొక చిన్న రైతుకు భూమి ఫిజికల్‌గా ట్రాన్స్‌ఫర్ అయినట్లయితే, 9/77 చట్టం ప్రకారం అది వయలేషన్ కిందకు వస్తుంది. దాని మీద అనేక సంఘాలకు చెందిన ప్రతినిధులు రిప్రజెంట్ చేసింది ఏమిటంటే, ఈ విధంగా భూ బదిలీ జరిగినపుడు, భూమిని చేరిన వ్యక్తి కూడా అర్హత గల్గిన చిన్న రైతే కాబట్టి తిరిగి అతని నుండి ఆ భూమిని ఎందుకు తీసుకోవడం, ఎందుకు ఆ రైతుని డిస్టర్బ్ చేయడం, అతని స్వాధీనంలోనే ఉంచండి అని చెప్పినపుడు, చట్టానికి అమెండ్‌మెండ్ తీసుకుని వచ్చి, దాన్ని రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం తీసుకుని వచ్చాం. అయితే అది alienable rights కాదు. ట్రాన్స్‌ఫర్‌ను రెగ్యులరైజ్ చేయడానికి మాత్రమే అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చాం. అయితే దాని మీద కోర్టులో ప్రజా వ్యాజ్యం పడింది. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. As it is గా ఇప్పుడు ఎటువంటి చర్య తీసుకోలేము. దీని మీద గవర్నమెంట్ సీరియస్‌గా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున భూ పంపిణీ కార్యక్రమాలు అమలు చేయలేదు. చాలా రకాలుగా రెగ్యులరైజేషన్ చేస్తున్నాము. చాలా ఇన్‌ఫర్మేషన్ సంపాదించాము. చట్టాన్ని అమెండ్ చేశాము. స్ట్రీమ్‌లైన్ చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) :అధ్యక్షా, ప్రభుత్వం భూముల్ని పంపిణీ చేసే విషయానికి సంబంధించి, ఖమ్మం జిల్లా విషయమై నేను ఇంతకుముందు ఒకసారి ప్రభుత్వ దృష్టికి, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకుని రావడం జరిగింది. పది సంవత్సరాల క్రితం పట్టాలిచ్చిన అసైన్‌మెంట్ చేసిన భూముల్నిభూ పంపిణీ చేస్తున్నామని అనిపించుకోవడం కోసం తిరిగి ప్రభుత్వం పట్టాలిస్తున్నదనే అనే అంశాన్ని ఆనాడు జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకుని వచ్చాను. కాబట్టి మీరు ఇస్తున్నటువంటి భూమి అదేనా? లేకపోతే ఇరిగేషన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేసి, కొత్తగా ఏదైనాభూమిని ఇస్తున్నారా పేదలకు?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, మంత్రిగారు మాట్లాడుతూ మా కాంగ్రెస్ పార్టీయే పేద ప్రజలకు చాలా భూముల్ని పంచి పెడుతున్నదని అన్నారు. మీరు పంచి పెట్టిన దానికి ధన్యవాదాలు. కాని, ఆనాటి కాడెద్దుల కాంగ్రెస్ పార్టీ socialist pattern of society అనడానికి కూడా ఇష్టపడలేదు. ఎందుకు భూపోరాటాలు అని మంత్రిగారు ప్రశ్నిస్తున్నారు. అధ్యక్షా, తెలంగాణాలో భూమి కోసం పోరాటం జరిగింది. అందులో భాగంగానే పది లక్షల ఎకరాల్ని పంచిపెట్టారు. మంత్రిగారూ మీకు అది తెలుసా? 38(E), 50(B) కింద, I am going on record, కౌలుదారి చట్టం పాసైన తర్వాతనే ఆ పది లక్షల ఎకరాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గతంలో జరిగిన పోరాటాల వల్లే అది సాధ్యమయింది. మంత్రిగారి జిల్లాలో కూడా కబీర్‌గ్రామ భూపోరాటం జరిగింది. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. అన్యాక్రాంతం అవుతున్న వాటిని వెలుగులోకి తీసుకుని వచ్చాము. నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. 2004 సంవత్సరంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోనేరు రంగారావు కమిటీని వేసింది. ఆ కమిటీ తన రిపోర్టును ప్రభుత్వానికి ఇచ్చింది. ఆ రిపోర్టులో ఏముందంటే, ఇంకా 50 లక్షల ఎకరాల భూమి, అది కల్టివబుల్ ల్యాండా పనికి రానిదా అనేది వదలివేయండి, పేదలకు పంచడానికి అవకాశం ఉందని చెప్పడం జరిగింది. అది వాస్తవమా కాదా? ఆ భూమిని మీరు ఎప్పటిలోగా పంపిణీ చేస్తారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేను భూపోరాటలను కించపరచడం లేదు. దేశంలో అనేక భూపోరాటాలు జరిగాయి. కాని కాంగ్రెస్ పార్టీకే ప్రజలు అవకాశం ఇచ్చారు కాబట్టి భూమిని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. అయితే చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకోవడానికి చేసే పోరాటం భూపోరాటం కాదు. ఆక్రమించుకున్న భూముల్ని ఏ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, స్వాధీనం చేయదు. ఆక్రమించుకునే పద్ధతిని అవలంభిస్తే, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉండదు. కండబలం ఉన్న వారి చేతుల్లోకి పోతుంది. కాంగ్రెస్ పార్టీ దాన్ని అనుమతించదు. సక్రమమైన భూముల పంపిణీ కోసం భూపోరాటలు చేయండి. కమ్యూనిస్టు పార్టీలు చేస్తుంటాయి. తప్పులేదు. కాని ఆక్రమించుకునే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్దాక్షిణ్యంగా అణచివేయడం జరుగుతుంది.

ఉ.10.40

భూమిని పంపిణీ చేసే కార్యక్రమాలలో మేము అందరి కంటే ముందర వుంటాము. చాలా సిస్టమేటిక్‌గా చేసాము, ఋజువు చేసాము. గత 5 సంవత్సరాల కాలంలో దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూమి పంపిణీ చేసింది. అసైన్‌మెంట్ చట్టం 9/70 క్రింద ఇచ్చిన భూమి కాని, లేక ఫారెస్ట్ సైట్స్ యాక్ట్ క్రింద ఇచ్చిన భూమి కాని ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ కూడా ఇచ్చి వుండదు. సుమారుగా దగ్గర దగ్గరగా 20 లక్షల ఎకరాల మేరకు పెద్ద ఎత్తున భూమి పంపిణీ చేయడం జరిగింది.

ఇక కోనేరు రంగారావు గారి కమిటీలో మిగిలిన భూమి ఎంత వుంది, అసెస్‌మెంట్ ఏమిటి అనే వివరాలు ఏమీ లేవు. కోనేరు రంగారావు గారి కమిటీ బేసికల్‌గా బీదలకు ఇచ్చిన భూములు, ఇతర ఆస్థుల మీద మరింత సులభతరం చేసి, ప్రొటెక్ట్ చేసే సూచనలు చాలా వున్నాయి. మొత్తం 112 రికమండేషన్స్‌లో 92 రికమండేషన్స్‌ను అమలు చేయడం జరుగుతోంది.

MR. CHAIRMAN: Next question. Since (Sri B. Venkat Rao) the Hon'ble Member is absent, the question is deemed to have been answered.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, మీరు చెయిర్‌లో వున్నపుడు డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అనే మాట రాకూడదు సర్. క్వశ్చన్ వేసిన వారు లేకపోతే దానిని పోస్ట్‌పోన్ చేయండి.

MR. CHAIRMAN: The Member has not given any information to me. I have taken your suggestion in the right spirit. I will always take the suggestions given by all the Members in the right spirit.

### బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

Q. No. 143 (2800)

Sri B. Venkata Rao (Nominated):

Will the Minister for Cooperation, Labour, Employment, Factories and Boilers be pleased to state:

a) Whether there is any action plan to eradicate child labour in the state; and

b) If so, the details thereof together with the steps taken for their education and welfare?

HON'BLE MINISTER FOR COOPERATION, LABOUR, EMPLOYMENT, FACTORIES AND BOILERS (SRI R. VENKAT REDDY):

a) Yes, sir.
b) The State Labour Department in consultation with the Centre for Good Governance has developed a State action plan for prevention and elimination of child labour under the Andhra Pradesh State Based Project funded by the International Labour Organization. Various strategies have been worked out in the action plan by involving stake holders at the State, District, Mandal and Municipal levels to create awareness among the employers of children for release and rehabilitation of the child labour under the Child Labour (P&R) Act, 1986 besides effective implementation of the National Child Labour Projects in all the districts.

<u>దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించుట</u>

ప్రశ్న నెం.144 (2975)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) దళిత క్రైస్తవులు తమను షెడ్యూల్డు కులాలుగా పరిగణించాలని అభ్యర్థిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;
(ఆ) అయితే, దళిత క్రైస్తవుల, అభ్యర్థనను పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్):

(అ) అవునండీ
(ఆ) ఈ విషయం పరిశీలనలో వుంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సార్, ఈ ప్రశ్న వేయడానికి గల కారణాలు ఏమిటంటే, దళిత క్రిస్టియన్స్ ఒక సమావేశం నిర్వహించారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు, దళిత క్రిస్టియన్స్‌ను లిస్ట్‌లోంచి తీసివేసి, క్లాసిఫికేషన్‌లో బిసి- సి క్రింద ఇచ్చారు. అట్లా ఇవ్వడం వల్ల వారికి ఇబ్బంది వుండడం వల్ల, తమకు ఆ హక్కు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆ సందర్భంలో వారు నాకు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ రిప్రజెంటేషన్‌కు మీరు పాజిటివ్‌గా రిప్లయ్ ఇచ్చారు. కాబట్టి మీరు తీసుకున్న స్టెప్స్ ఏమిటనేవి అందరికీ తెలిసే విధంగా ఎలాబొరేటెడ్‌గా రిప్లయ్ ఇస్తే ఆ సెక్షన్స్ శాటిస్‌ఫై అవుతాయి. అండర్ ఎగ్జామినేషన్ అంటే ఏమిటి అనేది మీరు సమాధానం చెబితే వారికి తృప్తి కలుగుతుంది.

శ్రీ పి. సుభాష్‌చంద్ర బోస్ : అధ్యక్షా, దళిత క్రిస్టియన్స్ అసోసియేషన్స్ నుంచి number of representations have been received by the Government. దాని మీద గౌరవ ముఖ్యమంత్రి గారు లా డిపార్ట్‌మెంట్‌కు ఒపీనియన్‌కు పంపించారు. లా డిపార్ట్‌మెంట్ వారు, వారి ఒపీనియన్‌లో ఇది భారత ప్రభుత్వం చేయవలసిన అవసరం వుంది, కాన్‌స్టిట్యూషన్‌ను అమెండ్ చేయవలసిన అవసరం వుంది, స్టేట్ లెజిస్లేచర్ యొక్క తీర్మానం కూడా అవసరం లేదని చెప్పినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాసన సభలో ఒక తీర్మానం ప్రతిపాదించబోతున్నారు, కొద్ది సమయంలో.

ఈ లోపల గౌరవ ముఖ్యమంత్రి గారు urged the Hon'ble Prime Minister to extend the status to the Dalit Christians on 10th February, 2008. ఒక లెటర్‌ను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇప్పటి వరకూ దళిత క్రిస్టియన్స్‌ను బిసి-సి గా గుర్తిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు బిసి కమిషన్ యొక్క రిమార్క్సులను కాల్ఫర్ చేయడం జరిగింది, వారు కూడా మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదని చెప్పడం జరిగింది. దళిత క్రిస్టియన్స్‌ను ఎస్‌సిలలో చేరిస్తే మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదని కూడా చెప్పడం జరిగింది.

భారత రాష్ట్రపతిగారు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారంగా, "the scheduled caste persons, who are professing Christianity are not entitled to claim the status on par with the scheduled castes." అని ఇస్తూ, 1956లో ఒకసారి కాన్‌స్టిట్యూషన్‌ను అమెండ్ చేసారు, అమెండ్ చేసి, దళిత సిక్స్‌ను షెడ్యూల్డు క్యాస్ట్‌లు గానే గుర్తించడం జరిగింది. 1950లో ఇచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో క్లియర్‌గా ఏముందంటే, " no person, who professes a religion different from Hindu shall be deemed to be a member of scheduled caste." షెడ్యూల్డ్ క్యాస్ట్స్‌గా పరిగణించకూడదు అని వున్నప్పటికీ, 1956లో రాజ్యాంగాన్ని అమెండ్ చేయడం, మరలా దళిత బుద్ధిస్ట్‌లను కూడా షెడ్యూల్డు క్యాస్ట్‌లుగా పరిగణించమని అమెండ్ చేయడం జరిగింది. భారత ప్రభుత్వానికి వివిధ ఎస్‌సి ఆర్గనైజేషన్స్ నుంచి, గౌరవ ముఖ్యమంత్రి గారి నుంచి రిప్రజెంటేషన్లు వెళ్లిన తరువాత, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డు క్యాస్ట్స్ వారికి ఆ రిప్రజెంటేషన్‌ను పంపించి ఎగ్జామిన్ చేయమనడం జరిగింది, వారు ఎగ్జామిన్ చేయడం జరిగింది.

ఈ లోపల సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు శాంతిభూషణ్, ప్రశాంత్ భూషణ్ దళిత క్రిస్టియన్స్‌ను షెడ్యూల్డు కులాలుగా పరిగణించినట్లయితే వారికి వచ్చే బెనిఫిట్స్ అన్నీ పోతాయి కాబట్టి ఆ విధంగా చేయకూడదని అబ్జెక్షన్లు రెయిజ్ చేస్తూ సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేయడం జరిగింది. షెడ్యూల్డు క్యాస్ట్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్లు కూడా తమ యొక్క అబ్జెక్షన్లను సుప్రీం కోర్టులో వేయడం జరిగింది. సుప్రీం కోర్టు హియరింగ్ అక్టోబర్ 25 కు పోస్ట్ చేయడం జరిగింది. దాని మీద అటార్నీ జనరల్ తన ఆర్గ్యుమెంట్‌ను చెబుతూ, సుప్రీం కోర్టులో "India being a secular country, one cannot discriminate against Dalit Christians on the basis of religion." అనే మాటను తన ఆర్గ్యుమెంట్‌లో చెబుతూ, దళిత క్రిస్టియన్స్ ఒకప్పుడు హిందూ దళితులే. దళితులు ఏ విధంగా సామాజిక, ఆర్థికాభివృద్ధి చెందలేదో, అదే విధమైన సామాజిక, ఆర్థికాభివద్ధిని దళిత క్రిస్టియన్స్ పొందలేదు, వారి మీద ఇంకా అట్రాసిటీలు జరుగుతున్నాయి, కాబట్టి దళిత క్రిస్టియన్స్‌కు ఎస్‌సి స్టేటస్ ఇవ్వమని సుప్రీం కోర్టులో చెప్పడం జరిగింది, దానిపై హియరింగ్ అక్టోబరు 25 నాడు వున్నది.

SRI KAPILAVAI DILIP KUMAR: Sir, I appreciate the Hon'ble Minister. He has given very good and elaborate reply. నేను రిక్వెస్ట్ చేసేదేమిటంటే, రిప్లయ్స్ ఇచ్చేటపుడు అవునండి, కాదండి,

ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అనే పద్ధతిలో కాకుండా, సప్లిమెంటరీలు అడిగిన తరువాత ఇన్‌ఫర్మేషన్ ఇచ్చే బదులు ముందుగానే డిటెయిల్డ్ ఆన్సర్ ఇవ్వమనండి. అసలు ప్రశ్నలు వేసేదే ఇన్‌ఫర్మేషన్ ప్రజలకు తెలియడం కోసం, మేము తెలుసుకోవడం కోసం . ఇంత ఎలాబొరేటెడ్ ఆన్సర్ ఆయన దగ్గర పెట్టుకుని, ఎస్, ఇట్ ఈజ్ అండర్ ఎగ్జామినేషన్ అని సమాధానం చెప్పారు. అట్లా కాకుండా ఒక ప్రశ్నకు పూర్తిగా సరియైన సమాధానం వచ్చే ఏర్పాటు చేయించండి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, దళితులు క్రిస్టియన్లుగా మారకుండానే మారినట్లుగా రెవిన్యూ డిపార్టుమెంటు వారు సర్టిఫికెట్లను ఇస్తున్నారు. ఏ దేవుడూ వారిని దగ్గరగా రానివ్వకపోయినపుడు వారి ఇళ్లలో వారి బాధలను మరచిపోవడం కోసం ఏసుక్రీస్తు ఫొటోను పెట్టుకుని ప్రార్ధన చేసుకుంటున్నారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు చెప్పేది, మీరు ఏసుక్రీస్తు బొమ్మ పెట్టుకున్నారు కాబట్టి మీరు ఎస్‌సిలు కాదు బిసి-సి క్రింద 1 పర్సంట్‌లోకి వస్తారని, బిసి-సిలో చేర్చారు. ఈ ఆందోళనలు ఎందుకు వచ్చాయంటే, వారి బాధలను మరచిపోవడం కోసం ఒక మతంలో ప్రాక్టీస్ చేసుకుంటున్నారు. They are not fully converted.

కన్‌వర్టెడ్ అంటే బాప్తిజమ్ తీసుకోవాలి, పాస్టర్ ఒక సర్టిఫికెట్‌ను ఇవ్వాలి. Even the employee or the citizen they have to willfully convert their religion. ఇటువంటివి లేకుండానే రెవిన్యూ డిపార్టుమెంటు వారు కాని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు కాని, దళితులను మీరు దళితులు కాదు, మీరు క్రిస్టియన్స్ అని పెడుతున్నారు. ఈ సందర్భంలో అనేకమైన ఆందోళనలు కూడా జరుగుతున్నాయి. అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో ఒక దళితుడు చర్చికి వెళ్లి వస్తే, పాస్టర్‌ను పిలిపించి పెళ్లి చేసుకున్నాడు కాబట్టి వీరంతా క్రిస్టియన్లేనని తేల్చేస్తున్నారు. అవసరమైతే తాళిబొట్లను కూడా పరీక్షించమనే దుర్మార్గమైన వ్యవస్థ రెవిన్యూ డిపార్టుమెంట్‌లో వున్నది.

(ఈ దశలో మైకు కట్ చేయబడింది)

మిస్టర్ చైర్మన్ : ఇది కన్‌వర్షన్‌కు సంబంధించిన క్వశ్చన్. You are going to the root of the case. Please take your seat. You have not put the question and you even did not write letter to the Government In spite of that you want to settle everything here only. It is not relevant to the question also. I do not know whether the Hon'ble Minister has got the information or not. Let the Minister answer.

ఉ.10.50

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : ఎవరయినా తెలియకుండా ....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: మెయిన్ క్వశ్చన్ వేసిన వారు విన లేదు. దురదృష్టం

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : దురదృష్టం ఏమంటే నా క్వశ్చన్ రాలేదు.

శ్రీ పి. బాలరాజు: షెడ్యూలు కులాల బెనిఫిట్స్ మరొక కులం వారు తీసుకోకూడదని జాగ్రత్తగా ఇవ్వడం జరుగుతోంది. స్పెసిఫిక్‌గా ఉంటే పరిశీలిస్తాను. దళిత క్రిష్టియన్లకు నాన్ స్టాట్యుటరి ప్రొవిషన్స్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్

మెంట్ స్కాలర్‌షిప్స్ ఇస్తుంది. 12 శాతం రిజర్వేషన్ రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ విద్యార్థులకి ప్రధానంగా దళిత హక్కులను వారు అనుభవించేవి అన్యాక్రాంతం కాకుండా ఉండాలని పరిశీలిస్తాము. సభ్యులు చెప్పింది ఏమైనా ఉంటే తప్పకుండా పరిశీలిస్తాము.

## గిరిజన ప్రాంతాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లు

ప్రశ్న నెం॥ 145 (2385)

శ్రీ కె.ఆర్. ఆమోస్ (అసెంబ్లి);

గౌ. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) గిరిజన ప్రాంతాలలో పని చేస్తున్న నైవాసిక పాఠశాలలు ఎన్ని ఉన్నాయి, వివిధ విభాగాలలో బడి మానేసిన వారి రేటు ఎంత;
ఆ) ఈ బడి మానేసిన వారి రేటును తగ్గించడానికి తీసుకున్న చర్యలేమిటి;
ఇ) బడి మానేసిన వారి రేటును తగ్గించడానికి అన్ని ఐటిడిఏ మండలాలలో నైవాసిక పాఠశాలలను ప్రారంభించడానికి ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు):

అ ) ఎపిటిడబ్ల్యుఆర్ఇఐ సొసైటీ గురుకులం నియంత్రణ క్రింద గిరిజన ప్రాంతాలలో 51 నైవాసిక పాఠశాలలు పని చేస్తున్నాయి బడి మానేసిన వారి రేటు స్వల్పంగా ఉంది.
ఆ) బడి మానివేసే విద్యార్థుల రేటును తగ్గించడానికి గ్రామ గిరిజన అభివృద్ధి సంఘాల ద్వారా తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రోత్సహించడం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడం, బడి మానేసిన విద్యార్థుల కోసం బ్రిడ్జి పాఠశాలలను, కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేయడం
ఇ) లేదండి.

శ్రీ కె. ఆర్. ఆమోస్॥ జవాబు చెప్పారు. ప్రశ్నలు ఏమీ లేవు.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) ॥ పిల్లలకు సంబంధించి శారీరక బలహీనతల వల్ల డ్రాపౌట్స్ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాదు, కరీంనగర్) ॥ ఈ ఐటిడిఏ., రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెన్స్ కొరత ఉంది. దానిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) ॥ వరంగల్ జిల్లాలో బ్రిడ్జ్ స్కూల్‌లో శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ చూపించేది ఒక రకంగా ఉంటే, అటెండెన్స్ ఒక రకంగా ఉంటుంది. ఈ విధంగా ప్రభుత్వ ఫండ్స్ దుర్వినియోగమవుతున్నాయి.

బ్రిడ్జ్ స్కూల్స్ స్వచ్ఛంధ సంస్థలకు ఇవ్వడం వల్ల మెయిన్‌టెనెన్స్ అబ్జర్వేషన్ లేకుండా ఉంది. బ్రిడ్జ్ స్కూల్స్ విషయంలో కంప్లయింట్స్ వచ్చాయి. రెక్టిఫై చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ పి. బాలరాజుః చుక్కా రామయ్యగారు అడిగిన ప్రశ్నకు వారికి ప్రత్యేకమైన పోషకాహారం ఇచ్చి చేయడం జరుగుతుంది. ఎక్కడయితే ఈ పిటిజి పాఠశాలలు ఉన్నాయో మిగతా పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల మాదిరిగా కాకుండా అదనపు సౌకర్యాలు కల్పించి విద్యను కల్పిస్తున్నాము. మోహన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఈ పాఠ శాలలన్నింటిలో ప్రభుత్వపరంగా డిఎస్‌సి రిక్రూట్‌మెంట్ ద్వారా పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది . మిగతా చోట్ల అవసరం ఉన్న మేరకు తాత్కాలిక పద్ధతి మీద వారిని రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతుంది. పద్మావతి గారు అడిగారు. ఇప్పటివరకూ ప్రభుత్వం దృష్టికి అటువంటి కంప్లయింట్ రాలేదు. అటువంటిది ఉంటే తప్ప కుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పుల్లా పద్మావతిః నేను ఈ విషయాన్ని వ్రాతపూర్వకంగా కలెక్టర్‌గారికి ఇచ్చాను. 70 మంది ఉన్నా రని స్కూల్‌లో అటెండెన్స్‌లో ఉంది. కానీ మూడు, నాలుగు సార్లు నేను స్వయంగా ఇన్‌స్పెక్ట్ చేశాను. 30 మంది కూడా ఉండడం లేదు. ప్రతీ స్కూల్‌లో ఇలా ఉంటే మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా నష్టం జరుగుతోంది. ఒకసారి ఈ విషయంలో ఆలోచించి తగు శ్రద్ధ వహించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజుః ఎక్కడ స్వచ్ఛంధ సంస్థలు ఉన్నాయో అక్కడ వాటి ద్వారా నడుపుతున్నాము. కలెక్టర్ గారికి అక్కడ కంప్లయింట్ ఇచ్చామని గౌరవసభ్యులు చెప్పారు. తప్పకుండా దానిని తెప్పించుకొని ఎక్కడయితే అవకతవకలు జరిగాయో పరిశీలించి అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాము.

## <u>బియ్యం ధర పెరుగుదల</u>

ప్రశ్న నెం: 146 (2655)

శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు), శ్రీమతి నన్నపనేని రాజకుమారి(అసెంబ్లి) ;

గౌ. ఆహార పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఇటీవలి రోదులలో బియ్యం ధర విపరీతంగా పెరిగిపోయిన విషయం వాస్తవమేనా;
ఆ) రాష్ట్రంలో లెవీ బియ్యం సేకరణ కోసం ఏవేని లక్ష్యాలను నిర్ధారించారా;
ఇ) అయితే, సెకరించిన బియ్యం పరిమాణం ఎంత;
ఈ)గత ఒక సంవంత్సరంలో విజిలెన్సు అధికారులు స్వాధీన పరుచుకున్న అక్రమ బియ్యం నిల్వల పరిమాణం ఎంత;
ఉ) గత అయిదు సంవత్సరాలలో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు అనుమతించిన బియ్యం వివరాలను సంవత్సరంవారీగా తెలియజేస్తారా;

ఊ) అక్రమ రవాణా, అక్రమ నిల్వలను నిరోధించడం ద్వారా మార్కెట్లో బియ్యం ధరలను తగ్గించడానికి తీసు కుంటున్న చర్యలేమిటి?

ఆహార పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జె. కృష్ణారావు)

అ ) అవునండి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంపిక చేయదగు మేలురకం బియ్యం ధరలలో పెరుగుదల ఉంది.

ఆ) అవునండి

ఇ) కెఎంఎస్ 2008-09లో 19.8.09 తేదీనాటికి 50,77,920 మెట్రిక్ టన్నుల ముడి బియ్యం, 26,47,589 మెట్రిక్ టన్నులఉప్పు బియ్యం మొత్తం 77,25,509 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లు లెవీ క్రింద సేకరించడ మయింది.

ఈ) నిఘా, అమలు అధికారులు 2008 ఆగస్టు నుండి 2009 జూలై వరకూ రూ.199.43 కోట్ల విలువ గల 9829 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ) 2004-05 నుండి 2006-07 వరకు గల సంవత్సరాలలో బియ్యం ఎగుమతికి పర్మిట్ పద్ధతి లేదు. అందువల్ల ఖచ్చితమైన పరిమాణాలు అందుబాటులో లేవు. పర్మిట్ పద్ధతిని అమలులోకి తెచ్చిన తరువాత ఉప్పుడు బియ్యంతోపాటు దిగువ పేర్కొన్న ఎంపిక చేయదగని బియ్యం రకాల పరిమిణాలను రాష్ట్రం వెలుప లకు పంపేందుకు అనుమతించడమైనది

| సంవత్సరం | పరిమాణం (టన్నులలో ) |
|---|---|
| 2007-08 | 5,29,360 |
| 2008-09<br>(31.7.09 వరకు) | 4,25,794 |

ఊ) (1) వరిధాన్యం, బియ్యం నిల్వలను వెలుపలికి తీయడినికి మిల్లర్లు, వర్తకులపై తనిఖీలను చేయడం జరుగుతున్నది.

(2) వరి ధాన్యాన్ని, బియ్యాన్ని అనధికారికంగా తరలించడంపై నిఘాను తీవ్రతరం చేయడం జరుగుతున్నది.

3) మొత్తం నిల్వలో ఎంపిక చేయదగు మేలురకం బియ్యం నిల్వ పరిమితిని 5 శాతంలేదా 1800 మెట్రిక్ టన్నులు ఈ రెండిటిలో ఏది తక్కువైతే ఆ మేరకు నిర్ణయించడమయింది.

4) బహిరంగ మార్కెట్లో బియ్యం లభ్యతను పెంచడం కోసం స్వాధీనం చేసుకున్న స్టాకులను తాత్కాలికంగా విక్రయించడం జరుగుతున్నది.

5) కిలోకి 20 రూపాయల వంతున ఎంపిక చేయదగు మేలురకం బియ్యాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేయడమవుతున్నది.

MR.CHAIRMAN: We have got short discussion on this subject. After Question Hour it is coming. After tea break we can take it up. సప్లిమెంటరీ అడిగితే కష్టము. I want this matter to go on record and it has come on record. After tea break we can take up.

శ్రీ దాడి వీరభద్రరావుః ఇప్పుడు నేను అడుగుతాను. అప్పుడు మా సభ్యులు అడుగుతారు. నేను రెండు సప్లిమెంటరీలు మాత్రమే అడుగుతాను. మళ్లీ క్లారిఫికేషన్‌కి ఇబ్బంది. తరువాత సమాధానం రాదు. సమయం ఉండదు.

మిస్టర్ ఛైర్మన్ ః క్లారిఫికేషన్ అయితే టైమ్ అవుతుంది. I will allow every one.

ఉ. 11.00

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ఇప్పుడూ.. లెవీ 77 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లెవీ సేకరించినట్లుగా చెప్పారు. ఒరిజినల్‌గా లెవీ సేకరించడానికి ఎంత టార్గెట్ పెట్టుకున్నారు? దానికి మించి, సుమారుగా 25 లక్షలు లెవీ చేసినట్లుగా మాకు అర్థం అవుతుంది. అలా చేయడం వల్ల బజారులో, మార్కెట్‌లో ఇంక బియ్యం ఎక్కడ వుంటాయి? అది ఇతర రాష్ట్రాల నుంచేదో తెచ్చుకుంటే బాగుంటుంది గాని, వున్న రాష్ట్రాల నుంచే లెవీని పెంచి, మొత్తం అంతా తీసుకుంటే ఇంక మార్కెట్‌లోకి వచ్చేటువంటి పరిస్థితి ఏమాత్రం వుంటుంది చెప్పాలి. That is number one. రెండు.. 25 వేల టన్నుల బియ్యాన్ని ఒక రెండు కంపెనీలకు భారత్ ఎక్స్‌పోర్టర్స్‌కి, వెంకటాచలపతి రైస్ మిల్ ఇద్దరికీ ఎగుమతికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆ పర్మిషన్ ఇచ్చేటప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ గ్రెయిన్స్ యాక్టు క్రింద పర్మిషన్ మంజూరు చేయాలి. కేంద్రం ఇచ్చిందనుకోండి, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వాలి. అటువంటప్పుడు, మీరు ఆ ఎక్స్‌పోర్ట్‌ని ఎందుకు ఆపలేదు? దాని వల్ల కూడా ఈ స్కేర్సిటీ వచ్చే పరిస్థితి ఏర్పడింది. తరువాత బియ్యం అంతా కూడా చెన్నైకి వెళ్లిపోతున్నాయి., అక్కడ స్టాక్స్ జరుగుతున్నాయి. అది మొన్న మీ క్యాబినెట్ దృష్టికి కూడా రావడం జరిగింది. దాని మీద ఏవిధమైన చర్యలు తీసుకున్నారనేటువంటిది కావాలి. ముఖ్యమంత్రి గారు అన్నారు. సుమారు 28 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మార్కెట్‌లో నిలవుండి పోయినట్లుగా నాకు తెలుస్తోంది, దాని మీద మీరు వెలికితీయండి అని ముఖ్యమంత్రి గారు అన్నప్పటికీ కూడా, కేవలం మీరు ఎంత తీసుకున్నారండి? రూ. 199 కోట్ల విలువైనటువంటివి తీసుకున్నారు. అంటే రూ. 10 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే మీరు ఇంతవరకు స్వాధీనం చేసుకున్నారు. అంటే విజిలెన్స్ దాడులన్నీ కూడా కేవలం ఏదో నామమాత్రంగా జరుగుతున్నాయే తప్ప, చిత్తశుద్ధితో జరుగుతున్నట్లుగా మాకేం కనపడటం లేదు. అందుచేత ఈ ఎక్స్‌పోర్ట్స్‌ని ఆపడానికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు? మిగిలినటువంటి, ఈ రాష్ట్రంలో వున్నటువంటి బియ్యం నిల్వలను బయటకి తీసుకునివచ్చి ప్రజలకు అందించడానికి, రేట్లు తగ్గించడానికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

మిస్టర్ ఛైర్మన్ ః మినిస్టర్ గారూ..

శ్రీ జె. కృష్ణారావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, లెవీ టార్గెట్ కంటే, ఎక్కువ సేకరించినట్లుగా చెబుతున్నారు, అది వాస్తవం కాదు. 2007-08 సంవత్సరానికి సంబంధించి 70 లక్షల 44 వేల టన్నులు టార్గెట్ వుంటే, 70 లక్షల టన్నులే సేకరించడం జరిగింది. అట్లాగే, 2008-09 కి సంబంధించి, 80 లక్షల టన్నుల టార్గెట్ వుంటే, తేదీ 19.08.2009 నాటికి, అంటే గత నాలుగు రోజుల క్రితం వరకు, 77 లక్షల 25 వేల టన్నులు మాత్రమే సేకరించడం జరిగింది. అంటే లెవీ టార్గెట్ ఫిక్స్ చేసినదానికంటే, తక్కువ సేకరణ చేయడం జరిగింది. లెవీ కంటే

ఎక్కువ అనే క్వశ్చన్ does not arise. రెండవది మీరు అడిగినటువంటిది. ఎక్స్‌పోర్ట్స్‌కి సంబంధించి Bharath Exports and othersకి సంబంధించి ఎక్స్‌పోర్ట్ పర్మిషన్ ఇచ్చినట్లు చెబుతున్నారు, ఇది వాస్తవం కాదు. రెండవసారి, అధికారంలోకి రాకముందు అంటే మేము చార్జ్ తీసుకోకముందు, భారత్ ఎక్స్‌పోర్ట్స్ అనే కంపెనీకి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ ఇచ్చింది. పర్మిట్ ఇచ్చిన తరువాత కూడా, ఆ సంబంధిత కంపెనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని పర్మిషన్ ఇవ్వమని అడగడం జరిగింది. దానికి పర్మిషన్ ఇవ్వలేదు, రిజెక్ట్ చేయడం జరిగింది. దానిపైన వాళ్లు హైకోర్టుకి వెళ్లారు. హైకోర్టులో కేసు ఫైల్ చేసి, ఒక ఆర్డర్ తెచ్చుకున్నారు. అప్పుడు, డిపార్టుమెంట్‌కి సంబంధించి ఇంకొక అడిషనల్ పర్మిషన్ రావాల్సిన అవసరం వుంది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి అని చెప్పారు. అది తెచ్చుకున్న తరువాత, again they went to the High Court. They brought Contempt Order against the Department Officials. In spite of getting the Contempt Order వున్నటువంటి సూపర్ ఫైన్ వెరైటీ రైస్ అనేది ఒకవైపున పెరుగుతూ వుంటే, how can we export? So, In spite of గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన తరువాత కూడా, in spite of getting Contempt Order, still we did not allow them to export. దానికి మా డిపార్టుమెంట్ విజిలెన్స్ అధికారులతో వాస్తవంగా ఏముందో తెలుసుకోండని చెప్పి, ఆ మిల్లుకి సంబంధించి రెయిడ్లు జరిగిన తరువాత, ఆ రెయిడ్లో వాళ్లు కోర్టుకు సబ్‌మిట్ చేసిన దానికి, వాస్తవ పరిస్థితులకు భిన్నంగా వున్న దానికి ఆ మిల్లును సీజ్ చేయడం జరిగింది. Then they came down and they have withdrawn. వాళ్లు టోటల్‌గా ఆ కంటెంప్ట్ ఆర్డర్‌ను వాలంటరీగా విత్‌డ్రా చేసుకున్నారు. సబ్సీక్వెంట్‌గా అసలు మాకు ఎక్స్‌పోర్టు అక్కర్లేదు, అసలు మేము ఈ రాష్ట్రంలో మిల్లులనే ఎత్తేస్తాం, కనీసం లోకల్‌గా అమ్ముకోవడానికైనా పర్మిషన్ ఇవ్వండి అంటే కూడా ఈనాటికి కూడా వాస్తవంగా పర్మిషన్ ఇవ్వలేదు. అంటే, కనీసం లోకల్‌గా అమ్మడానికి మనం పర్మిషన్ ఇవ్వాలన్నా కూడా, as per the Government of India rules ఒకసారి 100 శాతం ఇ.ఓ. ఇచ్చిన తరువాత we do not have the power to allow into the market. That is the status as far as export is concerned. ఇంకొకటి, ఏ కంపెనీకి కూడా ఎక్స్‌పోర్ట్‌కి ఇవ్వలేదు. ఎక్స్‌పోర్టు కాదు గదా, ఇతర దేశాలకు.. even within the country కూడా, ఇతర రాష్ట్రాలకు కూడా, మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఏదైతే మనకు సూపర్ ఫైన్ వెరైటీ రైస్ రేట్లు కొంచెం అధికంగా వున్నాయో, అటువంటి వెరైటీస్‌కి ఇతర రాష్ట్రాలకు కూడా పర్మిట్‌లు ఇవ్వడం లేదు. We are not allowing that kind of varieties either by Road or by Train. అంటే ఈ రాష్ట్ర ప్రజానీకానికి మనకు సూపర్ ఫైన్ వెరైటీలకు సంబంధించి కొన్ని ఇబ్బందికర పరిస్థితులేవైతే వున్నాయో, దాన్ని ప్రొటెక్ట్ చేయడం కొరకే we are exercising every precaution. మీరు చెన్నై అన్నారు. ఒకవైపు మనం పర్మిషన్సే ఇవ్వనప్పుడు, చెన్నై అనే ఇష్యూనే రాదు. చెన్నైలో అక్కడ నిలువ చేసుకున్నారనేటువంటిది.. may be Tamil Nadu Government production అయి వుండవచ్చు. They might have stored. కానీ, మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు, we are not allowing and we are taking every precaution. ఆ బార్డర్ దాటి పోకుండా వుండడం కొరకే, ఈ కౌంటర్ చెక్స్ పెట్టడం జరిగింది. ఎంటైర్ స్టేట్‌లో ఒక నలభై వెహికిల్స్ ప్రొవైడ్ చేసి, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ వాళ్లకు ఎంట్రస్ట్ చేయడం జరిగింది. So, we are not allowing even the illegal transportation. ఇది కూడా వాస్తవం కాదు. విజిలెన్స్ అన్నారు. విజిలెన్స్‌కు సంబంధించి కూడా గత సంవత్సరం అంటే 2008 సంవత్సరానికి సంబంధించి, సంవత్సరం మొత్తం కలిపి సుమారుగా రూ.199 కోట్లు విలువైన ఈ ఫుడ్ ప్రొడక్ట్సుని ముఖ్యంగా రైస్‌ని సీజ్ చేయడం జరిగింది. కానీ, ఈ సంవత్సరం కేవలం జనవరి నుంచి ఈనాటి వరకు అంటే ఎనిమిది మాసాల్లో, మూడు మాసాలు ఎలక్షన్లకు డైవర్ట్ చేసి, స్పెసిఫిక్‌గా లాస్ట్ మూడు, నాలుగు నెలల్లోనే మేజర్‌గా క్వాంటిటీస్ ఇష్యూ చేసినటువంటిది, number of raids increase చేసి, రూ. 235 కోట్ల విలువైన స్టాక్సును సీజ్ చేయడం జరిగింది. ఇంకా టోల్‌ఫ్రీ నెంబర్లను కూడా యాక్టివేట్ చేయడం జరిగింది. We are also introducing additional Toll free numbers. We

are trying to give wide publicity. ఎక్కడైతే ఈ యొక్క ఇల్లీగల్ హోర్డింగ్స్ గాని, ఇల్లీగల్ స్టాక్స్ వున్నాయో వాటిని బయటకు తీసుకురావడం జరుగుతుంది. We are exercising every precaution.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : చిత్తూరు జిల్లాలో మద్రాసుకి పోవడానికి ఎన్ని అక్రమ దార్లు వున్నాయి, ఎన్ని చోట్ల చెక్ పోస్టులు పెడుతున్నారు?

శ్రీ జె. కృష్ణారావు : మనకు వున్నటువంటి విజిలెన్స్ వ్యవస్థను పూర్తిగా ఉపయోగించుకుంటున్నాం. ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫీషియల్స్‌ను ఉపయోగించుకుంటున్నాం. మొత్తం గ్రూపులుగా చేస్తున్నాం. In addition to this we are trying to increase the number. దీంతోబాటు we are also trying to get best type of technology in the World. మనం even అంటే running vehicles లో కూడా మనం పోతే, స్కానింగ్ సిస్టం కూడా తేవడానికి we are working on how best we can control ఈ అక్రమ రవాణా నిలిపివేయడానికొరకు, ఎన్ని మార్గాలుంటే, అన్ని మార్గాల్లో ప్రయత్నం చేస్తాము. Both by using technology and strengthening the vigilance system even in ట్రాన్స్‌ఫర్ పాలసీలో కూడా సీఎం గారికి ఫైల్ మూవ్ చేయడం జరిగింది. ఈ ట్రాన్స్‌ఫర్ పాలసీలో కూడా ఎక్కడైనా లోయర్ స్టేజ్‌లో గాని, మిడిల్ స్టేజ్‌లో గాని అఫీషియల్స్ కూడా ఎక్కడైనా కొల్యూడ్ అయ్యే పరిస్థితి వుంటే కూడా, వాళ్లను depending upon the progress linked, తరువాత ఈ దాడుల్లో పట్టుకున్నటువంటి వాళ్లకు ఇన్సెంటివ్స్ ఇచ్చే పద్ధతి గాని, లేకపోతే ప్రాపర్‌గా ఎఫెక్టివ్ ఫంక్షనింగ్ కొరకు ఎక్కడైతే పనిచేయడం లేదో, సపోజ్ విజిలెన్స్ దాడుల ద్వారా ఎక్కడైనా మనకు దొరికినట్లైతే, రెగ్యులర్‌గా వున్న స్టాఫ్ ఆ పని ఎందుకు చేయలేదు, So we have to take initiative action against those people. We are trying in all angles.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మద్రాసు వెళ్లడానికి అనేక రకాలైనటువంటి దారులున్నాయి. అక్రమ రవాణా జరుగుతుంది కాబట్టే అక్కడ ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన ట్రేడర్స్ అందరూ కూడా ఈ బియ్యం రవాణా చేసి, అక్కడ హాయిగా స్టాక్ చేసుకుంటున్నారు. అక్కడ పర్మిట్స్ అలౌడ్ కాబట్టి, అక్కడ చేయడమనేటువంటిది జరుగుతుంది. దాని మీద అక్రమ రవాణాని ఆపడానికి ఏవో టోల్‌గేట్స్ ఇవన్నీ వున్నాయి కానీ, టోల్‌గేట్స్ సక్రమంగా పనిచేయవు. చెక్ పోస్టులు ఇవన్నీ కూడా సక్రమంగా పనిచేస్తే ఇవన్నీ ఏనాడో ఆగిపోయి వుండేవి. అవి ఆగలేదు. ఏది ఏమైనా కూడా ఈ వైఫల్యాల వల్ల మొత్తం మీద బియ్యం రేట్లు ఇవాళ్టికి కూడా కంట్రోల్ చేయలేకపోయిందీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం కంట్రోల్ చేయలేకపోయిందని అలా చెబుతూనే వుంటున్నారు, కంట్రోల్ చేస్తామంటూనే వుంటున్నారు, ఈనాటికి కూడా కంట్రోల్ చేయలేకపోయారు, విఫలమైపోయారు. పైగా ఇవాళ దొడ్డు బియ్యాన్ని, రాగి సంకటిని, గుత్తి వంకాయని తినండని ముఖ్యమంత్రి గారు అనేటువంటి పరిస్థితి ఇవాళ రావడం జరిగింది. ఎందుకంటే, చెయ్యలేక. అందుచేత, దీనిమీద ఏమైనా చట్టాన్ని తీసుకుని వస్తారా? ఈ దొడ్డు బియ్యం, రాగి సంకటి, గుత్తి వంకాయని మాత్రమే తినాలని ఏదైనా ఒక చట్టాన్ని తీసుకురావడానికి ఏదైనా ప్రతిపాదన చేస్తున్నారా చెప్పండి.

ఉ. 11.10

శ్రీ బి. చంగల్‌రాయుడు (అసెంబ్లి) : నేను నిద్రపోనూ.. మిమ్మల్ని నిద్రపోనివ్వనూ.. అని చట్టం ఏమైనా తీసుకువచ్చారా?

(ఈ సందర్భంలొ గౌరవ అధికార పక్ష సభ్యులు " అప్పుడు యోగా చేయమన్నారు" అని అంటూ.. సభకు అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇప్పుడు వాస్తవంగా మద్రాస్ కానివ్వండి, కర్నాటక కానివ్వండి, మహారాష్ట్ర కానివ్వండి, మన పొరుగున ఉన్న మూడు రాష్ట్రాలలో కూడా మనకంటే బియ్యం ధరలు చాలా హెచ్చుగా ఉన్నాయనేటువంటి సత్యాన్ని బహుశా గుర్తిస్తున్నారని అనుకుంటున్నాను. నిన్నటివరకు కొంతమంది మాట్లాడుతున్నారు. మద్రాసులో మనకంటే తక్కువున్నాయి, కర్నాటకలో తక్కువున్నాయి, మనది ఇంత పంట పండించే రాష్ట్రం, రేట్లు పెరగడం ఏమిటీ.. అన్నారు. నేను ఒకటే మనవిచేస్తున్నాను. సాధ్యమైనటువంటి అన్ని మార్గాలను కూడా కట్టుదిట్టం చేస్తున్నాం. ఒకటి, రెగ్యులర్ చెక్‌పోస్టులున్నాయి ఆ చెక్‌పోస్టులను స్ట్రెంతెన్ చేసి, ఫ్రీక్వెంట్‌గా చెక్‌పోస్ట్‌ల మీద కూడా పోయి, చూచి వాళ్ల ప్రవర్తన ఎలా ఉందనేది కూడా చూసే ప్రయత్నం చేస్తున్నాం. అది చాలదనీ.. మామూలుగా బోర్డర్ చెక్‌పోస్ట్‌కి పైన హన్రెడ్ కిలోమీటర్ల వరకు నెల్లూరు ఏరియాలో different country routs ఉన్నాయో, ఆ కంట్రీ రూట్స్‌ను కంట్రోల్ చేయడానికి, ప్రతి కంట్రీ రూట్ దగ్గర ఒక చెక్‌పోస్ట్ పెట్టి, 15 మంది సిబ్బందిని పెట్టడం సాధ్యం కాదు కాబట్టి, కృష్ణారావుగారు కూడా చెప్పారు. 40 వెహికల్స్ ప్రత్యేకంగా విజిలెన్స్ వాళ్లకిచ్చి, మీరు ఈ కంట్రీ రూట్స్‌ను కూడా వాచ్ చేయండంటున్నాం. అలాగే, కర్నాటక బోర్డర్లో ఉన్న ప్రాంతంలో కానివ్వండి, మహారాష్ట్ర కానివ్వండి, వెళ్లనివ్వకుండా ప్రయత్నం చేస్తున్నాం. అయితే వెళ్లడం లేదా అంటే వీటన్నింటినీ కూడా తట్టుకొనీ.. ఉదాహరణకు లారీలో మద్రాసు తీసుకువెళ్లాలంటే ఒక బస్తాకి రూ.50 ఖర్చువుతుందనుకుందాం. మనం పెట్టిన రిస్ట్రిక్షన్స్ వీటినన్నింటి వల్ల మరొక రూ.50 లో లేకపోతే రూ.100 లో వాడు అదనంగా అక్రమంగా డబ్బు ఖర్చుపెట్టి, ఆఫీసర్లను లోబరుచుకొని, ఏదో దొంగ మార్గాలను వెతుక్కొని తీసుకువెళ్లాలి. అంత రిస్క్ ఎప్పుడు చేస్తాడు? ఇంత రిస్క్ చేసి, ఈ రిస్కులో సరుకు దొరికితే సరుకు సీజ్ అవుతుంది. క్యారీ చేసే వెహికల్ సీజ్ అవుతుంది. దీని వల్ల పెద్ద నష్టం వస్తుంది. అంటే ఈ కరప్ట్ ప్రాక్టీసెస్‌లో పడ్డవాళ్లు అక్రమ రవాణాదారులెవరైతే ఉన్నారో వాళ్లు అక్కడున్నటువంటి మోస్ట్ ఎట్రాక్టీవ్ ప్రైసెస్‌ని దృష్టిలో పెట్టుకొని, ఈ పనులు చేస్తారు గాని, మనకు ఉన్నట్లుగానే అక్కడ కూడా ధరలుంటే, మనకంటే పది రూపాయలుంటే ఏ ఒక్కడు కూడా వెళ్లడు. కనుక మనం అర్థంచేసుకోవాల్సింది, ఈ రాష్ట్రంలో ఏ రకానికి ప్రత్యేకమైన డిమాండ్ పెరిగింది, గౌరవ సభ్యులందరికీ తెలుసు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నామన్ క్లేచర్ ఉంది. వాళ్లు వెనుకటి రోజుల్లో number of grades ఉండేవి. ఇప్పుడు అట్లా లేదు, కామన్ గ్రేడ్, ఫైన్ గ్రేడ్ అని ఉన్నది. ఇప్పుడు సూపర్ ఫైన్ అని మనం మామూలుగా వాడే బియ్యం, బీపీటీ కానివ్వండీ.. సోనామసూరి కానివ్వండీ.. ఇంకేవో నంబర్లున్నాయి నాకు సరిగ్గా తెలియదు. ఇవన్నీ కూడా కలిపి ఒకటే బ్రాకెట్లో ఫైన్ అని ఉంటుంది. దాని ప్రొక్యూర్‌మెంట్ రేటు మొన్నటివరకు రూ.930 ప్యాడీకి ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.980 చేసింది, అంటే ఇదివరలో రూ.50 బోనస్ ఇచ్చారు, అ బోనస్‌ని తీసివేసి వందలో రూ.50 పెంచారు. ఇవన్నీ కూడా ఈ సన్న రకాలలో కొన్ని ప్రిఫర్డ్ వెరైటీసు వాటికి మార్కెట్లో ధరుంది. ఉదాహరణకి మామూలుగా ఈ బీపీటీ అనో.. సోనామసూరి అనో.. ఏవైతే వెరైటీలున్నాయో.. అవి రూ.930 క్వింటాల్‌కి కొనవలసివస్తే, 75 కేజీల బ్యాగ్‌ని రూ.12 వందలు, రూ.13 వందలు, రూ.14 వందలకు కూడా కొంటున్నారు. మేం రైస్ మిల్లర్స్‌ని కూడా చాలాసార్లు హెచ్చరించి ఊరుకున్నాం. మీరు రైతుకి దుర్మార్గం చేయకుండా, అన్యాయం చేయకుండా, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కచ్చితంగా ఇచ్చితీరాలి. ఎక్కడైనా ఇవ్వనట్లుగా ఉంటే చర్య తీసుకుంటున్నాం. కాని అంతకుమించి మీ అంతట మీరే కొన్ని తక్కువగా పండే వెరైటీస్, ఈ ప్రిఫర్డ్ వెరైటీస్‌లో కూడా బీపీటీ అనే దానికున్న గుణమేమిటంటే, పంట తీపిగా ఉంటుందట.. అందువల్ల, త్వరగా pest attack అవుతుంది. రెండు, డ్యూరేషన్ ఆఫ్ ది క్రాప్ ఎక్కువ అది. మూడు ఈల్డ్ తక్కువ. అందువల్ల మొన్నటివరకు అది ఎవ్వరు వేసేవాళ్లు కాదు. ఇప్పుడు అమ్మ

త్సర్లో బాసుమతీ.. అంటే పంజాబ్‌లో బాసుమతి బియ్యం ఉన్నాయి. మనందరికీ తెలుసు మనం చిన్నతనం నుంచి కూడా.. అందరం బాసుమతి వాడుతున్నామా! బాసుమతి రైస్ ఎదో సంపన్న వర్గాలవారో.. లేదు ఏ నిజాం ప్రభువో.. లేకపోతే పెద్దపెద్ద రాజులో.. భూస్వాములో వాడుకునేవాళ్లు. ఇవ్వాళ బాసుమతి అందరం వాడుదామనంటే దొరికేది కాదు. ఇక్కడ ప్రత్యేకంగా మన దగ్గర నాలుగైదు జిల్లాల్లో మాత్రమే పండేటువంటి ప్రిఫర్డ్ వెరైటీస్‌కి ఇవ్వాళ ధర, ఇదంతా కూడా గోల అంతవరకే.. సార్.. గవర్నమెంట్ ఏమి చేస్తుంది, జిల్లా కలెక్టర్లకు చెప్పి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్‌కి చెప్పి, మీరు ఈ ప్రిఫర్డ్ వెరైటీ అనే పేరుతో.. మీ ఇష్టం వచ్చినట్లుగా దోపిడీ చేస్తున్నారు. మేం అంగీకరించం అని.. నాకు subject to correction రాష్ట్రం మొత్తం మీద కూడా ఒక 980 షాపులు జాయింట్ కలెక్టర్లు, వీళ్లు కూర్చొని పెట్టారు. ఈ 980 నోటిఫైడ్ షాపులలో, అది రైతు బాజారు కావచ్చు, మార్కెట్ యార్డ్ కావచ్చు, మరొక సెంటర్ కావచ్చు. అక్కడ ఈ ప్రిఫర్డ్ వెరైటీ కూడా రూ.26 లకో, సారీ.. రూ.20 లకి అమ్మిస్తున్నారు. మిగిలినవి, ఇప్పుడు దాడి వీరభద్రరావుగారు దొడ్డూ.. దొడ్డూ అంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : నేను అనలేదు సార్.. సిఎం గారు అంటున్నారు.

శ్రీ కె.రోశయ్య : సిఎం గారు అన్న మాటే మీరు రిపీట్ చేస్తున్నారు. దొడ్డూ, దొడ్డూ, అంటే.. అవి అసలు నిజంగా ఫైన్ వెరైటీ క్రింద ఉన్నటువంటివే, ఫైన్ వెరైటీ క్రింద నామన్ కల్చర్ ఉండీ.. ఈ బీపీటీ రేటు ఏదైతే ఉందో, అదే రేటు ఎంఎస్‌పీ ఉన్న ధాన్యం రకాలు చాలా ఉన్నాయి. వాటిని ఇవ్వాళ తీసుకునే వాళ్లు లేరు. ఇవ్వాళ్ల రాష్ట్రంలో పరిస్థితి ఏమిటంటే, రైస్ మిల్స్‌లో రమారమీ ఏడు లక్షలు, ఎనిమిది లక్షల టన్నుల వరకూ.. బాయిల్డ్ రైస్ ఉన్నాయి. గవర్నమెంట్ విధానం వల్ల టైటెన్ చేసి పర్మిట్లు ఇవ్వనందువల్ల వాళ్లకు ఎలిజిబులిటీ ఉన్నా కూడా పర్మిషన్ ఇవ్వనందువల్ల వాళ్లేమంటున్నారూ.. సార్.. ఈ స్టాక్ గనుక మేం డిస్పోజ్ చేయలేకపోతే.. అక్టోబర్ ఎండింగ్ వచ్చేటప్పటికి క్రొత్త ధాన్యం వస్తుంది. ఆనాడు మేం ఖరీదు చేయగలిగే పరిస్థితి ఉండదు. రెండు కారణాలు, మా డబ్బంతా ఈ స్టాక్స్ మీద లాక్-అప్ అయివుంది. రెండు గోడౌన్స్ అన్ని ఆక్యుపై అయిఉన్నాయి. మేం హెల్ప్‌లెస్‌గా ఉంటే, ఆ రోజున మీరు మమ్ములను ఎం.ఎస్.పి పెట్టి కొంటారా కొనరా అని వెంటపడితే కష్టమండీ, మీరు ఏదో ఒకటి ఆలోచించండీ అని అంటున్నారు. సిఎం గారు పదే పదే సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌ను చూసేదానికి ఒక ఎంగ్ డైనమిక్‌గా ఉన్నటువంటి కృష్ణారావు గారు ఉన్నప్పటికీ కూడా.. సిఎం గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, శరద్ పవార్ గారితో ఇప్పటికీ రెండు మూడు సార్లు ఫోన్‌లో మాట్లాడారు.. రెండు మూడు ఉత్తరాలు రాశారు.. వారికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు మామూలుగా వాళ్లకున్నటువంటి లెవీ స్టాక్ కంటే కూడా..

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ పొగాకు యాదగిరి గారు "క్వశ్చన్ అవర్ టైం అయిపోతుంది సార్" అంటూ సభకు అంతరాయం కలిగించారు.)

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమ అనుమతి తీసుకున్నాను. గౌరవనీయులైన సభ్యులందరూ కూడా అనుమతిస్తారనే ఉద్దేశంతో చెబుతున్నానుగాని లేకపోతే నేను ఇక్కడ ఉపన్యాసం చెప్పడానికి వచ్చిన వాడిని కాదు. ఎందుకంటే, ఇది మామూలుగా మన వాడకం కూడా మారింది. సార్ తమకు కూడా తెలుసు, ఒకప్పుడు పల్లెటూళ్లలో, దంచిన బియ్యం తినేవాళ్లం.

మిస్టర్ ఛైర్మన్ : మొన్న మోహన్ రెడ్డి గారు అన్నారు, సార్.. మూడు గంటల వరకు కదల కుండా కూర్చుంటారు అసలు టీ కూడా త్రాగరూ.. ఏమిటి అన్నారు. వాస్తవం చెప్పమంటారా? నేను మా ఇంటిలో రోజూ జొన్నరొట్టె, రాగిగంజి, గుత్తి వంకాయ కూర తిని వస్తున్నాను.

(సభలో నవ్వులు)

ఇక్కడ నుండి నా వెంబడి వచ్చిన చాలా మంది సభ్యులు చూశారు. అందులో ఐరన్ ఉంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ ప్రిఫర్డ్ వెరైటీ స్టాక్స్ ఇప్పటివరకు మనం నోటిఫై చేసిన సుమారు 980 షాపుల ద్వారా 60 వేల టన్నుల బియ్యం అందించాం. కాస్త కూస్త కాదు, 60 వేల టన్నులు అందించాం. మామూలుగా ఈ 980 షాప్స్‌లో ఎవైల్యబుల్‌గా పెట్టి రూ.20 చొప్పున బజార్లో రూ.26, రూ.30, కొన్ని సూపర్ బజార్లలో రూ.35 అమ్ముతున్నాయి కొన్ని.. వాటి బ్రాండ్ల పేర్లు చెప్పను. ఏదో వారు చెబుతున్నారు. ఫ్రెష్ అనీ.. మోర్ అనీ.. హెరిటేజ్ అనీ.. ఇట్లాంటి వాటిలో కేజీ రూ.35, రూ.36 అమ్ముతున్నారు.

ఉ.11.20

అధ్యక్షా, బియ్యం ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని హెరిటేజ్ ఎం.డీ గారిని అడిగితే, "మేము ధాన్యాన్ని మార్కెట్‌లో ఎక్కువ రేటు పెట్టి కొంటున్నాం కాబట్టి బియ్యం కూడా ఎక్కువ రేటుకు అమ్ముతున్నాం. ఎక్కువ రేటుకు కొనమని ఎవరిని ఒత్తిడి చేయడం లేదు. కావాలంటే కొనుక్కోమంటున్నాం" అని చెప్పినట్లు తెలిసింది. కనుక వారి గురించే ఇప్పుడు నేను ప్రత్యేకంగా చెప్పడం లేదు. మార్కెట్‌లో ఈ పర్టిక్యులర్ వెరైటీకి కొరత ఉండడం, రెండోది డిమాండ్ విపరీతంగా పెరగడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. మిగిలిన రకాల బియ్యం పరిస్థితి ఎలా ఉందంటే, వీటిని కొనే వాళ్లే లేరు. ఈరోజు రాష్ట్రంలో ఎగుమతులకు పర్మిట్ ఉన్నవాళ్లను ఎవరైనా సరే అయ్యా, మీకు కిలో 16 రూపాయల చొప్పున కామన్ రైస్ ఎన్ని లారీలు కావాలంటే అన్ని లారీలు ఇస్తామని చెప్పినా కొనే వాళ్లు లేరు. కామన్ రైస్ అనేది తరతరాలుగా మనం తినడానికి అలవాటు పడిన ఆహార ధాన్యాలే కాని కొత్తగా వచ్చినవి ఏమీ కాదు. కాకపోతే, పరిశోధనల ఫలితంగా ఇప్పుడు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. ఇప్పుడు మనం వాడే సోనా మసూరి, బీపీటీ పేర్లతో చలామణి అవుతున్న రకాలన్నీ పరిశోధనల ఫలితంగా వచ్చినవే తప్ప మరొకటి కాదు. బహుశా నాగేశ్వరరావు గారికి తెలుసో, తెలియదో కాని, రామయ్య గారికి, నారాయణరావు గారికి బాగా గుర్తు ఉండే ఉంటుంది. పాత రోజుల్లో అక్కుళ్లు, కుసుమ అనే పేర్లుండేవి. ఈ పేర్లు ఇప్పుడు ఎవరికైనా తెలుసా? అధ్యక్షా, మీ అనుమతితో రెండు, మూడు నిమిషాలు మాట్లాడతాను. నేను పల్లెటూరి నుండి వచ్చిన వాడిని. మా నాన్న గారు బ్రతికున్నంత వరకు కూడా ఒక రెండు ఎకరాలలో కెమికల్ ఫెర్టిలైజర్స్ వాడకుండా కేవలం పశువుల ఎరువులను వాడడం ద్వారా మాత్రమే అక్కుళ్లు అనే ధాన్యాన్ని పండించే వారు. అవి తీసుకువచ్చి ఇంటి ముందు నేల పాతరలో పోసి 6 నెలల వరకు ఉంచేవారు. తరువాత బయటకు తీసి బస్తాలలో నింపి నిల్వపెట్టేవారు. తరువాత నెలకు ఒక బస్తా చొప్పున పైన ఎర్ర పొట్టు పోకుండా దంపించే వారు. గింజ ఏమో తెల్లగా ఉంటుంది. ఎర్రపొట్టులో బలముంటుందని అది మాత్రం పోకుండా దంపించేవాళ్లు. మా చిన్న తనంలో ప్రత్యేకంగా వాటిని తినే వాళ్లం. ఇప్పుడు రోలు, రోకలి, తిరగలి అంటే అవి ఎలా ఉంటాయని అడుగుతున్నారు. ఇప్పుడు మనమంతా మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్‌లో ఉండటం మొదలు పెట్టాం కాబట్టి రోలు లేదు, రోకలి లేదు, తిరగలి లేదు.

(నవ్వులు)

ఇప్పుడు ఆహారధాన్యాల వాడుక విధానంలో మార్పు వచ్చింది. నేను కాని, ముఖ్యమంత్రి కాని, ప్రభుత్వం కాని ప్రజలెవరూ పేదరికంలో ఉండాలని, దొడ్డు బియ్యం తినాలని కోరుకోవడం లేదు. ముఖ్యమంత్రి గారు చెప్పింది 'నేను ప్రతిరోజు రాగి సంకట తింటున్నాను కాబట్టే మీరు చెప్పినట్లుగా బలంగా ఉండకలుగుతున్నాను అని'. రాగి సంకటి అంటే ప్రతివారు అలుసుగా మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో కొన్ని చోట్ల రాయలసీమ రుచులు అని హోటళ్లు పెడితే జనం క్యూలో నిలబడుతున్నారు. పెద్ద, పెద్ద క్యూలు ఉంటున్నాయి. కార్లన్నీ అక్కడికే వెళ్లుతున్నాయి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : రోశయ్య గారూ, మీరు ఎప్పుడు వెళ్లుతున్నారో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు దొడ్డు బియ్యం తినమంటున్నారు లేకపోతే వంకాయలు తినమంటున్నారని అపహాస్యం చేయనక్కర లేదు. దొడ్డు బియ్యం ఆరోగ్యకరమని ఈ ప్రభుత్వం చట్టం ఏమీ తీసుకురావడం లేదు. ఇష్టం వచ్చిన బియ్యాన్ని తినండని స్వేచ్ఛనిస్తున్నాం. మార్కెట్‌లో లభ్యమయ్యే స్టాక్స్‌ను ఇస్తున్నాం. మార్కెట్‌లో లభ్యత తక్కువగా ఉండి, ధరలు పెరిగే రకాలకు సంబంధించి ధరలను అదుపుచేసేదానికి 980 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి వాటిలో కిలో రూ.20ల చొప్పున ఇప్పిస్తున్నాం. ఇటువంటి స్టాల్‌ను సెక్రటేరియట్‌లో కూడా ఏర్పాటుచేశాం. మిగతా బియ్యం రకాలకు అసలు ఆఫ్-టేకే లేదు. కిలో రూ.16, 18లు చొప్పున ఉన్న ఫైన్ రకాలను తీసుకోమంటే ఎవరూ ముందుకు రావడం లేదు. మార్కెట్‌లో ఎక్కువ ధర ఉన్నది కాబట్టి మాకు ఈ పర్టిక్యులర్ వెరైటీ మాత్రమే కావాలంటున్నారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని అర్థం చేసుకోవాలని ఈ సందర్భంలో అందరికి మనవి చేస్తున్నాను. కొత్త పంటలు రాబోతున్నాయి కాబట్టి ఇప్పుడున్న నిల్వలను బయట రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి అనుమతులు ఇద్దామనుకుంటే, మొన్నటి వరకు ట్రైన్ ర్యాక్స్ ద్వారానే అనుమతి ఇచ్చారు. ఆ ర్యాక్‌ను కూడా నింపేటప్పుడు ఆర్డీవో లెవల్ ఆఫీసర్ వెళ్లి ఇవి ''రా'' రైస్ కాదని, ''బాయల్డ్ రైస్'' మాత్రమే అని సర్టిఫై చేయాలి. అలా కండిషన్ పెట్టడం వల్ల ఎగుమతి దార్లకు రైల్వే ర్యాక్స్ దొరకడం లేనందున బియ్యం బయట రాష్ట్రాలకు పోవడం లేదు. చిన్న చిన్న వాళ్లకేమో రైల్వే ర్యాక్స్ ద్వారా తీసుకువెళ్లే కెపాసిటీ లేదు. ఇతర రాష్ట్రాలలో కూడా ఈ బియ్యం కొనే వాళ్లు లేకుండా ఉన్నారు. ఈ విధంగా ప్రాక్టికల్‌గా ఉంటే, వాళ్ల దగ్గరన్న స్టాక్స్ ఎలా లిక్విడేట్ కావాలని ఆలోచిస్తున్నాం. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా గోడౌన్లలో ఉన్న స్టాక్స్‌ను ఖాళీ చేయించడానికి కేంద్రమంత్రి శరత్‌పవార్ గారితో సీఎం గారు పదే, పదే మాట్లాడి ఒత్తిడి చేసినందువల్ల అప్పుడప్పుడు రెండు, మూడు లక్షల టన్నుల బియ్యాన్ని బయట రాష్ట్రాలకు పంపుతున్నారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్ ద్వారా దాదాపు మూడున్నర లక్షల టన్నుల 'రా' బియ్యాన్ని నెలకు మనం వాడుకుంటున్నాం. అవి పోను ఒక్కొక్కసారి మూడు, నాలుగు లక్షల టన్నుల బియ్యాన్ని బయట రాష్ట్రాలకు పంపుతున్నారు. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారితో ప్రభుత్వం కాన్‌స్టెంట్ టచ్‌లో ఉంది. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారితో కొత్త స్టాక్స్ రాబోతున్నాయి కాబట్టి అవసరమైన గోడౌన్లను ఉంచుకోమని చెపుతున్నాం. అలాగే , మిల్లర్ల దగ్గరున్న స్టాక్స్ గురించి కూడా ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉంది. దీని మీద పెద్దలు నలుగురిని పిలిచి పరిస్థితి ఇలా ఉందని వివరించి, ఈ పరిస్థితిలో ఏమి చేయాలనే దాని మీద సలహాలను కూడా తీసుకోవాలని అనుకున్నాం. ఏదేమైనా సరే, మన రాష్ట్రంలో బియ్యానికి కొరత లేదు. కామన్ రైస్‌కు, ఫైన్ రైస్‌కు ధర పెరగలేదు. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి ధరకే దొరకుతున్నాయి. ఒక్క ప్రిఫర్డ్ రైస్ ధర మాత్రం పెరిగిన మాట వాస్తవం. తెలిసినా, తెలియక పోయినా అందరం బిపిటీలు, సోనా మసూరి, బాసుమతి రకాలు కావాలంటే పరిస్థితి ఎట్లా ఉంటుంది? బహుశా ఇప్పుడు బాసుమతి రకం కిలో రూ.50లు ఉందేమో నాకు తెలియదు. రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొరత లేదని స్పష్టం చేస్తున్నాను. దేశం మొత్తం మీద ఆహార ధాన్యాల కొరత వస్తోందని ఊహిస్తూ, ఫుడ్ షార్టేజ్ ఉంటుందని కేంద్ర

ప్రభుత్వం చాలా స్టెప్స్ తీసుకుంటున్నది. అదృష్ట వశాత్తు దేశంలో ఉన్నటువంటి కొరతను కొంత వరకు తీర్చగల దశలో మన రాష్ట్రం ఉంది. రాష్ట్ర రైతాంగం కష్టపడి పంట పండిస్తున్నారు కాబట్టి వారికి గిట్టుబాటు ధర ఇవ్వవలసిన అవసరముంది. మనమే ఒకవైపు ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతున్నాం. మరొప్రక్క ధరలు తగ్గాలని గగ్గోలు పెడుతున్నాం. ఈ రెండు పొసిగేవి కాదు. Stocks are available in plenty. ప్రొపోర్షనేట్‌గా ధాన్యానికి, బియ్యానికి రేటు పెరుగుతోంది. ఏమైనా సరే, రాష్ట్రంలో స్టాక్స్ చాలా బాగా ఉన్నాయి. ఒక్క సూపర్‌ఫైన్ ధాన్యానికి తప్ప మరో రకమైన ధాన్యానికి కొరత లేదు. చైర్మన్ గారు కూడా రాగి సంకటి తిని రాబట్టే ఈ విధంగా కూర్చోకలుగుతున్నామన్నారు. అందువల్ల, వీరభద్రరావు గారిని ప్రత్యేకంగా కోరేదేమిటంటే, ముఖ్యమంత్రి గారు అన్నట్లు దొడ్డు బియ్యం అనే మాటను అపహాస్యం చేయవలసిన పని లేదు. దాని సరైన భావనను తీసుకోకలిగినటువంటి వాళ్లు తీసుకోండి. లేనటువంటి వాళ్లు వదిలి పెట్టండి. మేము ఈ దొడ్డు బియ్యం తినం, పుట్టుకతోనే బీపీటీలు తినడం మొదలుపెట్టాం, మా తాత, ముత్తాతలు కూడా బీపీటీలే వాడే వారంటే వాడనివ్వమనండి. ఎవరు కాదంటారు? మా ఇంట్లో బాసుమతి బియ్యాన్నే వాడతామంటారు. అది వారి ఇష్టం.

ఇది ఎలా ఉందంటే, ఒకాయన మా ఇంట్లో గోడలు కట్టడానికి గోతులు త్రవ్వుతుంటే వైర్లు దొరికాయి కాబట్టి మా తాత, ముత్తాతలు అంతా టెలిఫోన్ వాడి ఉంటారంటే, పక్క ఇంటి అతను మా ఇంట్లో గోడలు కట్టడానికి గోతులు త్రవ్వుతుంటే ఏమి బయటపడలేదు కాబట్టి మా తాత, ముత్తాతలు వైర్‌లెస్ టెలిఫోన్లు వాడి ఉంటారు అని చెప్పడం జరిగింది.

(నవ్వులు)

అందువల్ల, ఫలానా రకం వాడటం తప్పు అని కాని, వాడ వద్దని కాని అనడం లేదు. ఇక్కడున్న వారంతా రెండు, మూడు ఎకరాల పొలం ఉన్న వాళ్లే. నేను కూడా రైతుగా ఉన్న వాడినే. రైతు అల్టిమేట్‌గా ఆలోచించేది ఏమిటంటే ఏ రకం విత్తనం వేస్తే ఎక్కువ పంట పండుతుందనీ, మొత్తం మీద పంట ఎంత వస్తుందనీ..

శ్రీ పి. యాదగిరి (అసెంబ్లి) : అధ్యక్షా, రోశయ్య గారూ, అపహాస్యం చేయవద్దని అంటూనే అపహాస్యం చేస్తున్నారు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, రోశయ్య గారి సంభాషణలో వ్యంగం ఎక్కువ కనపడుతోంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను వాస్తవాలు చెప్పడానికి వ్యంగంగా కాకుండా ఏడుస్తూ చెప్పాలా? లేదూ ముఖం మాడ్చుకొని చెప్పాలా?

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, మేము చెప్పింది కూడా అపహాస్యం కాదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ప్రతిపక్ష సభ్యులను ఏమీ అనలేదు. ఒక్క మాట కూడా అనలేదు. చాలా గౌరవంగా మాట్లాడుతున్నాను.

(నవ్వులు)

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, రోశయ్య గారు ఎవ్వరిని అన్నారు?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఎవ్వరిని అనలేదు. అలాంటి అపోహలు వద్దు అన్నాను. పొరపాటున కూడా ఎవరినీ ఏమీ అనలేదు. అపోజిషన్ లీడర్ గారు ముఖ్యమంత్రి గారు అలా అన్నారంటే వారికైనా, వీరికైనా ఎవరి మీద ఆంక్షలు లేవని అన్నాను. ఎవరి ఇష్టానుసారం వారు తినవచ్చు. ఇక్కడున్న వారిలో కొందరు శాఖాహారులు, కొందరు మాంసాహారులు ఉన్నారు. నాన్-వెజ్ బలంగా ఉంటుందని యాదగిరి నాకు చెపితే ఇప్పుడు నేను తినడం నేర్చుకోగలనా?

(నవ్వులు)

ఉ. 11.30

శ్రీ దాడి వీరభద్రరావు : కన్యాశుల్కం నాటకంలో సన్నివేశం ఉంది. ఒక సన్యాసి గురించి చెబుతూ ఈయనకు రెండువందల సంవత్సరాలు అని అంటే అందుకు మరో సన్యాసి నా వయసు అయిదువేల సంవత్సరాలు, రెండువందల సంవత్సరాలు బ్రతికిన వాళ్లను నేనెక్కడా చూడలేదు అన్నాడట. అలా ఉంది రోశయ్య గారి వ్యవహారం. సాధారణ బియ్యాన్ని ప్రజలకు అందించడంలో ఈ ప్రభుత్వం విఫలమయింది. ప్రజలు దొడ్డుబియ్యం తినవచ్చు, మరొకటి తినవచ్చు అని సూచిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన అరవై ఏళ్ల సంవత్సరముల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వారు రాష్ట్ర ప్రజలు ఏమి తినాలో సూచించే స్థాయికి తీసుకువచ్చారు.

(ప్రతిపక్ష సభ్యులు షేమ్ షేమ్ అనసాగారు)

నేను తమ ద్వారా మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే ఒకసారి మనమందరం కలిసి తనిఖీ చేద్దాం. సాధారణ బియ్యమే రూ. 25, రూ. 30వరకు మార్కెట్‌లో అమ్ముతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తాను. 1985వ సంవత్సరం ముందు విశాఖపట్టణం జిల్లాలోని బుచ్చయ్య పేట మొత్తం మండలంలోని ప్రజలు రాగులు, సజ్జలు మాత్రమే భోజనం చేసేవారు. శ్రీ ఎన్.టి. రామారావుగారు వచ్చిన తరువాత వారు బియ్యం తినడం మొదలు పెట్టారు. వారు బియ్యం వండుకొని తినడం 1985లో ప్రారంభించామని చెపుతుంటారు. ఈ రోజు కాలం మారింది. గతంలో రాగులు, సజ్జలు తినేవారు. ఈ రోజు జనరేషన్ మరిపోయింది. ప్రజలు బియ్యం తినడానికి అలవాటుపడ్డారు. కాబట్టి మంచి బియ్యాన్ని అందించడానికి ప్రభుత్వం తగు ప్రయత్నం చెయ్యాలి. దానికి మీరు ఎక్స్‌పోర్టులు, చెక్‌పోస్టులలో తనిఖీ పెట్టామని అన్నారు. వాటిని మేము విశ్వసించము. అవన్నీ నిజంగా జరిగితే ధరలు కంట్రోల్ అయి ఉండేవి. అందుచేత వీటన్నింటినీ పరిశీలించడానికి హౌస్ కమిటీని వేస్తారా? రేట్లు పెరగడంవల్ల ప్రజలు ఎంత బాధపడుతున్నారో చూపిస్తాము.

శ్రీ జె . కృష్ణారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు ధరలు పెరగడానికి కారణం అక్రమ రవాణా, అక్రమ స్టోరేజి అని మాట్లాడుతున్నారు. It is only one of the factors. అన్ని కారణాలలో అది ఒకటి మాత్రమే.ఇతర కారణాలను మరచిపోతున్నారు. దయచేసి సభ్యులను అర్థం చేసుకోమని కోరుతున్నాను. ఒకప్పుడు రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పర్మిట్ సిస్టమ్ ఉండేది. భారతప్రభుత్వం దేశం మొత్తాన్ని సింగిల్ ఫుడ్ జోన్‌గా చేయడం జరిగింది. ఒక పారిశ్రామికవేత్త, వ్యాపారవేత్త తను ఉత్పత్తి చేసుకున్న వస్తువులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకున్నప్పుడు, ఆరుగాలం కష్టపడ్డ రైతు మాత్రం ఇతర రాష్ట్రాలకు ఎందుకు ఎక్స్‌పోర్టు చెయ్యకూడదనే ఉద్దేశంతో ఈ సింగిల్ ఫుడ్ జోన్ సిస్టమ్‌ను పెట్టడం జరిగింది. That is also one of the reasons. రెండవది ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి కార్యక్రమాలు మరియు ఇతర కార్యక్రమాలను చేపట్టడం ద్వారా the purchasing power has also gone up. పెద్దలు చెప్పినట్లుగా certain percentage to the conversion ఒకటి. డిమాండ్ పెరిగిన కారణంగా అందుకు proportionate గా ఉత్పత్తి లేకపోవడం వల్ల ఈ

సమస్య వచ్చింది. అసలు ఎందుకీ లావు బియ్యాన్ని పండించాలి, రైతులను ఒప్పించి మొత్తం సన్న రకాలు పండిస్తే అయిపోతుంది కదా అనేటువంటి అభిప్రాయం కొందరు వెలిబుచ్చారు. ఒకవేళ అదేగనక చేస్తే మనకు సంవత్సరానికి రెండు కోట్ల జనాభా పెరుగుతోంది. సన్న బియ్యం అయిన సోనామసూరి, బిపిటి వంటి రకాలు పండించడానికి ఒక మాసం అధికంగా పడుతుంది. ప్రొడక్షన్‌లో 25 శాతం తగ్గుతుంది. అంటే ఓవర్‌ఆల్ ప్రొడక్షన్‌లో 25శాతం గ్రైన్స్ తగ్గిపోతాయి. గౌరవ పెద్దలు సైంటిస్ట్‌లు శ్రీ ఎమ్.వి. రావుగారు ఇక్కడ ఉన్నారు వారి సూచనలను కోరుతున్నాము. ప్రభుత్వానికి ప్రజలను ఇబ్బంది పెట్టాలని ఎప్పటికి లేదు. ముఖ్యమంత్రిగారు దొడ్డు బియ్యం తినమన్నారు అంటున్నారు ఒక విషయాన్ని interpretation లో నాలుగు రకాలుగా చెప్పవచ్చు. గతంలో ఏ వెరైటీ అయినా పాలిషింగ్ సిస్టమ్‌వల్ల నష్టం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. గతంలో హిందూ పేపర్లో ఒక ఆర్టికల్ వచ్చింది. "Link between rice intake and diabetes found. Unlike hand pounding, polishing of rice removes brans that contains fiber, protein and Vitamin B complex. Sir every tenth participant of 2001-02 Phase.....

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

MR. CHAIRMAN: I am not allowing anybody. I have given 35 minutes.

శ్రీ దాడి వీరభద్రరావు : పర్చేజింగ్ కెపాసిటీ పెరిగింది కాబట్టి రేట్లు పెరిగితే తప్పు లేదని మంత్రిగారు సమర్థించుకుంటున్నారు. ధరల పెరుగుదలను నియంత్రించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. ప్రజలందరికీ మామూలు బియ్యాన్ని సరసమైన ధరలకు అందించలేక దొడ్డు బియ్యాన్ని తినమనే సంకేతాన్ని ఇచ్చిన ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

MR. CHAIRMAN: I am not allowing Minister also. There are four questions pending. Please sit down....I have to adjust other business also. You have to bear with me....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) గౌరవ సభ్యులు వాకౌట్ చెయ్యడానికి చెప్పినటువంటి కారణాలు అర్థరహితము. సార్, వారు చదువరులు, మంచి పరిజ్ఞానం కలవారు కాబట్టి ఈ రాష్ట్రంలో కావలసినంత బియ్యం నిల్వలు ఉన్నాయని చెబితే అర్థం చేసుకుంటారని అనుకున్నాను. కానీ, వారి ధ్యేయం అదికాదు. ప్రభుత్వం వైఫల్యం చెందింది అంటున్నారు. రెండునెలల పది రోజులైంది, మీరు దిగండి మేము ఎక్కుతాము అంటున్నారు. అయిదేళ్లకొకసారి ఎన్నికలు వస్తాయి, అంతకాలం ఓపిక పట్టేటట్లు లేరు.

(సభలో నవ్వులు)

డే వన్ నుండి కూడా వారికి ప్రజలు తిరస్కరించారనే మాట అర్థం కావడం లేదు. వాళ్లకు ఎంతసేపు కాంగ్రెస్ పార్టీ వారిని ప్రజలు గెలిపించారు, మమ్మల్ని ఎందుకు ఓడించారనే మాట తెలియడం లేదని వాళ్ల నాయకుడు అంటున్నారట. మేము గనక సమర్థ రహితంగా వ్యవహరిస్తే ప్రజలు అల్టిమేట్‌గా తీర్పునిస్తారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఈ ప్రభుత్వం పనిచేస్తుంది.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

ఉ. 11.40

ఇంతకు ముందు సభ్యులు శ్రీ ఎన్. టి.రామారావుగారు వచ్చి 1985లో బియ్యం తినడం నేర్పించారని అన్నారు. నాకు తెలిసి రామారావుగారు 1983లో వచ్చారు. మరి ఆ రెండు సంవత్సరాలు సభ్యులు మరిచిపోయి ఉండవచ్చు. రామారావుగారు వచ్చి నేర్పించి ఉండవచ్చు నేను కాదనడం లేదు. వారి నియోజకవర్గంలో ఏదో రెండు ఊళ్ళలో ధాన్యం తినడం కానీ, బియ్యం తినడం కానీ తెలియదుట. వారి పాలనలో ఆ ప్రాంతం ఎంత దురదృష్టమైనది.

## గుంటూరులో నర్సింగ్ కళాశాల స్థాపన

ప్రశ్న నెం. 147 (2907)

సర్వశ్రీ డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు), కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు):

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గుంటూరులో ఒక ప్రభుత్వ నర్సింగ్ డిగ్రీ కళాశాలను ఆరంభించే ప్రతిపాదన ఏదైనా ఉందా;
ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా ఆరంభిస్తారు?

వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి):

అ) ఆ) గుంటూరులోని నర్సింగ్ పాఠశాలను నర్సింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, నర్సింగ్ పాఠశాలని, కళాశాలగా అభివృద్ధిచేసేటటువంటి ప్రతిపాదన పరిశీలనలో ఉందని చెప్పారు. నర్సింగ్ పాఠశాలని కంటిన్యూ చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. నర్సింగ్ పాఠశాలలో జిఎన్ఎం కోర్సు చదివే వారు ఎక్కువ మంది ప్రాక్టికల్ ట్రైనింగ్‌గా హాస్పిటల్స్‌లో అన్ని వార్డులలో పనిచేస్తుంటారు, అందులో 1,177బెడ్స్ ఉనాయి. అందువలన నర్సింగ్ పాఠశాలను కొనసాగిస్తూ, నర్సింగ్ కళాశాలను వచ్చే సంవత్సరమునుండయినా ప్రారంభించమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, గుంటూరు నగరంలో నర్సింగ్ డిగ్రీ కళాశాల పెట్టాలని 2008 జనవరిలో ప్రతిపాదన జరిగిన మాట వాస్తవమేనా? అదే సమయంలో ప్రతిపాదనలు జరిగితే, తిరుపతిలో కళాశాల ఏర్పాటు చేశారు, గుంటూరులో ప్రారంభించకపోవడానికి కారణాలేమిటి? మీ ద్వారా మంత్రిగారిని అడిగేది పాఠశాల కంటిన్యూ చేస్తూ, కళాశాలను కూడా ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, నర్సింగ్ కళాశాలలకు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ వారు స్కూల్స్‌ని అప్‌గ్రేడ్ కాలేజీగా చేయమని గైడ్‌లైన్స్ ఇచ్చారు. దానిని దృష్టిలో పెట్టుకుని వరంగల్, కర్నూలు, తిరుపతి మూడు జిల్లాలో చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం గుంటూరు చేస్తాము. గౌరవ సభ్యులడిగినట్లుగా పాఠశాల, కళాశాల ఉండాలని అన్నారు. పాఠశాలనే, కళాశాలగా మార్చాలని గైడ్‌లైన్స్ వచ్చాయి. తప్పనిసరిగా ఇండియన్ నర్సింగ్ కళాశాల వారి ప్రకారం ప్రస్తుతం ఉన్నటువంటి నర్సింగ్ పాఠశాలలని కళాశాలగా అప్‌గ్రేడ్ చేయుటకు అభ్యంతరం లేదు.

డా. రాయపాటి శ్రీనివాస్ :- అధ్యక్షా, ఆ కళాశాలలో జిఎన్ఎం కోర్సు కంటిన్యూ అవుతుందా, లేదా?

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, ఆ కళాశాలలో జిఎన్ఎం కోర్సు కంటిన్యూ అవుతుంది. నర్సింగ్ స్కూళ్ళను కాలేజీలుగా చెయ్యాలని ఉంది. గైడ్ లైన్స్‌లో ఆవిధంగానే ఉంది.

## జి.హెచ్.ఎం.సి. పరిధిలోకి రోడ్ల విస్తరణ

ప్రశ్న నెం. 148 (2705)

సర్వశ్రీ పొగాకు యాదగిరి, అరికెల నర్సారెడ్డి (నిజామాబాదు), శ్రీమతి నన్నపనేని రాజకుమారి;

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ ప్రాంతంలోని రోడ్లను వెడల్పు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ప్రతిపాదించిన కొత్త ఫ్లై-ఓవర్లతో సహా అంచనా వ్యయం, పనిదశ, అంచనా వేసిన పరిహారం వివరాలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం. రామనారాయణ రెడ్డి) :

అ) అవునండీ.

ఆ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను రూ.500.00 కోట్ల అంచనా వ్యయంతో 82 రోడ్లను వెడల్పు చేసే పనులను చేపట్టింది. దాదాపు 60 శాతం రోడ్డు వెడల్పు చేసే పనులు పూర్తయ్యాయి. అంచనా వేసిన నష్టపరిహారం సుమారు రూ.250.00 కోట్లు. హైదరాబాదులోని ట్రాఫిక్ పోలీసు శాఖ గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్‌లో 27 కొత్త ఫ్లై ఓవర్లను నిర్మించాలని సూచించింది. సాధ్యాసాధ్యతలను అధ్యయనం చేసిన తరువాత వాటిని చేపట్టడమవుతుంది.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు పరిధిలో 82 రోడ్ల వెడల్పు విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. అందులో 500కోట్ల రూపాయలు కేటాయించామని, నష్టపరిహారం క్రింద రూ.250 కోట్లు కేటాయించామన్నారు, ఇది ఎక్కడా జరగలేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన 82 రోడ్లు పని

ఎక్కడా ప్రారంభం కాలేదు, ఇందులో ఓల్డ్ సిటీ కూడా ఉన్నది. ఇందులో ఏమి పనులు తీసుకున్నారో చెప్పమని మంత్రిగారిని అడుగుతున్నాను. పాతబస్తీలో ఒక్క రోడ్డు పని కూడా చేపట్టలేదు. ఓల్డ్ సిటీ, చార్మినారు వద్ద కొంత భాగం సుందరీకరణకోసం వదిలివేయమన్నారు, అది కూడా జరగలేదు. ఫ్లై ఓవర్ల గురించి మాట్లాడితే 27 ఫ్లై ఓవర్లు అన్నారు. ప్రధాన కూడళ్ళలో ఖైరతాబాదులో, దిల్‌షుక్ నగర్‌లో ఫ్లై ఓవర్‌ని ఏర్పాటు చేయమని అడిగితే, వీటి ప్రస్థావనే లేదు. అధ్యక్షా, నగరంలో ఫ్లై ఓవర్లు ఏయే ప్రాంతాలలో చేపడుతున్నారు, ఆ 82 రోడ్ల గురించిన వివరాలను తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, 82 రోడ్ల పేర్లు చెప్పమన్నారు, జాబితా ఇవ్వమన్నారు, తమరి ద్వారా పంపిస్తాను. 82 రోడ్లలో 19 రోడ్లు 39 కి.మీ. పొడవున ఇప్పటికే పూర్తి చేశాము, ఇందుకు రూ.461 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. పూర్తి అయిన 19 రోడ్లలో 7 రోడ్లు ఓల్డ్ సిటీలో ఉన్నాయి, ఆ వివరాలను కూడా అందజేస్తాను. గౌరవ సభ్యులు ఫ్లై ఓవర్ల గురించి అడిగారు. వాటి గురించి చెబితే సభ్యులు బాధపడతారేమోనని ఆలోచన ఉంది. ఎందుకంటే, కౌన్సిల్, అసెంబ్లీ గేట్లు దాటి ముందుకు వెడితే రవీంద్రభారతి దాటిన తరువాత ఒక ఫ్లై ఓవర్ ఉంది. చాలా కాలం నేను శాసన సభ్యుడిగా ఉండి, ఈ ఫ్లై ఓవర్ ఎప్పుడు పూర్తి అవుతుంది, దీని పైన వెళ్ళే భాగ్యం నాకు ఎప్పుడు కలుగుతుందా అని ఎదురుచూసేవాడిని. బహుశా 1997వ సంవత్సరంలో సెక్రటేరియట్ ముందు తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌ను ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్‌ని ఎక్కడ దించాలో తెలియక దాదాపు 8 సంవత్సరాలు వదిలేశారు. వదిలేస్తే ఈ ఫ్లై ఓవర్‌ని కట్టే కాంట్రాక్టరుకి దిక్కుతోచక దీనిని ఏమి చెయ్యాలి ప్రభూ అని ప్రభుత్వాన్ని అడిగితే, ప్రభుత్వం సమాధానం చెప్పలేని స్థితిలో ఉంటే, అతను ట్యాంకుబండులో దూకి ఆత్మహత్యచేసుకున్న పరిస్థితి ఉంది అధ్యక్షా.

శ్రీ పి. యాదగిరి : నేను వదిలేసిన ఫ్లై ఓవర్ల గురించి అడగలేదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, దానిని గురించి కూడా చెప్పాలి కదా. అంత ఓర్చుకోలేకపోతే ఎలా? అధ్యక్షా, ఆ కాలంలో ఎప్పుడు ఫ్లై ఓవర్లు ప్రారంభించినా, 4, 5 సంవత్సరాలు తక్కువ వాటిని పూర్తి చేసిన పరిస్థితులు లేవు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత 2005వ సంవత్సరంలో నల్గొండ క్రాస్ రోడ్డులో ఒక ఫ్లై ఓవర్‌ని ప్రారంభించి 2007వ సంవత్సరంలో పూర్తి చేయడం జరిగింది. చాంద్రాయణ గుట్టలో కూడా 2005వ సంవత్సరంలో ప్రారంభించి 2007లో పూర్తి చేశాం. 2005 చివరలో రాజీవ్‌గాంధీ స్టాట్యూ, పంజాగుట్ట జంక్షన్‌లో ప్రారంభించి 2008లో పూర్తి చేశాము.

ఉ. 11.50

శ్రీ పి. యాదగిరి : అది కూలిపోయింది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అది ఎప్పుడు కూలింది, దానికి కారణం ఎవరో మీకు తెలుసు. మీ నాయకుడు ఇప్పుడు ఆ ఫ్లై ఓవర్ మీద నుండి ప్రయణిస్తున్నాడా లేదా? ఒకసారి యాదగిరిని కూడా దాని మీద ప్రయాణం చేసి చూడమనండి.

అధ్యక్షా, గ్రీన్ ల్యాండ్స్ దగ్గర ఉన్న ఫ్లై ఓవర్ పని 2005 చివరలో ప్రారంభించి, ఈ సంవత్సరం మొదట్లో దాన్ని ప్రారంభించాము. సీతాఫల్‌మండి దగ్గర వాళ్లు 2000వ సం.లో ఫ్లై ఓవర్‌ను ప్రారంభించి, వదిలివేస్తే, మేము

వచ్చాక , 2009 లో దాన్ని పూర్తి చేశాము. జామై ఉస్మానియా దగ్గర ఆర్‌ఓబిను 2000 సం.లో వారు ప్రారంభించి, దాన్ని పూర్తి చేయడం చేత కాక, వదలివేస్తే, 2007 లో మేము పూర్తి చేశాము. అట్లాగే Parallel Bridge across River Musi near Muslim Jung Bridge 2003 లో దాన్ని ప్రారంభించి, ఎలా పూర్తి చేయాలో తెలియక, శంకుస్థాపన చేసి వదిలివేస్తే, 2009లో దాన్ని పూర్తి చేసి, గౌ.ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు దాన్ని ప్రారంభించిన పరిస్థితి ఉంది. అధ్యక్షా, ఈవేళ ఎన్ని ఫ్లై ఓవర్ల నిర్మాణం మొదలుపెట్టారు, ఎన్ని మొదలు కావలసి ఉంది అని అడిగారు. మొదలు పెట్టి, పూర్తి చేసినవి మాత్రమే నేను చెప్పాను. ఈరోజు మరికొన్ని పూర్తి చేసే పరిస్థితిలో ఉన్నాము. పి.వి. నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ హైవేను ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, భారతదేశంలోనే గుర్తింపదగిన విధంగా రూ. 600 కోట్లతో పనులు ప్రారంభించి, ఈ సంవత్సరం అక్టోబరు 2వ తేదీకల్లా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. అదే విధంగా హైటెక్ సిటీ దగ్గర ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని రూ. 22 కోట్ల 40 లక్ష తో 2009 నవంబర్ కల్లా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. లంగర్‌హౌజ్ దగ్గర రూ. 15 కోట్లతో 2009, నవంబర్ కల్లా ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. 2010 ఆగస్టు నాటికి మూసీ నది దగ్గర రేస్ కోర్సు సమీపంలో ఉన్న గోల్‌నాక బ్రిడ్జిని రూ. 6 కోట్ల 42 లక్షలతో పూర్తి చేయడానికి చాలా పెద్ద ఎత్తున పనులు చేస్తున్నాము. లకిడికాపూల్ వద్ద గల రెండు లేన్ల బ్రిడ్జిని నాలుగు లేన్లుగా మార్చడానికి రైల్వే మంత్రిత్వ శాఖతో చర్చలు జరుపుతున్నాము. దాని వల్ల ఆ బ్రిడ్జి మీద నుండి మరింత ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడానికి అవకాశం ఉంటుంది. గతంలో మోహన్‌రెడ్డిగారు ఖైరతాబాద్ జంక్షన్‌కు సంబంధించి అడిగారు. అయితే దానికి ప్రత్యామ్నాయంగా లకిడికాపూల్ బ్రిడ్జిని నాలుగు లేన్ల బ్రిడ్జిగా మార్చాలని ప్రతిపాదిస్తున్నాము. రైల్వే వారితో నెగోషియేన్స్ జరుగుతున్నాయి. అది కూడా ప్రారంభిస్తాము. తర్వాత కుకట్‌పల్లి వద్ద రూ. 24 కోట్ల 38 లక్షల వ్యయంతో మరొక ఆర్‌ఓబిను 2010 జనవరి కల్లా పూర్తి చేయడం జరుగుతుంది. అదే విధంగా సంజీవయ్య పార్కు వద్ద మరొక ఆర్‌ఓబి ను రూ. 25 కోట్లతో ప్రారంభించాము. త్వరలోనే ఆ పనులు కూడా పూర్తి చేసి, మేమే ప్రారంభించడం జరుగుతుంది. అదే విధంగా కందికల్ గేటు, ఉప్పుగూడ వద్ద చేపట్టిన పనులన్నింటిని పూర్తి చేయడం జరుగుతుంది. రాబోయే సంవత్సరంలోగా రూ. 737 కోట్లతో అన్ని ఫ్లై ఓవర్లు, ఆర్‌ఓబిలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు మొదలుపెట్టి, వారి చేతుల మీదగానే వాటిని ప్రారంభించడం జరుగుతుంది.

## స్వాతంత్ర్య సమరయోధులకు పింఛను పెంపుదల

Q No. 149 (2575)

SRI G. THIPPE SWAMY (ASSEMBLY), SRI KANDULA LAKSHMI DURGESH PRASAD

Will the Minister for Revenue, Relief, Rehabilitation and ULC be pleased to state:

a) whether there is any proposal to enhance the amount of pension to the Freedom Fighters in the State;
b) If so, the extent to which it will be enhanced;
c) whether there is any proposal to extend free travel facility form them in the State Road Transport Corporation Buses; and
d) If so, the details thereof?

MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND URBAN LAND CEILING (SRI DHARMANA PRASADA RAO):

a) No Sir.
b) Does not arise.
c) & d) : Freedom Fighters are already allowed to travel free in all APSRTC buses (except Volvo)

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిన సమరయోధులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. అయితే వారెవరికి సక్రమంగా పెన్షన్స్ రావడం లేదు. వారికి ఎప్పటిలోగా ఇస్తారు? అదే విధంగా చాలా మందికి ఈ రోజుకు కూడా హెల్త్ కార్డులు లేవు, ఇళ్లు లేవు. అదే విధంగా రైల్వే పాసులు ఇవ్వడం లేదు. రైల్వే పాసుల్ని ఎప్పటిలోగా ఇస్తారు? అదే విధంగా నకిలీ స్వాతంత్ర్య సమరయోధులు పెన్షన్స్ తీసుకుంటున్నారు. వాటిని ఎప్పటిలోగా రద్దు చేస్తారు? వీటన్నింటిని సరిదిద్దడానికి ఒక ప్రత్యేక కమిషనరేట్ ఏమైనా పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, పెన్షన్స్ అనేవి రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి రాష్ట్ర పెన్షన్స్ కాగా, రెండవది సెంట్రల్ పెన్షన్స్. రాష్ట్ర ప్రభుత్వం నుండి పెన్షన్స్ పొందుతున్న వారు 3789 మంది. వీరందరికీ ఆర్టీసు బస్సు పాసులు ఇవ్వడం జరుగుతోంది. అయితే రైల్వే పాసుల విషయం కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది. మనం ఇచ్చేది కాదు. అయితే భూ పంపిణీకి సంబంధించి from time to time మనం జి.ఓ.లు జారీ చేస్తున్నాము. ఏ జిల్లాలో ల్యాండ్ అవేలబుల్‌గా ఉంటుందో ఆ జిల్లాకు సంబంధించిన స్వాతంత్ర్య సమరయోధులకు భూమి ఇవ్వడం జరుగుతోంది. డ్రై ల్యాండ్ అయితే పది ఎకరాలు, వెట్ ల్యాండ్ అయితే అయిదు ఎకరాలు, రాయలసీమ వంటి ప్రాంతాల్లో అయితే పదిహేను ఎకరాల వరకు భూమిని పొందే సదుపాయం వారికి ఉంది. అదే విధంగా ఇళ్ల స్థలాలకు సంబంధించి 300 చ.గజాల వరకు ఇవ్వడానికి జి.ఓ. విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకు అర్హత గల స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పెన్షన్ల దరఖాస్తులేవీ పెండింగులో లేవు. ఎప్పటికప్పుడు క్లియర్ చేసి పంపిస్తున్నాము. ఒకవేళ పెండింగులో ఏవైనా ఉన్నట్లయితే, అవన్నీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నవే అయి ఉంటాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించి సెంట్రల్ పెన్షన్ కోసం పెండింగులో ఉండొచ్చు. దానికి సంబంధించి సమాచారం కోసం రెండు, మూడు సార్లు కేంద్రానికి వ్రాయడం జరిగింది. రాష్ట్ర పరిధిలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్స్‌కు సంబంధించి ఎప్పుడు దరఖాస్తులు వస్తే అప్పుడు ఇచ్చివేయడం జరుగుతోంది. ఇంకా మిగిలిన వారు ఎవరైనా ఉంటే, అర్హత కల్గిన వారికి తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1800 మంది స్వాతంత్ర్య సమరయోధులు రాష్ట్ర పెన్షన్‌ను పొందుతున్నారు.

## పిల్లలకోసం అత్యవసర వైద్య సేవలు

ప్రశ్న నంబరు 150 (2509)

శ్రీ చేరుపల్లి సీతారాములు;

గౌ. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో 842 చిన్న పిల్లల చికిత్స డాక్టర్ల పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి? ఎప్పటిలోగా వాటిని భర్తీ చేయడమవుతుంది;

(ఇ) అప్పుడే పుట్టిన పసికందుల కోసం 160 అత్యవసర వైద్య సేవా విభాగాలను ఆరంభించడానికి నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, సదరు సర్వీసును అమలు చేయకపోవడానికి గల కారణాలేమిటి ఎప్పటి లోగా దాన్ని పని చేయడం నారంభిస్తారు?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి. నాగేందర్) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, ఇందాక ఒక ప్రశ్నకు సంబంధించి మంత్రులు అవునండీ, కాదండీ అనే విధంగా జవాబులు చెప్పకుండా, ఒకేసారి డిటేల్డ్‌గా సమాధానాలు చెప్పమని దిలీప్‌కుమార్‌గారు అన్నారు కాబట్టి నేను డైరక్టుగా సప్లిమెంటర్సీకు సమాధానాలు చెపుతాను. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌కు సంబంధించి పిల్లల వైద్య విభాగంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీ కొరకు వైద్య విధాన పరిషత్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడమయింది. వారికి యు.జి.సి. స్కేళ్లు వర్తింపచేసే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నాము. వైద్య విధాన పరిషత్‌కు చెందిన హాస్పిటళ్లో పీడియాట్రిక్స్ విభాగానికి సంబంధించి 80 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ కొరకు 2007వ సం.లో ప్రకటన ఇవ్వడం జరిగింది. 2008వ సం.లో 40 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లను పీడియాట్రిక్స్ విభాగంలో భర్తీ చేయడం జరిగింది. మిగతా పోస్టులను త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుంది. ఏ హాస్పిటల్‌లో అయితే పీడియాట్రిషన్స్ లేరో అక్కడ చిన్న పిల్లలకు చికిత్స చేయడానికి స్థానికంగా ఉండే చిన్న పిల్లల వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలని అన్ని జిల్లాల హాస్పిటల్స్ కోఆర్డినేటర్స్‌ను కోరడం జరిగింది. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ పథకం కింద అన్ని జిల్లా హాస్పిటళ్లను, ఏరియా హాస్పిటళ్లను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ద్వారా 23 జిల్లా హాస్పిటళ్లో నాటల్, నియో నాటల్ విభాగాలను మరింత సదుపాయాలతో తీర్చిదిద్దడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. వీటి ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడానికి వీలవుతుంది. ప్రస్తుతం డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో వివిధ క్యాటగిరిలకు సంబంధించి 15 చిన్న పిల్లల డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసరు, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులు బోధనా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్నాయి. వీటిని సర్వీసులో ఉండి, పి.జి. చేస్తున్న డాక్టర్ల ద్వారా భర్తీ చేయడం జరుగుతుంది.

మ.12.00

ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రత్యేకంగా చిన్న పిల్లల విభాగం కలదు. వీటిలో మూడు యూనిట్లు, 90 పడకలు అందుబాటులో వున్నాయి. బోధనాసుపత్రులలో చిన్న పిల్లలు, అప్పుడే పుట్టిన పిల్లల ఆరోగ్యం విషయంలో తగు చికిత్సలు నిర్వహిస్తున్నాము. వైద్య కళాశాలకు అనుబంధంగా వున్న బోధనాసుపత్రులలో జబ్బు వచ్చిన అప్పుడే పుట్టిన పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోవడానికి ఎన్ఐసియులు కలవు. వీటికి ఎల్ 1, ఎల్ 2 విభాగాలలో అన్ని పరికరాలు అమర్చబడి, చికిత్స చేయబడుతున్నాయి.

ఫోటో తెరపీ యూనిట్, ఇన్‌ఫ్లుయంజా మానిటరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ వున్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా వున్న ఆసుపత్రులలో ఆధునిక పరికరాలతో పిల్లలకు వెంటిలేటర్లను అమర్చే సౌకర్యాల వంటివి అందుబాటులో వున్నాయని తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు చాలా వివరంగా చెప్పారు, వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. కాని విషయం ఏమిటంటే, నవజాతా సంరక్షణ కేంద్రాలు ఎన్ని వున్నాయి, అసలు పనిచేస్తున్నాయా లేదా? ఇంకొకటి, 2007-08లో కేంద్రం కేటాయించిన నిధులు ఖర్చు పెట్టకపోవడం నిజమా కాదా? దాని వల్ల ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం ఖర్చు పెట్టలేదు కాబట్టి ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తగ్గించిన మాట వాస్తవమా, కాదా ? అదే విధంగా కర్నాటక, తమిళనాడు కన్నా, మన రాష్ట్రంలో ఎక్కువ శిశు మరణాలు నమోదవుతున్నాయి. ప్రతి 1000 కి 53 మరణాలు నమోదవుతున్న మాట వాస్తవమేనా ? వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు ?

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, కేంద్రం నుంచి ఏవైతే నిధులు మనకు వస్తున్నాయో, వాటిని పూర్తిగా వినియోగించడానికి, ప్రత్యేకంగా శిశు మరణాలు సంభవించకుండా తీసుకునే జాగ్రత్తల విషయంలో కాని, ఇక్కడ వున్న బోధనాసుపత్రులలో కాని, ఇతర సంస్థలలోకాని, సోషల్ ఆర్గనైజేషన్స్ ద్వారా అవేర్‌నెస్ కలిగించడం జరుగుతున్నది. కేంద్రం నుంచి వచ్చే నిధులను ఈ రాష్ట్రంలో ఎక్కడైతే అవసరాలు వున్నాయో, శిశు మరణాలు ఎక్కడైతే జరుగుతున్నాయో, ఎక్కడైతే సొఫిస్టికేటెడ్ ఎక్విప్‌మెంట్ అవసరం వున్నదో, అక్కడ ఉపయోగించడం జరుగుతున్నది.

అవే కాకుండా, ఈ రాష్ట్రంలో ఎప్పుడూ కనీ వినీ ఎరుగని రీతిలో రూ.4000 కోట్లు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు గౌరవ ముఖ్యమంత్రి గారు కేటాయించడం జరిగింది. ఎందుకంటే, ఈ రాష్ట్రంలో శిశు మరణాలే కాదు, గతంలో మాతృ మరణాలు కూడా జరిగాయి. 2004 నుంచి చూస్తే, శిశు మరణాలను, మాతృ మరణాలను అరికట్టడానికి ఈ ప్రభుత్వం అనేకమైన చర్యలను తీసుకుని అరికట్టడం జరిగింది. నిధుల విషయానికి వస్తే, కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసాను హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకూ, మాతృ, శిశు మరణాలను అరికట్టేందుకూ వినియోగించడం జరుగుతున్నది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 25 ఎన్ (150 ఎ)

శ్రీ పాలడుగు వెంకటరావు (అసెంబ్లి) ;

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూగరిష్ట పరిమితి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) భూమి లేని పేదలకు పంపిణీ చేయగల భూమి విస్తీర్ణం ఎంత, భూముల వాజ్యానికి గల కారణమేమిటి;

(ఆ) వాజ్యంలో వున్న భూమి విస్తీర్ణంతోపాటుగా అందుకు కారణాలు, సమస్యలను పరిష్కరించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

రెవిన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూగరిష్ఠ పరిమితి శాఖా మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

(అ) రాష్ట్రంలోని భూమిలేని పేదలకు పంపిణీ చేయడానికి 81,753 ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమి 2,812 ఎకరాల విస్తీర్ణం గల గరిష్ఠ పరిమితి మిగులు భూమి లభ్యంగా వున్నది.

ట్రిబ్యునళ్లు, కోర్టుల సమక్షంలో 1,27,724 ఎకరాల విస్తీర్ణం గల గరిష్ఠ పరిమితి మిగులు భూమి వాజ్యంలో ఇమిడి వుంది. పెండింగు కేసుల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| అధికార సంస్థ | కేసుల సంఖ్య | ఎకరాలు |
|---|---|---|
| ఎల్‌ఆర్‌టి | 621 | 55,027 |
| ఎల్‌ఆర్‌టి | 451 | 30,105 |
| హైకోర్టు | 834 | 33,014 |
| సుప్రీం కోర్టు | 207 | 9,578 |

వాజ్యానికి గల అనేక సాధారణ కారణాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

1. రిజిస్టరు చేయని విక్రయ దస్తావేజుల గుర్తింపు, పంపకం దస్తావేజులు, చట్టం ప్రారంభానికి ముందు వున్న కౌలుదారీ హక్కులు, భూముల విభజనకు సంబంధించిన వివాదాలు.
2. చట్టంలోని 4-ఎ విభాగంలోని నిబంధనలు వంటి వాటిని అమలు పరచడం.

ఆ) 1,27,724 ఎకరాల విస్తీర్ణం గల గరిష్ఠ పరిమితి మిగులు భూమి వాజ్యంలో ఇమిడి వున్నది. భూ గరిష్ఠ పరిమితి కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి హైకోర్టులో ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రతిపాదనలను పంపడమయింది. కేసులను సత్వరమే పరిష్కరించడం కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్లు/జాయింటు కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో భూ పరిపాలన ప్రధాన కమీషనరు నియతికాలికంగా సమీక్షలు చేపట్టడమవుతున్నది.

శ్రీ పాలడుగు వెంకట్రావు : సర్, లాండ్ రిఫార్మ్స్ విషయంలో రెవిన్యూ మంత్రి గారు ఇచ్చిన సమాధానం సంపూర్తిగా లేదు. చాలా కేసులు ఇందులో రాలేదు. అనేక కారణాలను చెప్పి, ఇప్పటికి కూడా తప్పించుకు తిరుగుతున్నారు. రెండో విషయం ఏమిటంటే, ఇన్ని సంవత్సరాల పాటు ఈ ల్యాండ్ రిఫార్మ్స్‌ను తెచ్చిన ముఖ్యమంత్రి ఈ దేశం నుంచి వెళ్లిపోవడం, చనిపోవడం కూడా జరిగింది. ఈ ల్యాండ్ రిఫార్మ్స్‌ను అమలు చేయడానికి 30 సంవత్సరాలకు పైన సమయం తీసుకుంటున్నాము. ఇది న్యాయమైన పద్ధతేనా ? ఎవరైతే సుప్రీం కోర్టులో ఓడిపోయారో, మళ్లీ వారు వచ్చి ఇక్కడ చిన్న లిటిగేషను పెట్టి, రెవిన్యూ డిపార్టుమెంటు పట్టించుకోకపోతే, వారు ల్యాండ్ రిఫార్మ్స్‌కు సంబంధించిన భూములలో వుంటే, ఏ రకంగా ఆ 2 లక్షల ఎకరాలను బయటకు తీసుకువస్తారు, ఇంకా ఎన్ని సంవత్సరాలకు తీసుకువస్తారు, ఎన్నిసార్లు కాళ్లు అరిగేటట్లు తిరగాలి? ఇది మా వల్ల అయ్యేదేనా? ఈ విషయంలో సెపరేట్‌గా అధికారులను నియమించి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ యాక్ట్ క్రింద ఇప్పటి వరకూ డిక్లరేషన్లు ఫైల్ చేసినటువంటివి 4,47,103. డిస్‌పోజ్ చేసిన డిక్లరేషన్లు 4,45,226. ఇంకా డిస్పోజ్ ఆఫ్ చేయవలసినవి కేవలం 1877 మాత్రమే వున్నాయి. దీని క్రింద కవర్ కాని ఎక్స్‌టెంట్ 6287 ఎకరాలు మాత్రమే వుంది. డిక్లేర్డ్ సర్‌ప్లస్ 8,43,999 ఎకరాలు వున్నది. పొసెషన్ తీసుకున్నది 6,52,226 ఎకరాలు. బ్యాలెన్స్ ఎక్స్‌టెంట్ తీసుకోవలసింది 1,85,773 ఎకరాలు. ల్యాండ్‌లెస్ పూర్‌కు డిస్ట్రిబ్యూట్ చేసినటువంటిది ఇంతవరకూ, 5,97,366 ఎకరాలు. ప్రయోజనం పొందిన బెనిఫిషియరీలు 5,36,846 మంది వున్నారు.

ఇక కేసులను తీసుకుంటే, ట్రిబ్యునల్‌లో 621 కేసులు వున్నాయి 55027 ఎకరాలు. అపలేట్ ట్రిబ్యునల్‌లోనూ 30,105 ఎకరాలు, హైకోర్టులో 33,014 ఎకరాలు, సుప్రీం కోర్టులో 9,578 ఎకరాలు వున్నాయి. పెండింగ్ కేసులు సాధారణంగా ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, దేశంలోనే ఒక సమస్యగా వుంది. పరిష్కారం వెంటనే జరగడం లేదు. ప్రభుత్వం చేసే అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి గారు ఉన్నత స్థాయి సమావేశాన్ని పెట్టి రెవ్యూ చేయడం జరిగింది. త్వరిత గతిన కేసులను పరిష్కారం చేయమని చెప్పడం జరిగింది. మేము కూడా జిల్లాలకు వెళ్లి రెవ్యూ చేస్తున్నాము. ప్రభుత్వానికి కూడా ఆసక్తి వుంది. కాని ఇది దేశ వ్యాప్తంగా వున్న సమస్య. కేసులు పెరగడం, కోర్టు ప్రొసీజర్లు అంత ఫాస్ట్‌గా లేకపోవడం వల్ల వచ్చిన ఇబ్బంది. వారు చెప్పినట్లుగా నేను కూడా అంగీకరిస్తాను. చట్టంలో వున్న ప్రొసీజర్లలో వున్న చిన్న చిన్న అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు, సంవత్సరాల తరబడి కేసులు నడుస్తున్నాయి, నేను కూడా అంగీకరిస్తున్నాను. అయితే ప్రభుత్వం వైపున చేయవలసిన అన్ని ప్రయత్నాలనూ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు : సర్, అక్కినేని నాగేశ్వర రావు గారు సరెండర్ చేసిన తరువాత, ముఖ్యమంత్రి గారు అందులో, రెండు భూములలో ఫౌండేషన్లు రెండు సార్లు వేసిన తరువాత స్టే తీసుకువచ్చారు. దాని గురించి పట్టించుకోవడం లేదు. అట్లాగే ఐఐఐటి కి ఇచ్చిన ల్యాండ్‌లో 33 ఎకరాలను ప్రక్కన పెట్టేస్తే, దాని గురించి పట్టించుకోవడం లేదు. అట్లాగే రామన్నగూడెంలో 112 ఎకరాల ల్యాండ్ సీలింగ్‌లోకి రాకుండా తప్పించుకున్నారు. దాని విషయంలో ప్రభుత్వం మాట్లాడడం లేదు. సుప్రీం కోర్టుకు వెళ్లి ఓడిపోయారు.

డాక్టర్ కోదండ రామయ్య గారు ల్యాండ్స్‌ను సరెండర్ చేసిన తరువాత కూడా దానిని గురించి పట్టించుకోవడం లేదు. వీటి విషయంలో ముఖ్యమంత్రి గారు ఏమైనా చర్య తీసుకుంటే బాగుంటుంది, రెండు లక్షల ఎకరాలను పేదలకు పంచడానికి అవకాశం వుంటుంది.

మ.12.10

శ్రీ ధర్మాన ప్రసాదరావు: వారు ఇండివిడ్యుల్ కేసు గురించి చెప్పారు. తప్పకుండా సమీక్షించడం జరుగు తుంది. దాని స్థితిని సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. వారి సూచనను పరిశీలనకు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం:21.కె. (150 బి)

శ్రీ దాడి వీరభద్రరావు, డా. మసాల పద్మజ (అసెంబ్లి), శ్రీ ఇబ్రహీంబిన్ అబ్దుల్లా మస్కతి (అసెంబ్లి) ;

గౌ.న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;
అ) షెడ్యూలు కులాల ఉప ప్రణాళిక క్రింద 2008-09లో కేటాయించిన గ్రాంట్లను పూర్తిగా ఖర్చు చేశారా;
ఆ) అయితే, ఆ వివరాలేమిటి;
ఇ) లేనట్లయితే, నోడల్ ఏజెన్సీకి బదిలీ చేసిన ఖర్చు చేయని మొత్తం వివరాలేమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్):

అ) 2008-09 సంవత్సరంలో షెడ్యూలు కులాల ఉప ప్రణాళిక క్రింద రూ.7,630.42 కోట్లను కేటాయించగా, రూ.3,611.44 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.
ఆ) 2008-09 సంవత్సరానికి అదే ఉప ప్రణాళిక క్రింద చేసిన కేటాయింపు వ్యయాలను సూచించే వివరణ సభా సమక్షం ముందు ఉంచబడింది. (అనుబంధం - 1)
ఇ) ఖర్చు చేయని ఎటువంటి మొత్తాన్ని నోడల్ ఏజెన్సీకి బదిలీ చేయడం జరగలేదు.

మిస్టర్ ఛైర్మన్: జవాబు 11 పేజీలు ఉంది. సప్లిమెంటరీ మాత్రమే వేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు: నోడల్ ఏజెన్సీని క్రియేట్ చేయడం జరిగింది. అన్‌స్పెంట్ అమౌంట్ ఖర్చు చేయమని చెప్పండి. ఇంతవరకూ ట్రాన్స్‌ఫర్ చేయలేదు. రూ.6,500 కోట్లు ఎస్‌సిలకు కేటాయించిన అన్‌స్పెంట్ అమౌంట్ తిరిగి డిపార్ట్‌మెంట్‌లలో బడ్జట్ కాకుండా అదనంగా ఖర్చు పెడతారా, లేదా? దీనిని నోడల్ ఏజెన్సీకి ట్రాన్స్‌ఫర్ చేసి ఎప్పటిలోగా ఖర్చు చేస్తారు.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : నోడల్ ఏజెన్సీ 2007-08లో ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం 2008-09లో దానికి 4.5 శాతం వస్తుంది. తక్కువ ఖర్చు పెట్టడం జరిగింది. వాస్తవాన్ని అంగీకరిస్తున్నాము. ఎందుకంటే, ఎన్నికలు రావడం, మూడు నెలలు ఎన్నికల హడావిడిలో పడడం, సరిగ్గా పర్యవేక్షించలేదు. ఈ సంవత్సరం మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ నుండి రూ.790 కోట్లు రీఅప్రాప్రియేషన్ చేయమని గతంలో ఇవ్వడం జరిగింది. ఫైల్ సర్క్యులేషన్‌లో ఉంది ఎస్‌సి.,టిఎస్‌పి., క్రింద ఇక్కడ నుండి ఖచ్చితంగా ప్లానింగ్ కమీషన్‌కి గతంలో ప్రకారంగా వారికి పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టడానికి ఇవ్వమన్నాము. దానికిగాను చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

<u>ప్రకటన</u>

<u>ఆరోగ్యశ్రీ పై లఘుచర్చ గురించి</u>

MR. CHAIRMAN: After the tea break, I will take up the short discussion on Arogyasri and sufficient time will be given for discussion.

శ్రీ దాడి వీరభద్రరావుః ఆరోగ్యశ్రీ గురించి మనం అనుకోవడం జరగలేదు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్ అన్నారు. మాకు సమాచారం లేదు. కనీసం నిన్న ఏ అధికారి అయినా సమాచారం చెప్పి ఉంటే బాగుండేది.

MR. CHAIRMAN: We will take it up after that. Now, tea break for ten minutes.

(Then the House adjourned at 12.14 p.m., for ten for minutes tea break.)

మ. 12.50

(After Tea Break the House re-assembled at 12.55 P.M. With Hon'ble Chairman in the Chair)

ప్రత్యేక ప్రస్తావనలు

MR. CHAIRMAN : Special Mention by Sri Pochimreddy Subba Reddy. Only one Member Mr.Subba Reddy or Mr. Masquati.

SRI.M.V.S. SARMA (SRIKAKULAM, VIJAYANAGARAM,VISHAKHAPATNAM) : Petition Sir.. సార్, మార్నింగ్ చాంబర్‌లో కలిశాను కదా. అధ్యక్షా, విశాఖ జిల్లాలో పనిచేస్తున్న నాన్ ట్రైబల్...

(మైకు కట్ చేయబడింది)

MR. CHAIRMAN : I will call you, keep it with you.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, తేదీ. 06.12.2008న, ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి 52,625 పోస్టులను నింపేందు కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ మేరకు అప్లై చేసుకున్నారు, పరీక్షలు అయిపోయాయి. ఇంకా తొందరలో వారి ర్యాంకులను ప్రకటించేటువంటి పరిస్థితుల్లో, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసేందుకు, డి.ఎడ్. అభ్యర్థులే అర్హులని చెప్పి, హైకోర్టు, తరువాత సుప్రీంకోర్టులో కూడా ఇచ్చిన డైరెక్షన్ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం హైపవర్ కమిటీని ఒక దానిని ఏర్పాటు చేసి దాని ద్వారా 30 శాతం... ఇప్పుడున్న 52 వేలలో అన్ని కేడర్ పోస్టులు వున్నాయి. దాంట్లో 25 వేల వరకు, ఎస్‌జి అసిస్టెంట్ పోస్టులున్నాయి. వాటిలో 30 శాతం పోస్టులు డి.ఎడ్. వారితోనే నింపాలని జీ.ఓ.28 ని ఇవ్వడం జరిగింది. కానీ, నోటిఫికేషన్‌కు, జీ.ఓ. 28 ఇవ్వడానికి తేడా వుంది. నోటిఫికేషన్ ఇచ్చేనాటికి ఈ పరిస్థితులు లేవు కాబట్టి, యథాతథంగా ఈ నోటిఫికేషన్ ఇప్పుడున్న ప్రకారం, నోటిఫికేషన్ ఇచ్చిన ప్రకారమే పోస్టులను ఫిలప్ చేయాలని ధర్నా చేస్తున్నారు. మరి వాటి విషయం ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی: عالی جناب چیرمین صاحب! میں نے ماضی میں یہاں اردو میں ایک تقریر کی تھی۔ وہ تقریر ریکارڈس میں محفوظ ہوتی ہے۔ اسکی پرنٹنگ سب کو فراہم کی جاتی ہے۔ مگر اردو میں میری تقریر کی جو پرنٹنگ ہے اس کا ایک لفظ بھی پڑھنے کے قابل نہیں ہے۔ حکومت تو یہ کہتی ہے کہ اردو دوسری سرکاری زبان ہے، اور 16 اضلاع میں ہم نے اس کو دوسری سرکاری زبان کا موقف دے دیا ہے۔ مگر افسوس کی بات ہے کہ کونسل کے اندر اردو میں جو اسپیچ دی جارہی ہے اس کا صحیح معنوں میں پرنٹ نہیں نکالا جاتا۔ آپ دیکھ لیجئے، اردو کی اس پرنٹ کا ایک لفظ بھی کوئی پڑھ نہیں سکتا۔ معمولی اردو پڑھنے والا بھی اس میں سے کچھ نہیں پڑھ سکتا۔ اردو سے اتنی دشمنی کیوں ہے صاحب؟ یہ زبان تو ہماری نہیں ہے، یہ تو لشکری زبان ہے، یہ زبان تو ہندوستان کی زبان ہے، مسلمان کی زبان کہہ کر آپ اس کو ختم کردینا چاہ رہے ہیں۔ آپ دیکھئے کیا حالت ہے؟ اس پرنٹ کا ایک لفظ بھی نہیں پڑھا جاسکتا۔ چار صفحوں کی میری پوری کی پوری تقریر غارت کردی گئی۔

MR. CHAIRMAN : I will look into the matter. We will examine.

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న అనియత విద్యా కేంద్రాల్లోని ప్రేరక్‌లకు సంవత్సరంపైగా గౌరవ వేతనం అందలేదు. పైగా పేపర్ బిల్లు వాళ్లే తిరిగి కట్టుకోవాల్సిన పరిస్థితి వస్తోంది, లేదా కేంద్రాలను మూసేసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. దాని మీద తమరు జోక్యం చేసుకోవాలని కోరుతూ, వారిచ్చిన పిటీషన్‌ను మీకు అందజేస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఛైర్మన్ గారికి అందజేసారు)

MR. CHAIRMAN : Now, on the short discussion. We will continue discussion on all price rises. Mr. Venkata Siva Reddy garu you have raised question during the Question Hour.

<u>లఘుచర్చ</u>

<u>నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై చర్చ</u>

(అనుబంధం - 2)

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు దేశంలోగాని, రాష్ట్రంలో గాని ప్రజలందరూ ఇబ్బందిపడుతున్నటువంటి సమస్య ఈ అధిక ధరలని మనమందరమూ ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. దేశంలో సంపన్న వర్గాలు తమ ఆదాయంలో నిత్యావసర వస్తువులపైన 15 శాతం ఖర్చు చేస్తున్నారు. అదే అల్పాదాయదారులు 85 శాతం ఈ రోజు ఖర్చు చేస్తున్నారు. మిగిలిన 15 శాతం ఆదాయంతో వారి పిల్లలను గాని, how can they maintain their families అనేదొక ప్రశ్న. మంత్రి గారు చెప్పారు – ఆదాయం పెరిగింది, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరగడానికి అవకాశాలున్నాయని అన్నారు. 2006 నుంచి 2009 వరకు, తలసరి ఆదాయం 14 నుంచి 16 శాతం పెరిగింది. అదే నిత్యావసర వస్తువుల పరిస్థితుల దృష్టితో తీసుకుంటే, గత 3 సంవత్సరాల్లో 100 నుంచి 200 శాతం వరకు పెరిగిందని ఒక్కసారి మనము గుర్తించాలి. ఇటువంటి పరిస్థితుల్లో పిల్లల చదువులైతేనేమీ, వారి

ఆరోగ్యమైతేనేమి, వారిని బడికి పంపించుకుని ఖర్చులు పెట్టాల్సిన పరిస్థితులైతేనేమీ ఇవన్నీ ఆలోచిస్తే, సామాన్యుడి పరిస్థితి ఎంత దుర్భరంగా వుందో ఒక్కసారి మనము ఆలోచించాలి. వారి పరిస్థితి ఎలా వుందంటే, కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు ఈ రోజు సామాన్యుడి బ్రతుకు తయారయ్యింది. అక్కడెక్కడో అమెరికాలో డాలర్ విలువ పడిపోగానే, ఇక్కడ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. సెంట్రల్‌లో, దేశంలో, ప్రపంచంలోనే పెట్రోలియం ఉత్పత్తుల బ్యారల్‌ల ధరలు పెరిగితే మనకు ఇక్కడ ధరలు మండిపోతూ వుంటాయి. వారి ఆలోచనలు చెబుతున్నానేను. వర్షాలు పడినా, అధికంగా పడి, పంట తక్కువై అలా ధరలు పెరుగుతాయి.

మ.1.00

తక్కువ పండి, కరువొచ్చి ధరలు పెరుగుతున్నాయి, లారీలు ఆగినా ధరలు పెరుగుతున్నాయి, బందులు జరిగినా ధరలు పెరుగుతున్నాయి, ఇటువంటి పరిస్థితులలో వారిని, వారి బ్రతుకులను మంచిగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన, ఒక మంచి దిశగా ఆలోచించి ఆ సమస్యను, అది కరువుకానివ్వండీ, నిత్యావసర వస్తువుల పెరుగుదల కానివ్వండీ, దానిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన మన పైన ఉందని చెప్పి నేను తెలియజేసుకుంటున్నాను. ఈ ధరాభారం శరాఘాతం అనేది మనం చిన్నప్పుడే విన్నాం. ఈ శరాఘాతాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ ధరలపై చర్చ జరిగే ముందు, మనం ప్రధానంగా ఆలోచించాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? దాని పరిస్థితులేంటి? కారణాలేమిటి? ధరలు పెరిగిన తరువాత how to control them? నియంత్రించాల్సిన చర్యలు, ప్రివెంటీవ్, షార్ట్‌టర్మ్, లాంగ్‌టర్మ్, whatever they are పెరుగుతున్న వాటిని ఎలా కంట్రోల్ చేయాలి? ప్రభుత్వం దీనిపై ఏమేమి చర్యలు తీసుకున్నది, ఏమేమి చర్యలు తీసుకోబోతుంది అనేది ప్రభుత్వం వారు తెలియజేస్తారు. అయినప్పటికీ మనం కూడా కొన్ని సలహాలు సూచనలు, పెద్దలందరూ ఉన్నారు కాబట్టి, ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నది. ఈ రిసర్చ్ ఎనాలసిస్ మీద కూడా ఎంతవరకు జరుగుతన్నది అనేది ఒక్కసారి మనం ఆలోచించాలి. కారణాలు కొన్ని తీసుకుంటే, ఏ మాత్రం సానుకూలంలేని వాతావరణం, ఈ పంటలు, ఆహార ఉత్పత్తులను తగ్గించే విధంగా దెబ్బతీస్తున్నది. దానికితోడు ఈ ప్రభుత్వ వైఖరీ ఎలా ఉందంటే, ఆహార ఉత్పత్తుల కంటే కమర్షియల్ క్రాప్స్ సాగుచేయాలని ప్రభుత్వం కొంతమంది రైతులను డైవర్ట్ చేశారు. కాబట్టి, అది కూడా కొంచెం దెబ్బతీసే పరిస్థితి ఏర్పడింది. ఆధునికీకరణ ఖచ్చితంగా జరుగుతుంది అర్బనైజేషన్, దీని వల్ల కూడా ఆహార ఉత్పత్తులు పండించే భూమి తగ్గిపోవడం వల్ల కూడా, ఇది కూడా ఒక కారణమైందని తెలియజేసుకుంటున్నాను. దానితోబాటు పౌరసరఫరాల వ్యవస్థ కుప్పకూలిపోవడం, మనం చూస్తున్నాం. చౌకధరల దుకాణాల ద్వారా అందించాల్సిన రేషన్ కూడా సక్రమంగా అందడం లేదు. డైరెక్ట్‌గా అక్రమంగా బ్లాక్ మార్కెటింగ్‌కు, హోర్డింగుకు పోతుందనే విషయం మనం గ్రహించాలి. ఇది కూడా ఒక కారణం మాత్రమే అని తెలియజేసుకుంటున్నాను.

ఇవేకాకుండా మనం గవర్నమెంట్ పాలసీలు కొన్ని తీసుకుందాం, అవి కూడా కొన్ని కారణాలైయ్యాయి. ఈరోజు దాదాపు 90 నుంచి 100 శాతం పెట్రోలియం ఉత్పత్తులు పెరిగాయి. మనకు తెలియకుండానే ట్రాన్స్‌పోర్టేషన్ రేట్లు పెరిగిపోతున్నాయి. మనం చూస్తుండగానే ఇది జరిగిపోతుంది. 9 సార్లు పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు పెంచిన ఘనత కూడా యూపీఏ ప్రభుత్వానికే దక్కింది. ఆరోజు రూ.37 ఉన్న పెట్రోల్ ఈరోజు ఎంతైందో, 2004 లో రూ.24 ఉన్న పెట్రోల్ ఈరోజు ఎంతైందో మీరొకసారి తెలియజేయాలి. ఎప్పుడు మనం ఆలోచిస్తుంటాం.. ఆరోజు 2004 లో ఎన్నికలు జరిగాయ్. ఏది చెప్పినా గాని దానికి ఆఫ్టర్ 2004 ముందర ఆ ప్రభుత్వంలో ఏమి జరిగిందని ఆలోచిస్తున్నాం. అప్పటికీ ఇప్పటికీ ఉన్న వ్యత్యాసం మీద పెట్టే శ్రద్ధ, ప్రైసెస్ మీద పెట్టమని కోరుకుంటున్నాను. 2004లో ధరలు ఎలా ఉన్నాయి, అంతకుముందు ధరలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు

ధరలు ఎలా ఉన్నాయి అని ఒక్కసారి చూడాలి. ఎందుకంటే, వినియోగం పెరుగుతూనే ఉంది, ధరలు విపరీతంగా పెరిగి hundred, two hundred, three hundred per cent పెరగడం అనేది సామాన్యమైనది కాదు. దానిని నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని తెలియజేసుకుంటున్నాను.

ఇకపోతే, గవర్నమెంట్ పాలసీస్ చూస్తే, వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్న కారణం ఒకటైతే, అనేక వస్తువులను నిత్యావసర వస్తువుల చట్టం నుండి తొలగించారు. అలాగే 25 ఆహార ఉత్పత్తుల ఐటెంసు మీద ఫ్యూచర్ ట్రేడింగ్ పర్మిషన్ ఇచ్చారు. 2005 వ్యాట్ వచ్చిన తరువాత, అది నిత్యావసర వస్తువుల ధరలు పెరిగేదానికి అవకాశం కలిగింది. ఎందుకంటే, కొన్నింటి మీద 4 పర్సెంట్ వ్యాట్ ట్యాక్స్ వేశారు. సరే ఇంపార్టెంట్ ఐటెంసు అవి బియ్యం గాని వేరేవి గాని. ఇతరత్రా అంశాల మీద కూడా 12.5 పర్సెంట్ వసూలు చేస్తున్నారు. పేస్ట్ దగ్గర నుండి 12.5 పర్సెంట్ వ్యాట్ వసూలు చేస్తున్నారు. అలాగే పెట్రోల్ మీద 33 పర్సెంట్ వ్యాట్ వేసిన ఘనత ఈ రాష్ట్రానికి దక్కింది. డీజిల్ మీద 22.5 పర్సెంట్ వ్యాట్ కలెక్ట్ చేస్తున్నారు. దీని వల్ల ఇన్‌డైరెక్ట్‌గా కచ్చితంగా ఈ రేట్లు పెరిగేదానికి ఇవన్నీ దోహదపడుతున్నాయి. దీనిని నియంత్రించాల్సిన బాధ్యత కూడా వారికుందని (అధికార పక్షానికి) నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇంకా కొన్ని మెజర్స్ ఆలోచిద్దాం, ప్రభుత్వం ఏం చేసిందనేది వాళ్లు చెబుతారు, ఏం చేయవలసుంది కూడా వాళ్లు చెప్పబోతున్నారు కాబట్టి ప్రజలకు తెలియాలి. ఈరోజు ధరలను నియంత్రించడానికి ముందుగా మనం ఏం చేస్తాం. ప్రభుత్వం ముందుగా అదనపు నిలువలు చేయాలి, మార్కెట్లో కొరత ఏర్పడినప్పుడు ఈ నిల్వల్ని మార్కెట్లోకి తెచ్చి, ప్రభుత్వం ధరలను నియంత్రించేదానికోసం కేటాయింపులు చేయాలి. ఇక్కడ, నిజంగా వాళ్లు చేశారా లేదా అనేది ఒక్కసారి అందరం ఆలోచించాలి. డైరెక్ట్‌గా అడిగితే, అది లేదనిపిస్తుంది. ఎందుకంటే, నేను ఎమ్మెల్సీ అయిన తరువాత మూడు సార్లు ఈ బడ్జెట్‌ను చూశాను. నా స్టాండర్డ్‌కు నా నాలెడ్జ్‌కి, రోశయ్యగారు బడ్జెట్ గురించి చెబుతుంటేనే మాకు ఆనందంగా ఉంటుంది. కాని, ఇవి కొన్ని వాస్తవాలు అధ్యక్షా.. మూడేళ్ల నుంచి చూస్తున్నాం.. మీరు నూరు కోట్లు పెడతారు, రెండొందల కోట్లు పెడతారూ.. మూడొందల కోట్లు పెడతారూ.. దీనిని నియంత్రించేదానికోసం ధరలు స్థిరీకరించడం కోసం కార్పస్ ఫండ్ పెడతారనుకొంటున్నాం కాని, ఏ రోజు పెట్టింది నాకెక్కడా కనబడలేదు.

గత సంవత్సరం సివిల్ సప్లైస్‌కు రూ.30 కోట్లు అలకేషన్ చేశారు. అది ఏ మేరకు సరిపోతుందో.. ఏమో.. నాకు అర్థం కావడం లేదు. అలాగే ఈసారి బడ్జెట్లో ఆ స్థిరీకరణకు నిధిలేదు, కనీసం ఇంతకుముందు సబ్సిడీ ఇచ్చేవాళ్లు, రూ.10 కందిపప్పుకు, రూ.7 పామాయిల్‌కు. ఈసారి కనీసం అది కూడా మెన్షన్ చేయలేకపోవడం దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఈ నిలువలు అనేవి చాలా ఇంపార్టెంట్. నిలువలు చేసేటప్పుడు చింతపండు సేకరణలో జిసిజి ఫెయిలయ్యింది. వంట నూనెలు సేకరించే విషయంలో ఆయిల్ ఫెడ్ ఫెయిలయ్యింది. పెసలు, కందులు, మినుములు తీసుకునే విషయంలో మార్క్ ఫెడ్ ఫెయిలయ్యింది. ఎఫ్‌సిఐ కూడా గోడౌన్స్‌లో పూర్తిస్తాయిలో సేకరణ చేయలేదని కూడా ప్రభుత్వాలు చెప్పుకుంటున్నాయంటే, మనం ఒక్కసారి ఆలోచించాలి. ఈ సేకరణ తగ్గిపోయింది, ఖచ్చితంగా పంట పెరిగింది, ఇంతకుముందే చెప్పారు, రైస్ ప్రొడక్షన్ పెరిగిందని, స్థలం కూడా ఎక్కువ పంట వేసేదానికి కూడా పెరిగిందని. డిమాండ్ అండ్ సప్లయి థియరీ చదువుకున్నాం. డిమాండ్ పెరిగినప్పుడు సప్లయి తగ్గడం గాని, సప్లయి పెరిగినప్పుడు డిమాండ్ తగ్గడం గాని జరుగుతుంది. ఇక్కడ వినియోగం 176 కేజీలు తలసరి వినియోగం ఉండేది. రైస్‌కు ఈరోజు 151 కేజీస్‌కు పడిపోయింది. సర్వేలో కూడా చెబుతున్నారు. ప్రొడక్షన్ కూడా 204 ల్యాక్ టన్స్‌కి పెరిగింది. ప్రొడక్షన్ పెరిగి,

డిమాండ్ పెరిగి, సప్లయి పెరిగి, డిమాండ్ తగ్గినప్పుడు ఎందుకు ధరలు తగ్గలేదనే అంశాన్ని ఒక్కసారి వారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాని ఇక్కడొకటి కచ్చితంగా చెప్పగలను, తెలుగుదేశం పీరియడ్‌లో ఈ ధరల నియంత్రణ ఖచ్చితంగా జరిగింది. ఇది వాస్తవం, నాలుగేళ్ల వర్షాలు పడకపోయినా.. తరువాత కరువు విలయతాండం చేసినా, వరుణదేవుడు తెలుగుదేశం పార్టీలో లేకపోయినా, కార్పస్ ఫండ్ వంద కోట్లు మేం పెట్టడం జరిగింది. ఆరు నిత్యావసర వస్తువులు, అవి బియ్యం, పప్పుదినుసులు, చింతపండు, ఉల్లిపాయలు, ఇతరత్రా వంటనూనెలు వీటన్నింటినీ నిల్వచేశాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ చేసి, టైంలో మార్కెట్లోకి తెచ్చి, ధరలను నియంత్రించిన ఘనత ఆ రోజు దక్కింది.

మిస్టర్ ఛైర్మన్ : సజెషన్స్ చెప్పండి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : చెబుతున్నాను అధ్యక్షా, దీంతోబాటు తెలుగుదేశం పార్టీ చేసినది కూడా ఒక సజెషన్‌గా మనం తీసుకోవాలి. ఆరోజు ప్రధాన కార్యదర్శితో క్యాబినేట్ కమిటీ వేసి, ఎల్లప్పుడూ దాని మీద నియంత్రణ జరిగేదానికోసం చర్యలు చేపట్టడం జరిగింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ క్రిందకు వస్తే, అలాగే ప్రైస్ మోనెటరింగి సిస్టంగ్, ప్రైస్ మోనెటరింగ్ అనలైజింగ్, Research and Analysis Wing for Essential Commodities (RAWEC) అనేవి ఏర్పాటు చేశాం. దాని మీద కూడా రీసర్చ్ ఎనాలసీస్, ఇన్‌పుట్ అవుట్‌పుట్ ఎనాలసీస్, డిమాండ్ సప్లై ఎనాలసీస్, దాని మీద రిసర్చ్ జరిగి, ఏమి జరుగుతోంది ఎందుకిలా జరుగుతుంది దానిని ఎట్లా అరికట్టాలనే దానిమీద మేధావులంతా ఆరోజు కూర్చొని చర్చించారు. అలాగే, దేశమంతా గర్వపడేవిధంగా వినియోగదారులకు ఉపయోగపడే విధంగా ఆరోజు రైతు బజార్లను ఏర్పాటుచేశాం. ఏదో నామమాత్రంగా చేశామని కాదు, నలుగురు మినిస్టర్స్‌తో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసి, నిత్యమూ పర్యవేక్షణ జరిపి రైతు బజార్ల ద్వారా ప్రజలకు సేవలందించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : మీరు గతం చెబుతారు, వాళ్లు (అధికార పక్ష సభ్యులు) గతం చెబుతారు, ఇప్పటి విషయాలు చెప్పేదెవరు?

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : చెబుతున్నాను అధ్యక్షా, దానికే వస్తున్నాను. ఇది కూడా మంచిగా తీసుకోవాలని చెప్పి తెలియజేస్తున్నాను. వ్యవసాయం, మార్కెటింగ్, రెవెన్యూ శాఖల సమన్వయంతో పని చేసి, కచ్చితంగా పంటల సాగు విస్తీర్ణం పెంచాల్సిన ఆవశ్యత ఉందని గ్రహించాలి. 25 వ్యవసాయ ఉత్పత్తులు ప్యూచర్ ట్రేడింగ్ నుంచి మినహాయించాలి, అప్పుడే మేలు జరుగుతుంది. ఎగుమతులు కూడా తగ్గించాలి అనేది కూడా ఒక అంశంగా తీసుకోవాలి. ఈ ప్రజాపంపిణీ వ్యవస్థను కచ్చితంగా పటిష్టం చేయాలి. రైతు బజార్లను పటిష్టంచేయాలి. బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్‌ను కచ్చితంగా ఆపాల్సిన బాధ్యత ఉంది. అక్రమ నిల్వలున్నాయని ప్రభుత్వం ఒప్పుకుంటుంది ఆ నిల్వల్ని ఎలా ఆపాలి. అనే ప్రయత్నాలు చేస్తున్నారు ఏకీకృత చెక్ పోస్టులు పెట్టడం కాని, ఆకస్మిక తనిఖీలు చేయడం గాని సరిపోవు. 10 లక్షల టన్నులు మాత్రమే రికవరీ చేయగలిగితే ఇంకా 28 లక్షల టన్నులున్నాయని చెబుతున్నారు. దాని మీద మనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉందని మీకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఎగుమతులు ఏ లెవల్లో ఉండాలో ఆలోచించుకోవాల్సిన అవసరముంది. కేంద్రంలో ధరలను నియత్రించేందుకు ఒక సంఘముంది. అలాగే రాష్ట్రంలో ధరల్ని నియత్రించేదానికోసం, మద్దతు ధర ప్రకటించేదానికోసం ఏమైనా ఏర్పాటు చేసే దానికోసం, ప్యారామీటర్స్ ఏమైనా ఉపయోగం వచ్చేదానికి ఏమైనా అవకాశముందా, లేదా అని ఆ దిశగా ఆలోచించి, మద్ధతు ధర కూడా ముందుగా అనౌన్స్ చేస్తే, ప్రజలకు

ప్రోత్సాహంకలుగుతుంది, ఇంత ఉంది, ఇంత పంట పండించేదానికి విస్తీర్ణత పెరిగేదానికి కూడా అవకాశముంటుందని ఈ సందర్భంగాతెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు క్రొత్తగా ఎన్ఆర్ఐజీపీని కూడా అగ్రికల్చర్‌కి లింక్ చేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తున్నట్లుంది, అది కూడా ఒక మంచి ఆలోచన అవుతుంది, ఎందుకంటే, ప్రజలకు, రైతులకు ఉపశమనం కలిగించే దిశగా ఎన్ఆర్ఐజీపీ ఫండ్స్ ఉపయోగపడతాయని తెలియజేసుకుంటున్నాను.

మ. 1.10

అధ్యక్షా, నా చిన్నప్పుడు గ్రీన్ రివల్యూషన్ గురించి చదువుకున్నాను. ఆ రోజుల్లో వరి, గోధుమ మీద గ్రీన్ రివల్యూషన్ వచ్చింది. కాని ఇప్పుడు రీసెర్చ్ అనాలసిస్ తగ్గిపోవడం వల్ల కొత్త, కొత్త వంగడాలను చూడలేకపోతున్నాం. ఏవో కొద్దిగా కొత్త హైబ్రిడ్ రకాలు వస్తున్నప్పటికీ అప్పటి గ్రీన్ రివల్యూషన్ లెవల్లో చెప్పుకోతగినంత స్థాయిలో రావడం లేదనడానికి కారణం ఆ లెవల్లో రీసెర్చ్ జరగడం లేదని భావిస్తున్నాను. వాస్తవాలను అధ్యయనం చేయడం ద్వారా పంటల ఉత్పత్తిని క్రమబద్ధీకరించేందుకు రైతులకు ఏమి చేయాలనేది పూర్తి స్థాయిలో ప్రభుత్వం ఆలోచించాలి. అది, సలహాలు కావచ్చు, మద్దతు ధర కావచ్చు, సీడ్స్ కావచ్చు, పురుగుల మందులు కావచ్చు, సంస్థాగత రుణాలు కావచ్చు. ఇవన్నీ ఖచ్చితమైన సమయంలో యుద్ధప్రాతిపదిక మీద పూర్తిస్థాయిలో రైతులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కరువుతో, ధరల పెరుగుదలతో పేదలు, నిరుపేదలు, మధ్య తరగతి ప్రజానీకం, వేతన జీవులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వీరందరికి నమ్మకాన్ని, ధైర్యాన్ని కల్పించి వీరిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనిని పూర్తి స్థాయిలో గ్రహించాలి కాని, ప్రభుత్వం చేతిలో మంత్రదండం ఏమీ లేదు, ప్రభుత్వం ఏమి చేస్తుందనే అపహాస్యం చేసేవిధంగా మాటలు మాట్లాడటం చాలా ఇబ్బంది కరంగా, సామాన్యుడు బాధ పడే విధంగా ఉన్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ ఎంతో మంది మేధావులున్నారు. వీరిచ్చే మంచి సలహాలను ప్రభుత్వం స్వీకరించడం ద్వారా మోనిటరింగ్ సిస్టమ్‌ను, రీసెర్చ్ అనాలసిస్‌ను పెంచి ధరలను నియంత్రించాలి. ఎందుకంటె, ధరల పెరుగుదల అనేది ఒక రోజు సమస్య కాదు. అసలు ధరలు ఎప్పటి నుండి పెరుగుతున్నాయనేది ప్రభుత్వాన్ని ఒకసారి ఆలోచించమని కోరుచున్నాను. ఇది నిన్న, మొన్న వచ్చిన సమస్య కాదు. గత రెండు సంవత్సరాలనుండి ధరలు పెరగుతున్న వాస్తవం ప్రభుత్వానికి తెలుసు. ప్రజలకు తెలుసు. అందరికి తెలుసు. ధరలను ఎందుకు అదుపుచేయలేకపోతున్నామని ప్రభుత్వం ఆలోచించాలి. కార్పస్ ఫండ్‌కు ఒక రూపాయి కూడా కేటాయించని పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎన్నో కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ధరలను ఎందుకు నియంత్రించలేకపోతున్నామనే దాని మీద ఖచ్చితంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మాకు ఏదో జవాబు ఇవ్వడం, మరల అడిగిన దానికి కౌంటర్ రిప్లయి ఇవ్వడం కాకుండా ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుకుంటూ ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: We have to close with the reply and then clarification...

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, కనీసం 10 నిమిషాలైనా ఇవ్వండి.

మిస్టర్ చైర్మన్ : వెంకట్రావు గారూ, మీకు అంతా తెలుసు, పాలసీని అభివృద్ధి చేయడానికి సూచనలు ఏమైనా ఉంటే చేయండి.

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, రాష్ట్రానికి సంబంధించిన విషయంగా మాట్లాడుకోవడం ఒక పద్ధతి. లేదా మొత్తం దేశానికి సంబంధించి దీనిలో కలుపుకొని మాట్లాడుకోవడం రెండవ పద్ధతి. ముందుగా రాష్ట్రానికి సంబంధించిన అవసరాలు గురించి మనం మాట్లాడుకుంటే, గోధుమ, వరి, మినుము, పప్పు ధాన్యాలు వంటి దీర్ఘకాలిక పంటలు ఏవైతే ఉన్నాయో అవి పంట రావటానికి మూడు, నాలుగు నెలల కాలం పట్టే రకాలు. వీటికి సంబంధించి రాష్ట్రంలో ఒక్క కందుల విషయంలో తప్ప మిగతా వాటికి పెద్దగా కొరత లేదు. కందుల కొరత వలన మార్కెట్‌లో కందిపప్పును కిలో రూ.45 లకు అమ్మిస్తామని గుంటూరు జిల్లా కలెక్టర్ ప్రకటిస్తే, రూ.65లకు అమ్మిస్తామని కృష్ణా జిల్లా కలెక్టర్ ప్రకటించడం జరిగింది. గుంటూరు జిల్లాలో రూ.45 లకు అమ్మిస్తామని కలెక్టర్ ప్రకటిస్తే మన జిల్లాలో ఎందుకు చేయలేమని కలెక్టర్ గారిని అడిగితే రూ.65ల వరకు యాక్సప్ట్ చేశానని కలెక్టర్ చెప్పడం జరిగింది. ఓ.కె. రూ.10లు అటో, ఇటో. రూ.65లకు అమ్మిస్తామని కలెక్టర్ చెప్పినప్పుడు నేను అడ్డురావడానికి వీలు లేదు. కాబట్టి కోస్తాలో రూ.45లు, తెలంగాణలో రూ.50లు ఇలా రాష్ట్రం మొత్తం మీద జిల్లా కలెక్టర్లందరూ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసే విషయం మీదనే ఉన్నారు కాబట్టి మనం వాళ్లను అభినందించాల్సిన అవసరముంది. స్వల్ప కాలిక పంటల రకాల ధరల విషయానికి వస్తే ఇవ్వన్నీ డిమాండ్, సప్లయ్ మీద ఆధారపడినటువంటివి. ఉదాహరణకు, కూరగాయలను తీసుకుంటే, టమాటా రెండు నెలల వ్యవధిలో వచ్చే పంట కాబట్టి ఒకేసారి పంట బాగా వచ్చినప్పుడు వాటిని మురుగుకాల్వలలో పారవేసే పరిస్థితి ఎదురవుతోంది. మా దగ్గర ఉన్న గ్రామంలో 200 ఎకరాలలో టమాటా పండిస్తే ఆ పేదవాళ్లకు అంటే దళితులకు ఆ సంవత్సరంలో కోటి రూపాయలు లాభం వచ్చినటువంటి సందర్భాలున్నాయి. అదే, మరో రెండు సంవత్సరాలు వరుసగా టమాటాను బజారులో పారవేసిన పరిస్థితి వచ్చింది. అలాసే బెండకాయలను తీసుకోండి.. మామూలుగా ఛానల్స్ వాళ్లు కూరగాయల మార్కెట్‌కో లేకపోతే మరొక ప్రదేశానికో వెళ్లి అడిగితే ప్రతి వినియోగదారుడు ధరలు పెరిగాయని చెబుతారు.

(అధ్యక్ష స్థానంలో డెప్యూటీ చైర్మన్ ఉన్నారు)

మన దేశంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకుంటే, ఒకసారి మనం అవపోసన చేసుకుంటే, మనది రష్యా కాదు, అమెరికా కాదు. ఇక్కడ ఫ్రీ మార్కెట్‌ను అనుమతించాం. ఆ ఫ్రీ మార్కెట్‌లో ఎంతవరకు పబ్లిక్, ప్రభుత్వం ఎంతవరకు ఇంటర్‌వెన్షన్ కావాలో అంతవరకు మాత్రమే చేస్తున్నాం. అంతకన్నా ఎక్కువగా వెళ్లితే మరల రకరకాల మాటలు వచ్చే పరిస్థితి ఉంది. ఆ మాటలు ఏ రకంగా ఉంటాయనే దానికి నేనేమి పని కట్టుకొని చెప్పాల్సిన అవసరం లేదు. కాబట్టి ఇక్కడున్న dual policy ప్రకారం మనం ఖచ్చితంగా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కావలసిందే. అదే సమయంలో, హోర్డర్స్‌ను కఠినంగా శిక్షించడానికి కావలసిన చట్టాలు మన దగ్గరున్నాయి. ఆ చట్టాల ప్రకారం వారిని శిక్షించాల్సిన అవసరముంది. ఈ శిక్షించడంలో నాకు ఒక అభిప్రాయం ఉంది. పోయినసారి బడ్జెట్‌లో కూడా దీని గురించి మాట్లాడాను. ఇప్పుడు మరల రోశయ్య గారి ముందే మాట్లాడుతున్నాను. ఈ విషయాలన్నింటి గురించి రోశయ్య గారు బాగా తెలిసినటువంటి వారు కాబట్టి వారికి అడ్రస్ చేస్తున్నాను. Mr. Krishna Rao, the Minister is dealing with the problem. ఖచ్చితంగా, మీరు ధరలను తగ్గించకపోతే, హోర్డర్స్ కనుక హోర్డింగ్స్‌ను బయట పెట్టక పోతే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ల సమావేశంలోనూ, బయట కూడా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. పౌరసరఫరాల శాఖ మంత్రి గారిని ఈ సందర్భంగా నేరుగా అడిగేది ఏమిటంటే , మీరు ఆయా చోట్ల ఉండవలసిన దాని కన్నా ఎక్కువ స్టాక్ ఉంది కాబట్టి మేము పట్టుకున్నామని ఆ హోర్డర్‌ను ప్రజల వద్దకో, లేక పోలీస్‌స్టేషన్‌కో తీసుకువచ్చిన సందర్భాలున్నాయా అని అడుగుతున్నాను. ఒకసారి అలా తీసుకువస్తే ఇతరులు కూడా భయపడతారని మనవి చేస్తున్నాను. Is it not a criminal offence? చట్ట

ప్రకారం ఉండాల్సిన దాని కన్నా మించి హోర్డింగ్స్ ఉంటే అది క్రిమినల్ అఫెన్స్ అవునా కాదా? తరువాత దీని గురించి నాకు తెలియచేయమని అడుగుతున్నాను. ఇది క్రిమినల్ అఫెన్స్ అయితే ప్రభుత్వం హోర్డింగ్స్‌ను తీసుకోవడం ఒక భాగం. రెండవది, నట్ లూజ్ చేసి తరువాత ఏదో వ్యవహారం చేయడం వల్ల కాని, పోనీలే అని తరువాత కేసు పెట్టడం. వాళ్లు కోర్టుకు వెళ్లి ముందే బెయిల్ తెచ్చుకోవడం వంటి వాటివల్ల ముఖ్యమంత్రి గారు కలెక్టర్ల సమావేశంలోను, బయట సమావేశాలలోను చెప్పిన మాట ఏదైతే ఉందో దానిని ఎవరు డిఫీట్ చేస్తున్నారని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఐదుగురునో, పది మందినో జిల్లాకు ఒకరినో మీరెందుకు ప్రజల ముందుకు తీసుకువచ్చి నేర చరితులుగా ప్రకటించడం లేదని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఇలా ఎంతమంది ఉన్నారనే విషయం నాకు తెలుసు. ఈ పని చేయనప్పుడు మీకెందుకు లొంగాలని అడుగుతున్నాను. హోర్డింగ్స్ నాదగ్గర ఉన్నంత కాలం నా దగ్గర ఉంటున్నాయి. ఒకవేళ వచ్చి పట్టుకుంటే ఒక చిన్న కేసు పెడతారు. నా అంతట నేను బయటకు వస్తాను. మీరు చేయకలిగింది ఏమిటి? నేను మీకు ఇస్తున్నాను అనే ధోరణిలో మాట్లాడుతున్నారు. క్రిష్ణారావు గారూ, ఏ ఒక్కరి గురించి నేను మాట్లాడటం లేదు. నాకు ఎవరి మీద వ్యక్తిగత ద్వేషం లేదు. కాని మనం రాష్ట్రాన్ని నడుపుతున్నప్పుడు నడుపుతున్నట్లే ఉండాలి. లేదు, ధరల స్థిరీకరణ విషయం వచ్చినప్పుడు Yes, we are doing it అనే పద్ధతి పైన అయినా ఉండాలి. అలా కాకుండా, ఎన్నిసార్లు మాటలు పడాలి అని అడుగుతున్నాను. ఈ మాటలు ఎవరు పడుతున్నారు? కాంగ్రెస్ ప్రభుత్వమే కదా మాటలు పడేది. ఇక్కడున్నటువంటి ప్రతిపక్షాల వాళ్లు మాటలు అంటుంటే ఎందుకు పడాలని అడుగుతున్నాను. ఎరువులు, కందులు, బియ్యం మొదలైన హోర్డింగ్స్‌లో ఏదైనా కావచ్చు.. ఆ హోర్డర్స్‌ను చట్ట ప్రకారం శిక్షించాలని కోరుతున్నాను. ఇంతకు ముందు రోశయ్య గారు మాట్లాడినప్పుడు అనవసరంగా చెప్పకుండా మానివేశారు. మనం ఉప్పుడు బియ్యాన్ని తినం. మద్రాసుకు వెళ్లవలసిన బియ్యాన్ని ఆపవలసిన అవసరం మనకు ఏముంది? ఒకవేళ ఒప్పుకుంటే, ఒకళ్లు 10 లారీలు ఎక్కువ తీసుకుపోతారు. ఇది బ్రహ్మానందరెడ్డి గారి కాలం నుండి మనకు బాగా తెలుసు. ఒక వే బిల్లు మీద...

(ఈ దశలో టైం అయిపోయిందని అధ్యక్ష స్థానంలో ఉన్న డెప్యూటి చైర్మన్ బెల్ మ్రోగించడం జరిగింది.)

అధ్యక్షా, కూర్చోమంటే కూర్చుంటాను నాకు ఏమీ అభ్యంతరం లేదు. కూర్చుంటాను.

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ : సమయం లేదు కాబట్టి కూర్చోండి వెంకట్రావు గారూ.

శ్రీ పాలడుగు వెంకట్రావు : సమయం లేనప్పుడు కూర్చుంటాను. Kindly bear with me. I do not mind sitting, if you don't want to allow.

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ : పువ్వాడ నాగేశ్వరరావు గారూ, మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, రెండు, మూడు నిమిషాలు వెంకట్రావు గారికి ఇవ్వండి. కంప్లీట్ చేస్తారు. మాట్లాడిన దానికి విలువ ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మీరు కూర్చుంటే వెంకట్రావు గారిని అనుమతిస్తాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, నేను కూర్చుంటాను. With your permission... Let him close. I can only request the Chair...

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : టైం ఎంత అయిందో చూడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : వెంకట్రావు గారిని కంప్లీట్ చేయనివ్వండి. మంచి సలహా ఇస్తున్నారు. అవసరమైతే నేను డ్రాప్ అవుతాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మీరు మాట్లాడండి.

మ.1.20

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : రాష్ట్రంలో నిత్యావసరవస్తువుల ధరలు పెరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. ఏ పార్టీవాళ్ళైనా దీనిని అంగీకరించాల్సిన విషయం. మా ప్రభుత్వం బాగానే చేస్తోంది అనే ధోరణి మానివేసి ఈనాటి పరిస్థితిని అంచనా కట్టవలసిన అవసరమున్నది. గత సంవత్సరం వర్షాలు బాగానే పడ్డాయి. కరువు రాలేదు. కానీ ఈ సంవత్సరం స్కేర్సిటీ వచ్చింది. గత సంవత్సరం పంటలకాలంలో స్టాక్స్ పెట్టుకోవడానికి కూడా అవకాశం లేక ఇబ్బంది పడడం నేను చూశాను. సూపర్ ఫైన్ బియ్యం ఒక్కటే కాదు, రకరకాల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లు ఒకసారి బయట మార్కెట్‌కు వెళ్లి చూస్తే పరిస్థితి క్లియర్‌గా అర్థమవుతుంది. తక్కువ ధరకు అంటే రూ.18,16,20లకు బియ్యం దొరుకుతున్నాయని చెబుతున్నారు. అసలు అవి ఎక్కడ దొరుకుతున్నాయో, ఆ కౌంటర్లు ఎక్కడ ఉన్నాయో చెబితే మేము కూడా వెళ్లి తెచ్చుకుంటాము. మంత్రిగారు వస్తున్నారంటే, కమిటీ వస్తోందంటే హడావుడి చేస్తున్నారు తప్ప ప్రాక్టికల్‌గా మార్కెట్‌లో తక్కువ ధరకు దొరకడం లేదు. ఎందుకు అన్ని పార్టీలవాళ్లు ఇంత ఆందోళన చేస్తున్నారు? వివిధ పార్టీలకు ధరల ప్రభావంతో ప్రజలు ఓట్లు వేస్తారనే అనుమానం ఎందుకు వస్తోంది? ధరల ప్రభావంతో ప్రజలకు కోపతాపాలు వచ్చి ప్రభుత్వం పడిపోయిన సందర్భాలున్నాయి. It is a fact, let us accept it. ఎందుకంటే నేను మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూసి ఆశ్చర్యపడ్డాను. "It is a fact that the prices of essential commodities like Super fine rice, red-gram, Dal have shown upward trend in the recent past, while the prices of Groundnut oil, Sunflower oil, Palmolive Oil have registered a decrease compared to corresponding previous year." అసలు మొదలుపెట్టడమే బావుండలేదు. కృష్ణారావుగారు నాకు మిత్రులే. వారిమీద వ్యక్తిగతంగా నేను ఇలా మాట్లాడడం లేదు. మన కన్స్యూమర్‌కి వీలైనంత తక్కువకి అందించడానికి ప్రయత్నం చెయ్యాలి. ధరలను నియంత్రించడానికి తగ్గ ప్రయత్నం చెయ్యాలి. ఎన్ని చౌకధరల దుకాణాలు సరిగ్గా పనిచేస్తున్నాయి? ఎన్ని వస్తువులు బ్లాక్‌మార్కెట్‌లోకి వెడుతున్నాయి? తాండూరు నుండి పక్కరాష్ట్రాలకు వెడుతున్నాయి. ఈ కృత్రిమ కొరత సృష్టించకముందు, ఒక నెల ముందు అనుకుంటా తాండూరు మార్కెట్ నుండి పదివేల క్వింటాళ్లు, ఇరవై వేల క్వింటాళ్లు పక్కనున్న మహారాష్ట్రకు వెళ్లాయని గగ్గోలు పెడుతూ చెప్పారు. పేపర్లో వచ్చింది. తరువాత మనకు కందిపప్పు విపరీతంగా పెరిగింది. పర్‌చేజింగ్ పవర్ ఎలా పెరుగుతుందండీ నాకర్థం కాదు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పని దొరికింది కాబట్టి పర్‌చేజింగ్ పవర్ పెరిగిందంటున్నారు. ఎంతవరకు పెరుగుతుందండీ. ధర ఇంతగా పెరుగుతుంటే ఎవరికైనా కొనేటువంటి శక్తి ఉంటుందా? అవసరాలకు తగ్గట్లుగా సూపర్‌ఫైన్ బియ్యాన్ని ఒక వంతు మాత్రమే ఇవ్వగలుగుతున్నామని చెబుతున్నారు. 75 శాతం స్టాక్స్ లేకుంటే ఎలా? మరి పెళ్లిళ్లల్లో మిగతా కార్యక్రమాల్లో భోజనాలు పెడుతున్నారు. వారికి ఎలా దొరుకుతోంది. డబ్బుంటే దొరుకుతోంది? అంటే బ్లాక్ మార్కెట్ జరుగుతోంది. It is an open fact.

కందిపప్పు ఇంత తక్కువ అవైలబిలిటీ ఉండవలసిన అవసరం లేదు. అంత బాగా పర్చేజింగ్ పవర్ పెరిగి జనాభా అంతా సూపర్ ఫైన్ బియ్యం తింటున్నారనే భ్రమలు కల్పించవలసిన అవసరం లేదు. పేదవాళ్లు, క్రింద వర్గాల వారు ఇప్పటికీ కిలో రెండు రూపాయలకు దొరికే బియ్యాన్ని తింటున్నారు. కొందరు అక్కడే అమ్ముకునే వారున్నారు. సార్, నేను చెప్పేదేమంటే ప్రభుత్వం వద్దనున్న చట్టాలను స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చెయ్యండి. కాన్‌కేడింగ్ ఎఫెక్ట్ ఉన్నటువంటి పెట్రోలు, డీజిలు వంటి వాటి ప్రభావం ధరల మీద పడకుండా ఉంటుందా? సీజ్ చేసిన స్టాక్స్‌ను వెంటనే ఓపెన్ మార్కెట్‌లో అమ్మడానికి కావలసిన పర్మిషన్ తీసుకురండి, ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్ట్‌లో కావలసిన సవరణలు తీసుకురండి, అక్రమాలకు పాల్పడేవారిపై శిక్షలు గట్టిగా అమలు చెయ్యండి, ప్రజలలో అవేర్‌నెస్ పెంచండి. 2% చెప్పినవాళ్లకు, 2% పట్టుకున్నవాళ్లకి ఇస్తామన్నారు, మరో నాలుగు శాతం పెంచండి. ఇన్సెంటివ్ ఇవ్వండి దొంగసరుకును బయటపెట్టడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోండి. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమయింది. ఇదంతా వాస్తవమైన కొరత కాదు. కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. దీని కంట్రోల్ చెయ్యాలనే కోరికతోనే ఈ సలహాలను ఇస్తున్నాను, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, ఈ రోజు ధరలపై చర్చలు కేవలం బియ్యం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రభుత్వం సమాధానం ఇచ్చినప్పుడు సన్నబియ్యం దొడ్డు బియ్యం గురించి చెప్పారు. మేమడుగుతున్నది కేవలం బియ్యం ధరలేకాదు, కందిపప్పు, చింతపండు, పాలు, కోడిగుడ్డు, ఉప్పు వంటివి కూడా పెరుగుతున్నాయి. వీటిలో దొడ్డు కోడిగుడ్డు సన్న కోడిగుడ్డు లేదు, దొడ్డు చింతపండు, సన్న చింతపండు , సూపర్ ఫైన్ ఉప్పు, సన్న ఉప్పు లేదు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్నప్పుడు ప్రభుత్వం ఇతర రకాలవస్తువుల ఎస్టిమేషన్ ఇవ్వలేదు. అన్ని రకాల వస్తువుల ధరలను తగ్గించడానికి ప్రభుత్వం చేపట్టే చర్యలేమిటి? మేము సూటిగా చెప్పే పరిష్కారమేమంటే ప్రజాపంపిణీ వ్యవస్థను సార్వత్రికం చెయ్యండి. కేవలం దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రజానీకానికి ఎక్కువ మోతాదులో ఇవ్వండి. ధరల పెరుగుదల వల్ల అన్ని రకాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గనక మధ్యతరగతి ప్రజానీకం వరకు అన్ని వర్గాల ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తరించండి, మొబైల్ రైతుబజార్లను నడపండి, మొబైల్ ఫెయిర్ ప్రైస్ షాపులను, సివిల్ సప్లైస్ కౌంటర్లను నడపండి.

మ. 1.30

ఈ కౌంటర్లలో వస్తువులు ఉండాలి. ప్రభుత్వం సూపర్‌బజార్లలో సూపర్ ఫైన్ రైస్ అమ్ముతున్నామన్నారు. ఎన్ని కౌంటర్లలో ఎల్లప్పుడూ సూపర్ ఫైన్ రైస్ ఏ మేరకు స్టాకు ఉంటోందో, మీరే వెరిఫై చెయ్యండి, కావాలంటే మనమూ వెడదాం. అక్కడ స్టాకు ఉండడం లేదు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే దానిలో కేవలం బియ్యమే కాకుండా, చింతపండు, కందిపప్పు, ఉప్పు మొదలైనవన్నీ ఒక మనిషి ఆరోగ్యకరంగా జీవించడానికి కావలసిన ఆహారపదార్థాల జాబితాను తయారుచేసి అవన్నీ అందించాలి. ఆ రకంగా ఇచ్చినప్పుడు మాత్రమే ఈ ధరల పెరుగుదలను సమర్థవంతంగా ఎదుర్కోగలం, ఇది నా మొదటి సజెషన్. ఇక రెండవ విషయానికి వస్తే ప్రభుత్వ రెవెన్యూ మంత్రి కూడా గతంలో కరవుకి సంబంధించి అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఆహారపదార్థాలను దిగుమతి చేసుకుని అయినా ధరలను తగ్గిస్తామని అన్నారు. కానీ ఈనాటి కరవు పరిస్థితి 2002వ సంవత్సరం కరవుతో పోల్చి చూస్తే తీవ్రంగా ఉంది. గత సైకిల్ కరవు పరిస్థితులను గమనిస్తే, 1985, 1986, 1987 మూడు సంవత్సరాలలో కరవు వచ్చింది. తరువాత 2000, 01, 02 సంవత్సరాలలో కరవు వచ్చింది. ప్రస్తుతం ఇది మొదటి సంవత్సరం కరవు మాత్రమే. ఇంకా రెండు సంవత్సరాలు వచ్చే ప్రమాదం ఉంది. ఇందుకు ప్రభుత్వం వద్ద యాక్షన్

ప్లాన్ ఏమైనా ఉందా? ఇప్పటికే ధరలు గణనీయంగా పెరిగాయి. కరవు వలన ధరలు ఇంకా పెరుగుతాయి. ఈ ధరల పెరుగుదలను నివారించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? వీటిని దిగుమతి చేసుకుందామంటే, ఉదాహరణకి బియ్యాన్ని ఎక్కువగా పండించే రాష్ట్రాలు, ప్రభుత్వ procurmentకు, మూడింట నాలుగు వంతులు కేవలం నాలుగు రాష్ట్రాల నుంచి అనగా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ నుంచి వస్తున్నాయి. ఈ నాలుగు రాష్ట్రాలలో 30-60 శాతం వరకూ వర్షాభావ పరిస్థితి ఉంది. 2002వ సంవత్సరంలో 19 శాతం డెఫిషియంట్ రెయిన్ ఫాల్ ఉన్నప్పుడు 23 శాతం వరి ఉత్పత్తి పడిపోయింది. ఈ రోజు ఆగస్టు 21వ తేదీవరకు Indian Meteorological Department ప్రకటించిన లెక్కల ప్రకారం ఇప్పటికి 26 శాతం డెఫిషియంట్ రెయిన్ ఫాల్ ఉంది. కొంచెం మెరుగుపడినా కూడా 2002వ సంవత్సరం కన్నా తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఉండబోతోంది. ఈ పరిస్థితుల వలన ఇతర రాష్ట్రాలలో కూడా ఉత్పత్తులు లేవు. ప్రపంచంలోనయినా ఉత్పత్తులున్నాయంటే "Food Situation Report" ఇది మనకు ఇంటర్నెట్‌లో దొరుకుతుంది. ఆ నివేదికలు 16 దేశాలు రైస్ ప్రొడ్యూసింగ్ కంట్రీస్‌లో ధరలను లెక్కచూస్తూ, rice price index లు రూపొందిస్తే, ఆ ఇండెక్స్‌లో పీక్ లెవెల్‌లో ఉంది. అనగా ప్రపంచవ్యాప్తంగా agricultural production 3.4% పడిపోయింది. ఇలాంటి పరిస్థితులలో దిగుమతులతో కూడా ధరలు తగ్గించలేని పరిస్థితి రాబోతోంది. ఒకవేళ ధరలు తగ్గించినా, మయన్మార్ నుంచి కందిపప్పు తెప్పిస్తామన్నారు. అది రూ.120రూపాయలు అవుతుంది. రాబోయే కరవు సృష్టించేటటువంటి ధరల పెరుగుదలను ఎదుర్కోవడానికి మీ దగ్గర ఏమైనా యాక్షన్ ప్లాన్ ఉందా? ఇది ఈ రోజుతో అయిపోదు, వరుణదేవుడు ఇక్కడున్నాడా! అక్కడున్నాడా అని పరాచికాలు ఆడవద్దు. వరుణ దేవుడు తెలుగుదేశంలోనా, ప్రజారాజ్యంలోనా, కాంగ్రెస్‌లోనా, ఇవి కావు కావలసింది అధ్యక్షా. కరవు పరిస్థితుల నుంచి ప్రజలను ఏ విధంగా రక్షిస్తారు? యాక్షన్ ప్లాన్ చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రభుత్వమే రైతులు ధరలు పెంచమంటున్నారు, ధరలు పెరిగితే ఎలాగని సభలో ప్రశ్నిస్తు న్నారు. రైతులకు ధరలు పెరగడానికి, మార్కెట్‌లో ధరలు పెరగడానికి సంబంధం లేదు. ఆదిలాబాదులో కందుల పంట ఎక్కువగా పండుతుంది. నేను ఆదిలాబాద్ వెళ్ళి రైతును అడిగాను, రూ.2,000 రూపాయలు క్వింటాలుకు అమ్ముకున్నాడు. రూ.2,000 రూపాయల కందులుంటే, రూ.30, రూ.25 రూపాయల ధర మించి కందిపప్పు ఉండదు. ప్రభుత్వం రైతుకు రూ.4,000 రూపాయలు కనుక ఇచ్చినట్లయితే కందిపప్పు ధర రూ.50 అవుతుంది. ఈరోజు కందిపప్పు ధర ఇంత ఎక్కువగా ఎందుకుంది? కందిపప్పు కొందామంటే రైతులదగ్గర ఎక్కడా కందులు లేవు. వ్యాపారస్థుల దగ్గర కందుల ధర రూ.5,200 ఉంది. రైతుకు మాత్రం రూ.2,000 రూపాయలే ఇచ్చారు. ప్రభుత్వం మధ్యదళారీలను కనుక అరికట్టగలిగితే, ఖచ్చితంగా ధరలను తగ్గించవచ్చు, ఇది అసాధ్యమేమీ కాదు. జనవరిలో మళ్ళీ కందులు వస్తాయి. కావాలంటే ఆదిలాబాద్ వెడితే రూ.2,000 రూపాయలకు కందులు దొరుకుతాయి. కానీ జూలై నెల వచ్చేసరికి కందిపప్పు రూ.100 అవుతుంది. ఇందువలన తెలిసేదేమిటంటే ప్రభుత్వం మధ్యదళారీలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయిందని అర్థమవుతోంది. అందువలన మధ్యదళారీలను అరికట్టవలసిందిగా కోరుతున్నాను.

రైతుకు ఆదాయ భద్రతను, ప్రజలకు ఆహార భద్రతను ఇచ్చేది మధ్యదళారీలను అరికట్టడం ద్వారా. అందువలన మార్కెట్ జోక్యాన్ని ఎలా పెంచుతారు, స్టోరేజ్ కెపాసిటీ ఎలా పెంచుతారో చెప్పండి. ఉదాహరణకు ప్రతి బ్యాంకుకు ఒక కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్‌ను లింక్ చేసి, రైతు కనుక జనవరి నెలలో కందులు తీసుకువచ్చి, బ్యాంకు వద్ద రూ.2,000 రూపాయలకు తాకట్టు పెట్టి, తిరిగి జూలైలో వచ్చి ఆ కందులే తీసుకుంటే, రైతుకు వడ్డీ పోగా, కోల్డ్ స్టోరేజ్ ప్లాంటు ఛార్జెస్ పోగా, 150 శాతం ఎక్కువ ధర వస్తుంది. ఆ విధంగా మార్కెట్ జోక్యాన్ని పెంచమని మేము

ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. మంత్రిగారు ఒక సమావేశం కనుక ఏర్పాటు చేసినట్లయితే, అందులో ఈ విషయాలన్నీ మేము చెప్పడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ధరలు నియంత్రించడానికి యాక్షన్ ప్లాన్ ప్రకటించినప్పుడు స్పెక్యులేటివ్ ట్రెండ్ విపరీతంగా పెరిగింది. గత రెండు సంవత్సరాలలో Forward Market Commission of India report ప్రకారం 7 రెట్లు పెరిగింది. మధ్య దళారీలను, బ్లాక్ మార్కెట్‌ను ఎలా అరికడతారు? చట్టబద్ధంగా అనుమతించబడినటువంటి స్పెక్యులేటివ్ వ్యాపారాన్ని ఎలా అరికడతారు? మీరు యాక్షన్ ప్లాన్‌లో చెప్పండి. Production and consumption link చేయగలిగితే, ధరలు గణనీయంగా తగ్గుతాయి. హైదరాబాదులో సుమారు 18 ఎకరాల భూమి ఉంది. అందులో కూరగాయలు పండించండి, స్పెషల్ హార్టికల్చరల్ జోన్లు, అగ్రికల్చరల్ జోన్లు, డయరీ జోన్లు పెట్టడం వలన ఆటోమేటిక్‌గా ధరలు తగ్గుతాయి. ఆ విధంగా ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రులు ఎవరూ లేరు. శాసన మండలిలో మీ ద్వారా రోశయ్యగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రోశయ్యగారు, నలుగురైదుగురు మంత్రులే ఉన్నారు. రఘువీరారెడ్డి గారు ఇప్పుడు వచ్చి జాయిన్ అయ్యారు. నేను ఎందుకు చెపుతున్నానంటే కౌన్సిల్ అంటే చిన్న చూపా, లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి జరుగుతుందో మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మొత్తం మంత్రుల బెంచ్ అంతా ఖాళీగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా మంత్రులను కూర్చోమని చెబుతున్నారు. మేము మాట్లాడేది మంత్రులందరూ వింటే బాగుంటుందని మేము అనుకుంటున్నాము.

(లీడరుగారున్నారు అని కొందరు సభ్యులు అన్నారు.)

లీడరుగారు సభలో ఉన్నారు, అందుకనే చెబుతున్నాము. ఎందుకు తొందరపడతారు, ఛైర్మన్‌గారు బెల్ కొట్టకముందే కూర్చుంటాను. అధ్యక్షా, ధరలు కేవలం రాష్ట్రం ప్రభుత్వం పైనే ఉండవు, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌పైనా, దాని వినియోగం పైనా, ధరలు నిర్ణయించబడతాయి. ధరలకు తోడు కరవు రావడం, ధరలు పెరుగుతున్నాయని మంత్రిగారు చెప్పిన స్టేట్‌మెంట్‌లోనే ఉంది. దీనివలన ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటోంది. ముఖ్యంగా సకాలంలో వర్షాలు పడక పోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పప్పు ధాన్యాలు, బియ్యం మొదలైన వస్తువుల ఉత్పత్తి తగ్గింది. పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలలో ఆందోళన రావడమే కాదు, కరవు ప్రభావం ప్రజలందరిపైనా ఉంటుంది. కరవుకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రైతులకు బ్యాంకులను ఋణాలను ఇమ్మని, రెండు రూపాయలకు కిలో బియ్యం, మొదలైన కార్యక్రమాల ద్వారా తగు చర్యలు తీసుకుంటోంది. ఉత్పత్తి పెరిగే విధంగా తగు చర్యలు తీసుకుని, వర్షాలు పడకపోతే, రైతులు ఏ విధంగా తక్కువ సమయంలో పంట దిగుబడి రావడానికి ఏఏ రకం మేలైన విత్తనాలు వేస్తే బాగుంటుందో ట్రైనింగ్ ఇవ్వడం చాలా అవసరం. తక్కువ కాలంలో ఎక్కువ పంట పండించడం రైతులకు అవసరం ఉందన్న విషయాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.40

అదే విధంగా మండలాల్లో వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులు, వ్యవసాయాధికారుల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. దాని వల్ల రైతులకు, వ్యవసాయాధికారులకు మధ్య గ్యాప్ ఉండిపోతోంది. రైతులకు వ్యవసాయ సాగులో మెళకువలు నేర్పేందుకు వీల్లేకుండా పోతోంది. కాబట్టి ఆ పోస్టుల్ని భర్తీ చేయగల్గితే వ్యవసాయదారుల సమస్యల్ని చాలా వరకు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

అదే విధంగా ప్రజలకు నిత్యం కావలసిన కూరగాయల ఉత్పత్తిని అధికం చేసినట్లయితే, తక్కువ ధరలకే వాటిని ప్రజలకు అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా కరవు వచ్చి, ధరలు పెరిగినట్లయితే, ఆ ప్రభావం పి.ఆర్.సి. మీద కూడా పడుతుందేమోనని భయం వేస్తోంది...

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (వ్యవసాయ శాఖమంత్రి) : నువ్వు పి.ఆర్.సి. గురించి మాట్లాడితే లీడర్ ఆఫ్ ది హౌజ్ బయటకు వెళ్లిపోతారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ప్రభుత్వం దగ్గర డబ్బు ఉంటేనే కదా, ఎక్కువ జీతాలు ఇవ్వడానికి మనస్సు పుడుతుంది. డబ్బు ఉంటేనే కదా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. కరవు ఉంటే మా వాళ్లు అడగరు, మేమూ జీతాలు పెంచమని అడగలేం.

ఏదేమైనా అక్రమంగా గోదాముల్లో నిల్వ చేసిన ధాన్యాన్ని తనిఖీ చేసినట్లయితే, ఖచ్చితంగా ధరలు తగ్గడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా కరవు నివారణకు ప్రత్యేకంగా ఒక కార్పస్ ఫండ్‌ను పెట్టినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను. బియ్యం ధర మార్కెట్లో అనుకున్నంత ఎక్కువగా లేదు. అస్యూరెన్స్ కమిటీ తరఫున నేను, రుద్రరాజు పద్మరాజు మరి కొంత మంది హైదరాబాద్‌లోని కొన్ని షాపుల్ని చెక్ చేశాము. నమ్మితే నమ్మండి లేకపోతే లేదు, అన్నీ పర్‌ఫెక్టుగా ఉన్నాయి. అక్కడి ప్రజల్ని కూడా అడిగాము ఏమయ్యా, రూ.20 లకు సూపర్ ఫైన్ బియ్యం దొరుకుతున్నాయా అని అడిగితే, దొరుకుతున్నాయని చెప్పారు. నిజంగా ఆ పథకం పర్‌ఫెక్టుగా జరుగుతోంది. అయితే కొంత మంది సభ్యులు గోరంతలను కొండంతలుగా చేసి చూపిస్తున్నారు. ఏదేమైనా కరవు నివారణ చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టి ధరలు తగ్గుముఖం పట్టే విధంగా చూడాలని మీ ద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : చేరుపల్లి సీతారాములుగారూ.....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, మూడు గంటలకు క్యాబినెట్ మీటింగ్ ఉంది. ఈ చర్చ ఎలాగూ ఈ రోజు పూర్తి కాదు కాబట్టి రేపటికి పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : లీడర్ ఆఫ్ ద హౌజ్ ఉన్నారు కదా, మీరెందుకు చెపుతారు?

శ్రీ కె. రోశయ్య : సార్, వారు కూడా క్యాబినెట్‌లో ఒక మెంబరే. నేను లీడర్ ఆఫ్ ద హౌజ్ అయినప్పటికీ కూడా ఛైర్ ఆదేశాలకు లోబడే వ్యవహరించవలసిన వాడిని గాని, ఛైర్‌ను ఖాతరు చేయకుండా వ్యవహారం చేసే వ్యక్తిని కాదు. అలా చేయడం కూడా మంచిది కాదు. మూడు గంటలకు క్యాబినెట్ ఉంది. అందువల్ల దయచేసి చర్చను రేపు కూడా కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

MR.DEPUTY CHAIRMAN : The House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House adjourend at 1.45 p.m. to meet again at 10.00 a.m. on Wednesday thes 26th August, 2009)